తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.



తెలుగు కళా సమితి వనవిహారం ఆగష్టు 2, 1998 వివరాలకు 6 వ పేజీ చూడండి

Telugu Fine Arts Society Picnic August 2, 1998 See Page 6 for Details

TFAS, C/O
MURALI R. KOLLI
23 SAGAMORE AVENUE
SUFFERN, NY 10901

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

July 1998



ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

On Other Days By Appointment Only

1096/997

From the President: **July 1998**

తెలుగు జ్యోతి పాఠకులకు నమస్కారములు.

జూలైలో మరో స్వాతంత్ర్యదినం వచ్చింది. ఆగష్టులో మరో స్వాతంత్ర్యదినం రానున్నది. తెలుగువారు బాగు తెలిసినవారు. తానాలు, ఆటాలు ఏటేటా తప్పవంటున్నారు. ఆటాసభలు ఆటపాటలలో అద్భుతంగా జరిగాయని చెప్పుకుంటున్నారు.

'ఆంధ్రభూమి' పత్రిక సంపాదకులు శ్రీ యం.వి.ఆర్. శాస్త్రి గారు ఆటా సభలలో పాల్గొని, జూలై 5తేదీన న్యూయార్కునగరం వచ్చారు. ఆరోజున కొందరు పురప్రముఖులు సాహిత్యాభిమానులు న్యూజెర్సీలో శ్రీ శాస్త్రిగారిని కలిసి విందుభోజనం చేశారు. ఆంధ్రభూమి పత్రికలో ప్రవాసాంధ్రుల రచనలకు ప్రత్యేకించి స్థానం కేటాయించడమయిందనీ - అమెరికా నాగరికతను, జీవనవిధానాన్ని, కష్టసుఖాలను వివరిస్తూ, కళారంగంలో, విజ్ఞానశాస్త్రంలో మన ప్రవాసాంధ్రుల అభివృద్ధిని తెలియచేస్తూ, ముక్కోటి ఆంధ్రులకు ఉపయోగపడేలా అమెరికా ఆంధ్రుల రచనలు వ్రాసి పంపవలసినదిగా వారు కోరినారు.

జూన్ నెలలో మన తె.క.స. ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను వివరించాను. ఇప్పటికి నలుగురు ఫోనుచేసి వూరడించారు. సభ్యులందరూ ఆర్థికపరిస్థితులనవగాహన చేసుకుని చేయూతనిస్తే, సంవత్సరాంతానికి పదివేల పైగా రొక్కం దాచి, పచ్చజెండా చేతపట్టగలమన్న నమ్మకం నాకుంది. కారణం - మా కార్యవర్గపు సామర్థ్యంకన్నా సభ్యుల సహృదయంపైన నాకున్న గట్టినమ్మకం.

1984 నుంచీ 1992 వరకూ జీవితసభ్యులందరూ 100 డాలర్లు చందా యిచ్చివున్నారు. నిజానికి అదేమంత పెద్దమొత్తం కాదు. అబ్బాయికి జోళ్ళు, అమ్మాయికి చూరీదార్, ఒక మంచిచీర యివేం కొనాలన్నా వందడాలర్లు దాటుతుంది. అ వందడాలర్లు బ్యాంకులో దాస్తే కనీసం 5 శాతం వడ్డీ కూడా రావడం కష్టం. అంటే సంవత్సరానికి అయిదు డాలర్ల ఆదాయమన్నమాట. కానీ తెలుగుజ్యోతి ప్రచురణ, పంపకం సంవత్సారనికి ఇరవై డాలర్లు దాటుతుంది. ఎన్నిరకాలుగా కూడికలు తీసివేతలు వేసినా సంవత్సరాంతానికి ఆదాయం కన్నా వ్యయం 8 వేలు దాటుతుంది. భూతలస్వర్గమైన అమెరికాదేశానికి బడ్జెట్ చాలక ప్రపంచనిధినుంచీ అరువు తెచ్చుకుంటున్నారు కదా! 1992 నుంచీ జీవితసభ్యుల చందా 150 డాలర్లుకు పెంచినా కొత్త సభ్యుల సంఖ్య తక్కువ. ప్రచురణఖర్చులు రెండింతలైనాయి. ఒకవిధంగా చూస్తే మన సభ్యులందరూ అనాలోచితంగా చేసిన ఉమ్మడి పెట్టుబడి - జీవిత చందా 100 డాలర్లు. ప్రతి ఒక్కరికీ 6 - 14 సంవత్సరాలుగా, సంవత్సరానికి 20 శాతం వృద్ధి ఖచ్చితంగా దక్కింది - ప్రతినెలా తెలుగుజ్యోతి రూపంలో. ఇంతకన్నా ఆశించడం అవివేకం!

అక్కరకురాని ప్రేమలు పెన్నిధులు నిరుపయోగంకదా! అందుకని నిధులన్నీ వాడవలసివచ్చింది. రాగల 10-15 సంవత్సరాలకు తెలుగుజ్యోతి ప్రచురణ నిరవధికంగా, నిరాటంకంగా నెలనెలా కొనసాగాలంటే కనీసం 100 వేల డాలర్లు మూలధనముండాలి. అపుడు నెలనెలా వచ్చే వడ్డీలతో మాసపత్రిక పోషణ సాధ్యం. అంతటిధనం స్వల్పకాలంలో ప్రోగుచేయలేం కదా! అందుకని ఇది మొదలు తెలుగుజ్యోతిని ద్వైమాసపత్రికగా ప్రచురించనున్నాము. జూన్‌లో తె.క.స. సభ్యులు - కార్యవర్గం చర్చించుకుని 300 డాలర్లు విరాళమిచ్చిన దాతలను పేట్రన్‌గానూ, 1000 డాలర్లు విరాళమిచ్చిన దాతలను గ్రాండ్ పేట్రన్‌లగానూ ప్రత్యేకించినాము. మా అభ్యర్థనను మన్నించి ప్రస్తుతపు జీవితసభ్యులందరూ కూడా మరో 150-200 డాలర్లు విరాళమిచ్చి పేట్రనులు కాగలరని మా విశ్వాసం.

మీ విరాళాలతో తెలుగుజ్యోతిని ఆరిపోకుండా నిలబెట్టినవారవుతారు. పూలలోదారంలా, భిన్నత్వంలో ఏకత్వంగా - ప్రవాసాంధ్రులందరినీ ఒక్కటిగా చేసే తెలుగుభాషకు జీవం పోయండి- ఇది తత్సమమైనది, అనన్యమైనది. ఈలోగా పడుచుప్రాయంలో వున్న తెలుగుజ్యోతికి కొత్త వంపులు చేర్చి, సొంపులు నేర్చి - అందరూ అతిగా మెచ్చుకునేలా ముస్తాబు చేయాలని మా అభిలాష. ప్రవాసాంధ్రుల రచనలకు ప్రాముఖ్యతనివ్వాలనీ - ఇండియా పునర్ముద్రణలు తగ్గించాలని ఆలోచిస్తున్నాము. మీ అందరి అభిప్రాయములను సేకరించి పత్రికావిధానంలో మార్పులు, కూర్పులు మీకు నచ్చినవిధంగా చేయాలని మా తాపత్రయం. దయయుంచి నిర్మొహమాటంగా భావరాజు మూర్తిగారికి మీ విమర్శలు, సలహాలు వ్రాసి పంపండి. తమసోమా తెలుగుజ్యోతిర్గమయ!

-జననీ కృష్ణ

By Appointment Only *Weekends & Evenings Available*

Livingston Pediatrics

R.V. Yerramilli, M.D., F.A.A.P.

Limited to Infants, Children & Adolescents

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732) 246-7171

77 Brunswick Wood Dr.
East Brunswick, NJ 08816
(732) 238-6644

Board of Trustees
1998 & 1999

President
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

Vice President
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com

Secretary
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 1104(
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

Treasurer
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net

Committees

Annual Events
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
satyam_m._upadrashta
@ccmail.bms.com

Membership Services
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

Special Programs
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460

Community Affairs:
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802

Youth Affairs:
Dr. Prem Nandiwada
P: (732) 536-6375

Advisor:
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 359-7384

Year 2001 Coordinator
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874

తెలుగు జ్యోతి

****

సంపుటి: 15 జూలై 1998 సంచిక:7

****

మామాట

దేశం నలుమూలలా ఆదరణ లభిస్తున్న తెలుగుజ్యోతిని పదికాలాలపాటు క్రమం తప్పకుండా ప్రతినెలా ప్రచురిద్దామనుకుంటే, ఆర్థికరాహిత్యం అడ్డుపడుతూ వుంది. అభిమానులైన పాఠకులు, వారి నేస్తాలు పూనుకుని మూలనిధి అమరుస్తేగానీ ఇది సాగేటట్టులేదు. మూలనిధి విరాళాలు ఇక మీదట ముట్టకుండా శాశ్వతంగా ఒక పద్ధునేర్పాటు చేసేందుకు నిర్ణయాలు తీసుకోవడం, ఆచరణలో పెట్టడానికి కావలసిన రూపకల్పన చేయడం జరుగుతూవున్నది. ఐతే ఇదివరకేమైంది అనడుగుతే 14 సంవత్సరాలక్రిందటికీ, ఇప్పటికీ పడ్డీరేటు తక్కువైనందువల్ల, మూలధనంనుండి ప్రచురణఖర్చులను రాబట్టడం జరిగింది. ఈ పొరపాటు మళ్ళీ రాకుండా సభ్యులకు ముందుగా తె.క.స. ఆర్థికస్తోమతును తెలిపేందుకు తగిన కట్టుదిట్టాలను కూడా తీసుకోవడం జరిగింది. మీ ఆర్థిక సహాయం ఎంతో అవసరం.. కుదరకపోతే జ్యోతి ఎప్పుడు ఆరిపోతుందో తెలియదు. కాబట్టి త్వరపడండి. 5, 7 పేజీలలో ఉన్న అభ్యర్థననొకసారి పఠించండి.

తెలుగుజ్యోతి ఇటు అమెరికాకు, అటు తెలుగు సీమకు వారధిగా ఉండాలని, మాతృదేశంలో వర్తమాన సంఘటనలకు, సాహిత్యానికి మనం దూరం కాకూడదన్న తలంపుతో తెలుగుజ్యోతిద్వారా ఆంధ్రదేశ రచయితలను, కవితలను ప్రోత్సహిస్తూవుండడం జరుగుతున్నది.. శ్రీ దూసిధర్మారావు గారిని తెలుగుజ్యోతి కరెస్పాండెంటుగా నియమించడం జరిగింది. అలాగే శ్రీ ముదిగొండ శివప్రసాద్‌గారిని హైదరాబాదు లేఖను వ్రాయమని కోరడం జరిగింది. వారిద్దరూ ప్రతిఫలాపేక్ష లేకుండా మనకు సాయపడుతున్నారు. అమెరికా తెలుగు రచయితల, కవుల రచనలకు ఎప్పుడూ స్థానం ఉంటుంది. కానైతే చేతివ్రాతను కంప్యూటర్ లిపిలో కూర్చుటకు సమయం దొరక్క ఒక్కోసారి రచనల ప్రచురణ ఆలస్యం అవుతుంది. ఉదాహరణకు న్యూజెర్సీ సాహిత్యసమావేశ మే, జూన్, జూలై 1998 నివేదికలను కొన్ని పరిస్థితులవలన ఆగష్టులోనే ప్రచురణకు వీలవుతున్నది. పాఠకులు, సభ్యులు వారి కుటుంబంలో జరుగుతున్న విశేషాలను పంపడం జరుగుతే తప్పక ప్రచురించాం.. అయితే వార్తా సేకరణకని ప్రత్యేకంగా నియామకం జరగలేదు. ఎవరైనా స్వచ్ఛందంగా ఈ బాధ్యతను స్వీకరించగలుగుతే అభ్యంతర మెందుకుంటుంది? ఈ మధ్య ఎన్నో రకాలైన తెలుగు సాఫ్ట్‌వేర్లు వస్తూన్నాయి. రచనలు కెమెరా రెడీగా వస్తే వెంటనే ప్రచురణకు సాధ్యమౌతుంది. తమకున్న సమయంలో నెలకు కనీసం 45 గంటలను కేటాయించి ప్రస్తుత సంపాదకవర్గము పాటుపడుతున్నది. ఏ బృహత్కార్యానికైనా ఆర్థికబలం, అంగబలం, రెండూ సమానంగా కావాలి. ప్రజాస్వామ్యపద్ధతి, పెట్టుబడిదారివిధానాలు విశేషంగా అమలులోవున్న అమెరికాదేశంలో ద్రవ్యవితరణ ముఖ్యం. ఈ దేశంలో ప్రతిసంవత్సరం అనేక స్థానికసంస్థలు వివిధకార్యక్రమాలకై విరాళాలను సేకరించడం మనకు అనుభవమే. అదేవిధంగా తెలుగుజ్యోతికూడా మీ విరాళాలకై చేయిజాస్తున్నది. ఈ పత్రిక భవిష్యత్తు మీ చేతులలోనే ఉన్నది. మీ మీ సహాయాలను అందజేస్తారుగా.....
ఇక ఇంతే మరి.....

మీ సహాయాన్నర్థిస్తున్న మీ నేస్తం..... కి.ర.

The Telugu Fine Arts Society, Inc.
(A tax exempt and not for profit corporation)
10 Taylor Run, Holmdel, NJ 07733

తెలుగు కళా సమితి

Editor, Telugu Jyothi
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

Associate Editor
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (973) 334-4586
F: (973) 334-9086
m.p.bhavaraju@ieee.org

Telugu Jyothi Committee:
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.

విషయసూచిక

1. అధ్యక్ష పలుకులు 3
2. మామాట 4
3. Community News. 9
4. Yaksha ... Quiz... Sai Sivanand Tunuguntla.... 9
5. To My Father.... Poem... Bulusu Lakshman 9
6. నాతిచరామి..... కథ.. మాధవ్..... 10,11
7. తనవాళ్ళు... బహుమతికథ... కోరుకొండ సత్యానంద్... 13-15
8. కొలరాడో స్ప్రింగ్స్.... గేయం... శైలజ సోమయాజులు .. 15
9. First Telugu Literary Symposium..... 17
10. ఆంధ్రుల దాతృత్వం.. వ్యాసం..గవరసాన సత్యనారాయణ.. 18
12, విద్యాపీఠం... వ్యాసం... పి. రవి శర్మ..... 19
13. హృదయంలో... గేయం... మంత్రవాది రామమూర్తి .. 19
14. హైదరాబాదు లేఖ.. ముదిగొండ శివప్రసాద్.... 21
15. మెఱుపులు.. ఆచార్య వేమూరి వేంకట రామనాథం.. 22, 23
16. ధర్మం - అధర్మం... పెద్దకథ... బేతనపల్లి బోస్..... 24,25
17. బుద్ధం .... కవిత... శేషం సుప్రసన్నాచార్యులు.... 27
18. భావయామి.... గేయం.... సుప్రభ.... 27
19. తె.క.స.... గేయం... వేమూరి వేంకట రామనాథం 27
20. కథాయజ్ఞ o... నివేదిక .. దూసిధర్మారావు..... 28,28
21. వేమూరి చంద్రావతి ట్రస్టు విశేషాలు 29
22. బిందు ... కథ... పి.వి. రమణి... 31
23. Application Form 32
24. సినిమాల్లో స్త్రీ పాత్రలు... బహుమతి వ్యాసాలు.... 33
25. Matrimonial 34

అట్టమీది బొమ్మ:

పుండ్రేందు పాశాంకుశ పుష్పబాణ హస్తై,
నమస్తే, జగదేక మాతః

చిత్రకారుడు:, నాగేశ్వరరావు, ఆంధ్రజ్యోతి సౌజన్యంతో

****

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

****

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

****

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
(CORP. NO: 0100217288)

తెలుగు కళా సమితి

Board of Trustees
1998 & 1999
President
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net
Vice President
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com
Secretary
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu
Treasurer
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net
Committees
Annual Events
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
satyam_m._upadrashta
@ccmail.bms.com
Membership Services
Mr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com
Special Programs
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460
Community Affairs:
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802
Youth Affairs:
Dr. Prem Nandiwada
(732) 536-6375
Advisor:
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 359-7384
Year 2001 Coordinator
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874

TELUGU JYOTHI runs uninterruptedly every month with your contributions & your patronage only.

Dear TFAS members/TJ readers,


By now you might have read the President's words in June 1998 issue. It is not an exaggeration if it is said that Telugu Jyothi is the only social and literary magazine, published monthly since 1984 not only from the United States but from the whole world outside Andhra Pradesh. Readers' patronage, writer's help, committee's dedication and, most important, the financial resources are some of the reasons for its continuance. But, at the same time the printing and other expenses have escalated. Initially, we could run the magazine with 10% interest derived from the life membership of $100. But, this interest rate has dropped during the last six years. Moreover, reduction in the attendance in cultural activities decreased the income. Printing and mailing expenses have also increased at the same time. Increasing the life membership to $150 did not help much. It costs $20 per year for Telugu Jyothi to reach your household every month. The decrease in interest income necessitated to borrow from the life memberships. Hoping that income would be generated from other sources, we could run Telugu Jyothi uninterruptedly until now. It has come to a stage that Telugu Jyothi publication may have to be stopped due to dwindling principle amount. But, due to help from some patrons, there is sufficient money to run the magazine bimonthly for next six months. The future after six months is doubtful! During these six months, efforts are being made to reduce the number of pages, increase the life memberships, create patron and grand patron categories, to increase the revenue. If you want this Jyothi to be published uninterruptedly for ever, $100,000 is necessary. The interest from this fund will help Jyothi to glow for ever. If 500 readers contribute $200 each the goal can be reached. There are 600 life members in Telugu Fine Arts Society. If each one of them help we can achieve the objective. Some members can donate more. ***If you want Jyothi to reach your homes for ever you have to take immediate action. Please come forward! Give us a helping hand!! Enjoy reading Telugu Jyothi!!!***

In order to restructure Telugu Jyothi your ideas and thoughts are helpful. Please fill up the enclosed questionnaire and mail back to us.

Yours friendly,

Kidambi Raghunath & Murty Bhavaraju, Editor & Associate Editor, Telugu Jyothi Committee.

Editor, Telugu Jyothi: Dr.Kidambi Raghunath , 1 Woodlake Drive Piscataway, NJ 08854
P: (732) 463-0876, F: (732) 463-1221, e-mail: kidambi1@aol.com
Associate Editor: Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054
P: (973) 334-4586, F: (973) 334-9086, e-mail: m.p.bhavaraju @ieee.org



TELUGU FINE ARTS SOCIETY (TFAS)



Announces its next event...

WHAT: **"THE SUMMER PICNIC"**

WHY: *To Have Fun And Enjoy The Outdoors!!!*

WHEN: *Sunday, August 2, 1998 from 10AM To 7PM*

WHERE: *Mercer County Park- West Picnic Area*
West Windsor, New Jersey

This picnic area is situated along side Lake Mercer and within walking distance of the marina. Attractions: Boating, Hiking, Games, Entertainment (Poetry, Anthakshari & Skits) & GOOD FOOD!

Donation- $6.00/per person

Please register early to allow for sufficient food accommodations to be made.

DIRECTIONS TO MERCER COUNTY PARK-WEST PICNIC AREA (MCP)

VIA ROUTE 1

FROM NORTH: 1.Take US1 South past Princeton to Rt. 533(Quakerbridge Road). Take Jug Handle(cross over Route1) onto Rt.533.
2.Travel 2.2 miles. Turn left onto Hughes Drive. Go ½ mile and make left into MCP. The Picnic Area is the first left.

FROM SOUTH: 1.Cross toll bridge into New Jersey on Rt.1. Take first right past Quakerbridge Mall onto Rt.533 (Quakerbridge Road).
2. Follow #2 above

VIA NJ TURNPIKE (NJTP)

NORTH/SOUTH: Take NJTP to Exit 8(Hightstown). Follow Rt. 33 West and turn right onto 571. Travel on 571 for 2.5 miles and make left onto Rt. 535, proceed 4 miles and enter MCP on the right. Once inside park, make the second right for the picnic area (pass first right for marina).

FOR FUTHER INFORMATION CONTACT

Seetha Avatapalli	(609)275-2802	Janani Krishna	(732)957-0404
Prem Nandivada	(732)536-6375	R.K.Narra	(732)828-8268
Satyam Upadrashta	(732)329-0908	K. Srinivasarao	(718)347-9070
Rao P. Potharalanka	(973)927-5605	Sarma Chitti	(732)777-1303
Shanthi Kumar Chilumula	(732)389-3008	Murthy R. Mallela	(732)274-9356
Ratna Seethala	(609)936-9195	Girija Kolluri	(609)799-6303

**** IF YOU HAVE ANY CREATIVE IDEAS, WOULD LIKE TO ORGANIZE & CONDUCT GAMES, OR VOLUTEER FOR THE SUMMER PICNIC EVENT, PLEASE CALL ANY OF THE PEOPLE LISTED ABOVE ****

TELUGU JYOTHI QUESTIONNAIRE

Telugu Fine Arts Society (TFAS) magazineTelugu Jyothi has been serving Telugu community since 1984. The monthly magazine has improved over the years with computerized script and more local articles. The efforts of Dr. Kidambi Raghunath and his team are well apppreciated. However, several well-wishers suggested that some changes are needed in the magazine. So we are sending this questionnaire to understand your perspective. Please complete and return this survey immediately to: **Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054, Fax 973-334-9086.** We request you to return it **ASAP**. We will analyze the responses as they are received.

Mechanics

1. I read:
Member: __ read ; __ skim thro'; __ don't read.
Husband/wife: __ read ;__ skim thro'; __ don't read.
Son/daughter (age:____): __ read; __ skim thro';__ don't read.
Others: __ read __ skim through; __ don't read.
(Specify: ___ family; ____visitor; ____ neighbor

2. Frequency you like: __ monthly; __ once in two months; __ once in three months.

3. Is the current size (40 pages) adequate?:
__ yes; __ no -- I suggest ___ pages per issue.

4. Would you like if TJ is available on internet eliminating mailing of the hard copy? __ yes; __ no.

Contents

5. Mark the features as 3 (most interested), 2 (some interest), 1 (least interested):
__ Stories from local members related to our lives and culture in US.
__ Short sketch.
__ Reprinted award winning and other stories from Andhra Jyothi
__ Essays on Telugu poets, writers.
__ Essays in general (e.g. Merapulu).
__ Telugu poetry.
__ Telugu geyam.
__ Maamata.
__ From the President.
__ Matrimonial.
__ News about members' achievements.
__ News about children's achievements.
__ Community news.
__ Youth forum (e.g. A Step in the Right Direction).
__ News about Telugu celebrities.
__ Hyderabad lekha.
__ News about Telugu cultural events in AP.
__ Poems in English.
__ Essays in English (e.g. Food for Thought).
__ Other (specify) _____
__ Other (specify) _____

6. Overall balance of the contents?
__ well-balanced, don't change;
__ need changes;
Comment:_____
_____

Getup

7. __ Like more photos (additional costs).

8. __ Like pictures for stories (need artists).

9. Overall looks: __ Excellent; __ Good;
__ Need improvement;
Comment: _____.
_____
_____

Other comments (add pages if necessary):

_____

_____

_____

Name & Address: (Optional)_____

_____

_____

With Best Compliments from THOGA VISWAM

VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE
PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION
BENEFIT
INVESTMENT
COLLEGE FUNDING
PRE-RETIREMENT
ESTATE
PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.** We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

RETIREMENT PLANS

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options:
  Securities and CDs

INVESTMENT PRODUCTS


* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

ANNUITIES


* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

CONGRATULATIONS TO OUR YOUNGSTERS



Sripriya Radhakrishna, daughter of Dr. Vijaya & Madura Radhakrishna of Piscataway, active life members of TFAS, has graduated from Rutgers Preparatory School in June 1998 with a career record of achievement of all 4 years Honor roll with Distinction. She has enrolled in 11 Advanced Placement courses and has been an Advanced Placement Scholar with Distinction and a member of the Cum Laude Society. She has been elected tot he Societe Honoraire Francaise and Mu Alpha Theta. She was also awarded the prestigious Somerset County Scholar Athlete Award. She was a four year Soccer varsity player and has won Honorable mention, All Somerset County first team. Her 3 year career on the pre varsity basketball team led to the state title team in 1997. She was nominated as the MVP in Lacrosse and served as captain for the lacrosse and soccer teams. She was also recognized as All State Player for lacrosse. She is president of French Club and an active participant in community service. Besides academic achievements, she is well versed in flute, piccolo, piano and completed her Arangetram of Bharathanatyam dance at the age of 13 1/2 years. She was a recipient of Metlife Scholarship for her essay (published in Jan 98 of Telugu Jyothi) on the influence of Indian culture on American teens. Priya is at present enrolled for premed studies at Columbia University. Her goal is to become a sports medicine specialist.



Raghu R. Seethala, a junior at West Windsor - Plainsboro High School, NJ has obtained a perfect score of 1600 in March 1998 SAT-1. Raghu also had perfect score of 800 in SAT-2 math. He is a high honors student with straight A's. He is captain of cross country, a member of Varsity Track team, Red Cross club and Boy Scouts, and participates in volunteer work at Medial Center and Hindu Temple. Raghu is very keenly interested in Hinduism and participated in many Indian Cultural activities. He is interested in pursuing Medial Degree (fast track) like his elder brother Raja, who is a medical student in Thomas Jefferson Medical School, Philadelphia. Raghu is the sun of Dr. Ramakrishna and Ratnakumari Seethala, who are employed as scientists at Bristol-Myers-Squibb PRI and are active life members of TFAS.

Please send us the achievements of yours and your family to share the joy with others at TFAS. We are proud of your achievements which pave the way for others to follow and emulate.... TFAS

Yaksha – A quiz on Hindu Mythology Awareness

1. What was the guru dakshina offered by Pandavas and Kauravas to Drona, who taught them the art of using weapons
2. Name the demon killed by Bheema in Ekachakrapura who was known for his appetite
3. Duryodhana made Karna the ruler of a kingdom when he was insulted by the Pandavas. Name the kingdom
4. What was the test of archery at the Draupadi's swayamvara
5. Arjuna married the sister of Lord Krishna. Name her.
6. Name the celestial dancer who cursed Arjuna as a result of which he would become a eunuch.
7. Name the princess of the Nagaloka whom Arjuna had married during his sojourn
8. Arjuna impressed Lord Shiva and acquired this mighty weapon. Name it.
9. Name the Yagna performed by the Pandavas which gave them supremacy over all kingdoms
10. Duryodhana felt insulted by Draupadi's laughter in this building of illusion. Name it.

Answers

1. To capture Drupada (Draupadi's father) 2. Bakasura 3. Anga 4. To shoot the eye of a moving fish by looking at its reflection 5. Subhadra 6. Urvashi 7. Uloochi 8.Pasupatastra 9. Rajasuya 10. Mayasabha

Compiled by: ***Sai Sivanand Tunuguntla***
Parlin, NJ

TO MY FATHER

With you, the day welcomes the idylls of dawn.

Your white attire compliments its whiteness.

Your words, simple and laden with deepest of thought.

Your heart enshrines love to bits and pieces.

Your thoughts envision ideals.

Your hands of perfection extend beyond the limits of time.

Your respect, a symbol of reverence.

Your compassion, a spring of softness.

Your character, an everlasting impression on fatherhood.

And you, a poem that lives forever.

- Bulusu Lakshman
Edison, NJ

నాతిచరామి

మాధవ్, Jeddah, Kingdom of Saudi Arabia

"మళ్లీ తాగివచ్చినట్లున్నాడు, పిచ్చితల్లి తులసి ఎంత కష్టపడుతోందో, ఎలావేగుకొస్తోందో అతనితో! " పక్కింట్లోంచి వస్తూన్న అరుపులూ మధ్యమధ్యలో సన్నగా వినవస్తున్న ఏడుపూ విని నిట్టూరుస్తూ అనుకుంది పార్వతమ్మగారు.

పార్వతమ్మగారు ఆ ఇంటి ఓనరు. భర్త చనిపోయినతర్వాత మండువాలోగిలిలోని రెండు పోర్షన్లు అద్దెకు ఇచ్చి వచ్చిన ఆదాయంతో జీవితం నెట్టుకొచ్చేస్తోంది. పిల్లలెవరూ లేకపోవడంతో పక్కింటి వాళ్లతోనే కాలక్షేపం.

తులసి వాళ్లు రెండు నెలలక్రితమే ఆ ఇంట్లోకి అద్దెకుదిగారు. ఆమెభర్త మురళి ఒక గవర్నమెంటు ఆఫీసులో ఎల్డీసీగా చేస్తూంటాడు. అతనికి విపరీతంగా తాగుడు అలవాటువుంది. దాంతో జీతం చాలక నానా అవస్థలూ పడుతూంటాడు. ఉద్యోగంలో ప్రమోషన్లు రాకపోవడం అసమర్థత కాదనీ పై ఆఫీసర్లు లంచగొండులనీ చెప్పి ఎవరినీ నమ్మించలేక జీవితంతో రాజీపడలేక తాగుబోతుగా మారిపోయాడు. ఆఫీసులో ఏదైనా అవమానం జరిగితే ఇంటికివచ్చి దానిని భార్యమీద చూపిస్తాడు. కానీ, తులసి అంటే వల్లమాలిన ప్రేమ అందుకే మర్నాటిరోజు పొద్దున్నే క్షమార్పణలుగూడా చెప్పేస్తూంటాడు.

మర్నాటిరోజు ఉదయమే మురళి ఆఫీసుకు వెళ్లగానే తులసిని పరామర్శించడానికి వెళ్లింది పార్వతమ్మ. "ఉదయమే తలంటి స్నానం చేసినట్లుంది, చక్కగా పసిమిఛాయతో కళకళలాడుతూన్న మొహం లక్ష్మి ఉట్టిపడుతూన్న మొహం. భగవంతుడు ఈ పిచ్చితల్లికే ఎందుకో ఇన్ని కష్టాలు తెచ్చిపెట్టాడు.," నవ్వుతూ ఎదురువచ్చిన తులసినిచూస్తూ మనసులోనే నిట్టూరుస్తూ అనుకుంది పార్వతమ్మ.

''ఏమే అమ్మాయ్ పనంతా పూర్తయిందా, ఏమిటివాళవంట!" పరామర్శిస్తూ ఇంట్లోకి అడుగుపెట్టింది పార్వతమ్మ.

"ఏముంది పిన్నిగారూ, మామూలే, ఇవాళ దోసకాయ పప్పు పడేస్తున్నాను, ఏమిటి విశేషం పొద్దునే ఇలావచ్చారు" అడిగింది తులసి.

"అమ్మాయ్ నువ్వు ఏమయినా చెప్పు అతగాడి వాలకం నాకేమీ నచ్చట్లేదు. రాత్రి అతని అరుపులూ నీ ఏడుపులూ శుభ్రంగా విన్నాను. అవ్వ... ఎవరైనా ఏమైనా వింటారనిగూడాలేకుండా ఏమిటి అతగాడి అఘాయిత్యపు పనులు..."

తులసికి తెలుసు పార్వతమ్మగారు ఆ మాటలు మురళి గురించే అంటూన్నదని...

"నేను మాత్రం ఏం చెయ్యను పిన్నిగారూ! ఇప్పటికి అనేకసార్లు చెప్పిచూసాను కానీ ఏం లాభం నా మాటవింటేగా..." దీనంగా మొహంపెట్టి అంది తులసి.

"చూడమ్మాయ్ కాలం మారిపోయింది. భర్తలు ఏడిపిస్తే భార్యలు సహించే కాలం కాదు ఇది. ఏదో నాలాంటివాళ్లకాలంలో ఇవన్నీ చెల్లిపోయాయిగానీ నువ్వూ ఏదో ఇక్ష్వాకుల కాలంలో ఉన్నట్లు ప్రవర్తించడం నాకు నచ్చలేదు. అతగాడిని పట్టుకొని గట్టిగా దులిపెయ్యి. విన్నాడా విన్నాడు లేకపోతే వదిలించేసుకో" అంటూ చెబుతున్న పార్వతమ్మగారి వంక ఆశ్చర్యంగా చూసింది తులసి.

పార్వతమ్మగారు చాలా గట్టిమనిషని తెలుసుగానీ ఇంత ఆధునికభావాలున్న వ్యక్తి అని తెలియదు తులసికి.

"అంటే ఏమని పిన్నిగారూ?"

"అదేనమ్మాయ్ ఏముందీ విడాకులిచ్చేయి, ఏంటి కష్టం, అతగాడు తాగి తందనాలాడివస్తే భరిస్తూకూర్చోవడానికి నీకేం ఖర్మ. చక్కగా చదువుకున్నదానివి. దర్జాగా ఉద్యోగంచేసుకో. నీదారిన నువ్వు బ్రతుకు. "

నిజానికి తులసి తనభర్తప్రవర్తనతో విసిగిపోయివుంది. వాళ్ల పెళ్లిఅయి దాదాపు 6 సంవత్సరాలయింది. ప్రేమవివాహం. పెద్దలని ఎదిరించి పెళ్లి చేసుకున్నారు. నిజానికి వాళ్లపెళ్లిజరిగినప్పుడు మురళికి కనీసం ఉద్యోగమన్నాలేదు. ఎలాగో బ్రతికెయ్యగలమన్న ధైర్యం ఇద్దరికీ ఉండటంచేత పెద్దలు ససేమిరావీల్లేదన్నా వినకుండా పెళ్లి చేసేసుకున్నారు. వాళ్ల అదృష్టంబాగుండి పెళ్లయిన రెండునెలలకల్లా మురళికి గవర్నమెంటు ఆఫీసులో ఉద్యోగంవచ్చింది. కానీ, అనుకున్నట్లుగా ప్రమోషన్లురాకపోవడం ఎదుగూబొదుగూలేని సంసారంగా మారడం మురళికి నచ్చలేదు అందుకనే తాగుబోతుగా మారాడు. తులసికి తన భర్తమీద చాలా నమ్మకం, అతను ఎప్పటికయినా మారతాడనీ మళ్లీ తమ జీవితాలకు మంచిరోజులు వస్తాయనీ కొండంత ఆశకూడా!

"లేదు పిన్నిగారూ, నా ఉద్దేశ్యంలో విడాకులు ఈ సమస్యకు సరైన పరిష్కారం కాదు..." తల అడ్డంగా ఆడిస్తూ చెప్పింది తులసి.

"అంటే ఏంటమ్మాయ్ నీఉద్దేశ్యం! అతగాడు తాగి నిన్ను కొడుతూంటే భరిస్తూ బ్రతికేద్దామనేనా!" ఆశ్చర్యపోతూ ప్రశ్నించింది పార్వతమ్మ.

"లేదు పిన్నిగారూ, మురళి నాకు బాగా తెలుసు. నేను 6 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లిచేసుకున్న మురళి ఇతనుకాదు. పరిస్థితులు ఎలాంటి మనిషినైనా మార్చేస్తాయి. నాకు అప్పుడు తెలిసిన మురళిలో జీవితం పట్ల ఆశ, ఆరాటం ఉండేవి. ఈ మురళిలో నాకు అవి కనబడటంలేదు అంతా అయిపోయిందన్నట్లు భావిస్తూండటంవల్లే దిగులుపుట్టి ఆ దిగులు మర్చిపోవడానికి ఇలా తాగుడుకి అలవాటుపడ్డాడు. నాకు తెలుసు నేను మళ్లీ నా మురళిని బైటకు తేగలనని. అంతేకానీ విడిపోయి బైటికివెళ్లిపోతే నాగురించిగూడా దిగులుపుట్టి అటునన్ను మర్చిపోలేక ఇటు బ్రతుకులో పైకిరాలేక ఆత్మహత్యచేసుకున్నా చేసుకుంటాడు. ఒకరు ఒకరికి తోడుగా నిలవడమే వివాహబంధం ఉద్దేశ్యం. అంతేకానీ తెంపుకుని పోతే ఎంతకాలం బ్రతకగలం ఎంతమందినని వదుల్చుకోగలం!!" అంటూన్న తులసివంక ఒక ఆరాధనాభావంతో చూసింది పార్వతమ్మ. అదేదో తులసి చెప్పిన మాటలు ఆమెకు అర్థమయ్యాయనిగాదు! కానీ, ఎప్పుడూ ఎవరినోటివెంటా వినని మాటలు వినడంవల్లా తులసి చదువుకున్నదిగాబట్టి తను చెప్పింది చేయగలదన్న నమ్మకంవల్లా అలా చూసింది.

"ఏమోనమ్మాయ్! ఏదో కన్నతల్లిలాంటిదాన్నిగనక నీ కష్టం చూడలేక అలా మాట్లాడానుగానీ నువ్వు నీ సంసారాన్ని చక్కదిద్దుకుంటానని అంత నమ్మకంగా చెబుతూంటే నాకు మాత్రం సంతోషంగాదూ... ఇకవస్తానమ్మా" అంటూ వచ్చేసింది పార్వతమ్మ.

ఆమె వెళ్లిపోయిన తర్వాత తులసి చాలా దీర్ఘంగా ఆలోచించడం మొదలుపెట్టింది. ఏం చేస్తే మురళి మారతాడు? ఏం చెబితే మురళి నా మాట వింటాడు? ఇలాంటి ప్రశ్నలతో ఆమె మనసు నిండిపోయింది. ఆమె పార్వతమ్మగారు చెప్పిన సలహా "విడాకులు" అనే దానినిగురించిగూడా చాలా ఆలోచించింది. కానీ ఆమెకు ఆ మాటే నచ్చలేదు.
నిజానికి వివాహం అంటే ఏమిటి? "మేమిద్దరమూ కలిసి జీవితాంతం ఒకరినొకరు అర్థంచేసుకుంటూ, సహాయం చేసుకుంటూ గడుపుతామని" పదిమంది పెద్దల ఎదుట అగ్నికి ముందర చేసే ప్రమాణమేగదా! మరి ఒకరికొకరు జీవితాంతం తోడునీడగా నడుస్తామని ప్రమాణం చేసుకున్న దంపతులు ఒకటి రెండు సంవత్సరాలు పోగానే మొహంమొత్తినట్లుగా, ఒకరంటే ఒకరికి పడనట్లుగా, ఎందుకు మారిపోవడం! బహుశా, అవగాహనారాహిత్యమే దీనికి కారణం.

వివాహబంధం ఒక రకమైన బాధ్యతని బోధిస్తుంది. విడాకులు తీసుకోవడం అన్నది చాలా తేలిక కానీ ఎందుకు విడిపోవాలి? అసలు విడిపోవాలన్న భావం వుంటే పెళ్లనేదే ఎందుకు? కలిసి ఒక రెండు సంవత్సరాలు బ్రతికి తర్వాత మొహం మొత్తగానే విడిపోవచ్చుగా! అదేదో జంతువులు చేసినట్లుగా! అయినా అలాంటి పంథాలో నడిచే మనుషులు తిరిగే సమాజం బాధ్యతగురించి తన తర్వాత తరాలవారికి చెప్పగలదా!

బంధమూ బాధ్యతా అనేవి సమాజానికి రెండు గొప్ప వరాలు. అవిలేని సమాజం దేవుడులేని గుడిలాంటిది. బాధ్యత లేకుండా ప్రవర్తించే మనిషి పశువుతో సమానం. అలాంటి పశువులు తిరిగే సమాజం ఎంత అందమైన వనరులు ఉన్నదైనా కావచ్చునుగాక కానీ అది అడవితో సమానం. బాధ్యతలేకుండా ప్రవర్తించి పశువుల్లాగా పిల్లలను కని కుప్పతొట్లలో వదిలేసిన వాళ్లని అసహ్యించుకుంటుంది ఈ సమాజం. కానీ ఎదిగివచ్చిన పిల్లలను వుంచుకొని వాళ్ల కళ్లముందే విడిపోవడం వాళ్లను కుప్పతొట్టిలో వదిలేసిన దానికంటే హీనంకాదా!

ఏమయినాగానీ, విడాకులు అనేది చాలా నీచమైన నిర్ణయం. ఎటువంటి వారూ అటువంటి శాపానికి గురికాకూడదు! బాధ్యతలేకుండా నడుచుకొనే వ్యక్తులు తిరిగే సమాజమే ఇటువంటి దానికి దోహదం చేస్తుంది. బాధ్యతాయుతమైన సమాజాన్ని నిర్మించడం అనేది ప్రతి మనిషి కర్తవ్యం.

చాలా దీర్ఘంగా ఆలోచించిన తులసి చివరికి ఒక నిర్ణయానికి వచ్చింది.

• • • •

ఆ సాయంత్రం మురళివచ్చేసరికి చక్కగా ముస్తాబయివుంది తులసి. మురళి సహజంగా ఆఫీసునుండి సరాసరి ఇంటికి వచ్చేస్తాడు. స్నానం చేసి తులసితో కొంచెం సేపు కబుర్లుచెప్పి మెల్లగా బైటికి బయల్దేరుతాడు. అంతే తర్వాత శుభ్రంగా తాగేసిగానీ ఇంటికి చేరుకోడు.

తులసి అలా తయారయివుండటం చూసిన మురళి హుషారుగా విజిల్ వేసాడు. "తులసీ! హమ్మయ్య రాత్రి నేను చేసిన గొడవకి కోపం తెచ్చుకుని కూర్చునివుంటావనుకున్నాను. అయినా ఇప్పుడే చెప్తున్నాను, అయామ్‌సారీ, రాత్రి నేను చేసిన గొడవకి నాకే చిన్నతనం అనిపిస్తోంది." అంటూ చెబుతున్న అతనిని ప్రేమగా చూస్తూ తనకేసి హత్తుకుంది తులసి.

"మురళీ! నువ్వు ఇంత చక్కగా మాట్లాడతావు. అన్నీ తెలిసినవాడివి ఎందుకు రాత్రి అలా మారిపోతావు." అతని తలలో వేళ్లుపోనిచ్చి జుట్టు మెల్లగా దువ్వుతూ చాలా అనునయంగా ప్రశ్నించింది.

ఆ ప్రశ్నవిని నిట్టూర్చాడు మురళి.

"తులసీ! నిజమే నేనూ ఎప్పుడూ అనుకుంటాను నేను ఎందుకు ఇలా మారుతున్నాను? ఇదివరకులాగా హుషారుగా ఉండలేకపోతున్నాను? నాకు ఏదో అవుతోందని తెలుసుగానీ ఏంటో తెలుసుకోలేకపోతున్నాను"

భయపడ్డ పిల్లవాడిలాగా తులసి ఒడిలో గట్టిగా తలపెట్టి ఆమెను తన మొహంకేసి హత్తుకుంటూ చెప్పాడు మురళి.

"మురళీ! నేను ఒకటి అడుగుతాను చేస్తావా?"

"ఏంటి?" తల ఎత్తి ప్రశ్నించాడు మురళి.

"నువ్వా ఉద్యోగం మానెయ్యి"

హఠాత్తుగా ఆమె అన్నమాటకి నిజంగా అంటోందా అబద్ధంగా అంటోందా అన్నట్లు ఆశ్చర్యంగా చూసాడు మురళి.

"తులసీ! తెలిసే మాట్లాడుతున్నావా?" నమ్మలేనట్లు అడిగాడు.

"అవును... నువ్వా ఉద్యోగం మానెయ్యి.." మళ్లీ చెప్పింది తులసి.

"నువ్వనేది నాకు అర్థంకావడంలేదు" మళ్లీ అన్నాడు మురళి.

"మురళీ! నేను చాలా కాలంగా ఆలోచిస్తున్నాను. మనం ఇద్దరం పెళ్లికాకముందునుంచీ స్నేహితులం. ఒకరినొకరం అర్థంచేసుకున్నామని అనుకొనేగదా పెళ్లిచేసుకున్నాము. నువ్వు ఇలా మారిపోవడానికి కారణం ఏంటో నువ్వు ఏనాడయినా ఊహించావా?" అడిగింది తులసి.

లేదు అన్నట్లు తల అడ్డంగా ఊపాడు మురళి.

"నీమీద నీకు నమ్మకం పోయింది... ఇదివరకు నువ్వు అన్ని సాధించగలను అనే నమ్మకంతో జీవించేవాడివి. కానీ, నీ ఉద్యోగం నీలో ఉన్న ఆ వ్యక్తిని అణిచేసింది. అవకాశాలు రాకే నువ్వు ఇలా మారిపోతున్నావు. గవర్నమెంటు ఉద్యోగం గొప్ప ఉద్యోగమే కావచ్చు కానీ అది నీలాంటి వాళ్లకు సరిపోదు. అవకాశాలు అందరికీ వచ్చేందుకు అది సరైన ప్రదేశం కాదు." అంటూ చెబుతున్న తులసివంక తదేకంగా చూసాడు మురళి.

"అయితే నేను ఇలా మారడానికి కారణం నీ ఉద్దేశ్యంలో నా ఉద్యోగమే నంటావా?" ప్రశ్నించాడు.

"ముమ్మాటికీ! నీలో ఒక ప్రేమికుడు వున్నాడు. నేనంటే నీకు చాలా ప్రేమ అది నాకూ తెలుసు. నీకు వచ్చే జీతంలో నన్ను సుఖపెట్టలేకపోతున్నాననే కాంప్లెక్సు నీలో వచ్చేసింది. అదే నిన్ను తాగుడులోకి దించింది. ఉద్యోగంలో ప్రమోషన్లు రావాలని ఎందుకు కోరుకున్నావు? ప్రమోషన్లువస్తే జీతం పెరుగుతుందనేగదా? జీతం పెరిగితే మనం మరింత సుఖంగా వుండగలమనేగదా? అవకాశం నిన్ను వెతుక్కుంటూ రాదు దాన్నే నువ్వు వెతుక్కుంటూ వెళ్లాలి. అంతేకానీ, జీవితమంతా అయిపోయిందనీ, ప్రేమించి పెళ్లిచేసుకున్న భార్యని సుఖపెట్టలేకపోతున్నాననీ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు పెంచుకుని ఉన్న కొద్దిపాటి జీతం తాగుడుకి ఖర్చుపెట్టి నీ జీవితాన్ని నరకం పాలు జేసుకుంటున్నావు. నిన్ను ప్రేమించిన నన్నూ బాధపెడుతున్నావు. ఐలవ్యూ మురళీ... నిజానికి నిన్ను ప్రేమించకుండా వుంటే నీ ఖర్మకి నిన్ను వదిలేసి నాదారి నేను ఏనాడో చూసుకునేదానిని..." అంటూన్న తులసిని సాలోచనగా చూసాడు మురళి.

"నిజమే! ఇంతకాలం తను జీవితాన్ని ఒకటే కోణంనుంచి చూసాడు. తులసి చదువుకున్నది. కావాలంటే తనకాళ్లమీద తను నిలబడగలదు. తను ఉద్యోగం చేస్తానన్నా తనే కాదన్నాడు. తను తాగుబోతుగామారినా తాగివచ్చి తిట్టికొట్టినా ఎందుకు భరించింది... తనమీద ప్రేమ ఉండబట్టే గదా! నిజానికి తులసే లేకుండా వుంటే తన జీవితం మరింత దుఃఖమయంగా మారేది" ఆలోచించడం మొదలుపెట్టాడు మురళి.

"మనం చదువుకున్నవాళ్లం మురళీ! జీవితం అంటే నమ్మకం మనకే ఎక్కువవుండాలి. కానీ దురదృష్టం ఏంటంటే ఏమీ చదువుకోని రైతు తన రెక్కలకష్టంమీద పెట్టుకునే నమ్మకం మనం పెట్టుకోలేకపోతున్నాము. బ్రతకడానికి ఎవరో ఒకరిక్రింద ఉద్యోగం చేస్తేనే కుదురుతుందనే అపోహ మనలో ఉన్నంతకాలం మనం ఇలా గానుగెద్దు బ్రతుకు బ్రతకాల్సిందే. అలా బ్రతకడంలో మనని మనం కర్పూరంలా కాల్చుకుంటూ మనబ్రతుకులు ఇంతే అనుకుంటూ నిట్టూరుస్తూ ఉండాల్సిందే.." ఆవేదన కూడిన ఆవేశంతో అంది తులసి.

"తులసీ! కానీ ఉద్యోగం లేకుండా ఎలా బ్రతకగలం!"

"ఉద్యోగం లేనప్పుడు ఎలాబ్రతికాము? ఒక ఆశతోటేగదా! నిజానికి రెక్కలకష్టం చేస్తూ తన కష్టానికి తగిన ప్రతిఫలం రాలేదే అని అనుకునేవాడు ఒక్క గవర్నమెంటు ఉద్యోగస్తుడు మాత్రమే. రిక్షావాడుగూడా తను చేసే కష్టానికి ప్రతిఫలం డిమాండు చేస్తాడు. సామాజికవ్యవస్థలో సామాన్యుడిగా బ్రతకడం వేరు, ఆశయాలను పెట్టుకుని ఎదురీదడం వేరు. మనం వ్యాపారం చేద్దాం లేదా ఇంకొకటి ఏదైనా చేద్దాం... మన కష్టాన్ని గుర్తించి విలువనిచ్చేవాళ్ల ఉద్యోగం చేద్దాం కానీ ఇలా మన బ్రతుకులని అన్యాయం చేసుకోవద్దు..."

"తులసీ! నిజమే నేను ఇంతకాలం అసలు ఈ విషయాన్ని గురించి ఈవిధంగా నేను ఆలోచించనేలేదు... ఐషల్ థింక్‌ఆఫ్‌ఇట్" అంటూ మళ్లీ తులసి ఒడిలో తలపెట్టుకుని కళ్లుమూసుకున్నాడు మురళి. ఆవేదనతోగాదు.. జీవితం మీద ఒకానొక కొత్త నమ్మకంతో.. రేపటిగురించిన రంగురంగుల ఊహలతో...

మురళి ఉద్యోగం మానెయ్యచ్చు. కానీ వాళ్లజీవితంలో కష్టం మాత్రం ఇకముందర రాదు. ఎందుకంటే వాళ్లిద్దరూ భార్యాభర్తలు. ఒకరికొకరు తోడూ నీడా... అర్థంచేసుకుని నడుచుకునేవాళ్లు చెప్పుకునే "నాతిచరామి"....



Srimathe Lakshmi Nrisimha Para Brahmane Namaha
Srimathe Ramanujaya Namaha
Srimathe Nigamantha Mahadesikaya Namaha
Srimathe Adivan Satagopa Yathindra Maha Desikaya Namaha
Srimathe Srivan Satagopa Sri Vedanta Desika Yatindhra Maha Desikaya Namaha
Sri Lakshmi Nrisimha Divya Paduka Sevaka
Srivan Satagopa Sri Narayana Yathindra Maha Desikaya Namaha



Sri Ahobila Muth, Inc.
invites
ONE AND ALL
to participate in the
600th Anniversary Celebrations of
Sri Ahobila Mutt

Hosted by : **Sri Ranganatha Temple**

Dates	: **Sept 5th to 7th 1998 (Labor day weekend)**
Time	: **8AM – 10PM (5th & 6th) 8AM – 1PM (7th)**
Venue for Sept 5th & 7th	: **Sri Ranganatha Temple, West Nyack, NY†**
Venue for Sept 6th	: **Long Hill Township Community Center, NJ†**
Co-sponsored by	: **Swami Desika Darsana Satsangam**
Participating Sri Vaishnavas	: **Ramanuja Mission, Nama Inc., An Association of Sri Vaishnavas, and Thondar Kulam**

PROGRAM HIGHLIGHTS

- *Aradhanam* to Lord Sri Lakshmi Nrisimha
- *Veda PaaraayaNam* and *Prabandha Goshti*
- Lectures by eminent scholars from India and the US
- *Carnatic music* concert by *Madurai Sundar and Party*
- Programs and Competitions for *Kids and Youth*
- *Exhibition* of Books and Cassettes on Philosophy and Religion
- *Free Lunch and Dinner* ☺☺☺

CONTACT FOR MORE INFO

• Srinivas Tanikella (NY)	(914-634-8095)	ravi.tanikella@readersdigest.com
• S. Raghavan (NJ)	(732-940-0399)	sraghav@yahoo.com
• Murali Kadambi (NJ)	(732-544-4924)	kadambi@monmouth.com
• Jagannath Bharadwaj (VA)	(703-573-0950)	jbb0@nreca.org
• Parthasarati Dileepan (TN)	(423-877-9860)	dileepan@utc.edu

WEB ADDRESSES

Ahobila Mutt	**http://www.cdc.net/~dileepan/ahobilam.html**
Sri Ranganatha Temple	**http://www.geocities.com/~ahobilam/ranga.html**

† For directions, please visit one of the home pages or contact one of the volunteers

తనవాళ్ళు

గోపుకొండ సత్యానంద్

రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు) తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

రెండు రాష్ట్రాల అవతలకి ట్రాన్స్‌ఫర య్యింది. అదీ ఓ ఖరీదైన నగరానికి. ఇంట్లో చెప్పేను. ఇల్లంతా నిశ్శబ్దంతో నిండిపోయింది. నా కళ్ళ ముందు ఎన్నో సమస్యలు కదులుతున్నాయి. గంట వరకూ ఎవరమూ ఏమీ మాట్లాడుకోలేదు.

ఆతర్వాత శ్రీమతి పిల్లల్ని మేడ మీదకు తీసుకెళ్ళింది. అమ్మ నా దగ్గరకు వచ్చింది. నాన్న కాస్త దూరంలో కూర్చున్నారు.

"ట్రాన్స్‌ఫర్ని ఆపుకోవడం కుదరదా."

"ప్రమోషన్ వదులుకోవాలమ్మా. అలా చేస్తే ఎవ్వడు పైకెళ్ళగలం. ఈ కాడర్లోనే ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం మేనేజ్‌మెంటుకి ఉంది."

"పోన్లేరా. ఇన్నాళ్ళూ ఉన్నది సొంత ఊళ్ళోనే కదా. ఏడాదికో ఊరు తిరిగే వాళ్ళు ఎంతమంది లేరు?"

"పొరుగూరైతే ఫర్వాలేదు. పొరుగు రాష్ట్రమైనా కాదు."

"దూరం తక్కువైతే సమస్యలు ఉండవా."

అమ్మ రీజనింగ్ అర్థమై అన్నాను.... "మన జీవితం ఎంతగానో ఈ ఊరితో పెనవేసుకుపోయింది. ఈ రాష్ట్రమైతే ఒకటో అరా సమస్యలు తగ్గుతాయి గానీ, వేరే రాష్ట్రం అయినప్పుడు అది ఏ రాష్ట్రమైనా ఒకటే. కాకపోతే వెళ్ళి వచ్చే దూరం, ఖర్చుల్లో కొద్దిగా తేడా ఉంటుంది. అంతే."

"అవును కదా. ఎక్కడికి వెళ్ళినా ఉండే సుఖాలు, కష్టనష్టాలు ఉంటూనే ఉంటాయి. వాటి గురించి ఆలోచించవచ్చు. కానీ బెంబేలు పడిపోకూడదు. మార్పుని తట్టుకొనే శక్తి వృక్షాలకి, జంతువులకే ఉన్న మనుష్యులకి ఉండకపోతే ఎలా..."

"కానీ అమ్మా..."

"ఇంకేమీ ఆలోచించకు. వెళ్ళే ప్రయత్నాలు మొదలుపెట్టు. వెళ్ళాక స్థిమితంగా కొన్నాళ్ళుండి మా దగ్గరకు వచ్చేయడానికి ప్రయత్నించు..."

అమ్మ అన్న మాటలు ముందు అర్థం కాలేదు. అర్థమయ్యాక ఆశ్చర్య పోయాను.

"అమ్మా. అదేంటీ. అక్కడికి మనందరమూ కదా వెళ్ళేది. మేమే వెళ్తాం అని ఈ అయోమయంలో పడి నేను గానీ అన్నానా?"

"లేదురా. నువ్వలా అనలేదు. కానీ మనమందరమూ వెళ్తే సమస్యలు ఎక్కువవుతాయి. మేం లేకపోతే నీకు కొన్ని విషయాల్లో సులువవుతుంది."

"అదేంటమ్మా . మీరొస్తే సమస్య లేంటి."

"చాలా ఉన్నాయి. మేమొస్తే పెద్ద ఇల్లు ఉండాలి. మేం నర్దుకోం అనికాదు. ఎంత నర్దుకున్నా మనకి నరివడే ఇంటికి ఇవ్వాల్సిన అద్దెకు, మీరు నర్దుకుంటే ఇవ్వాల్సిన అద్దెకు తేడా చాలా ఉంటుంది. మీకు మీరు, మాకు మేము నర్దుకోగలం గానీ మన మందరమూ కలిసి నర్దుకోలేం. అలా చేస్తే మీ ఆనందాన్ని ఎంతో కొంతైనా ఆణిచేసుకోవాల్సి వస్తుంది."

వేవేదో అనబోతుంటే అమ్మా వారించింది.

... అదీకాక ఇది మన సొంత ఇల్లు. దీని మీద అద్దె రాదని కాదు. దీనిలో ఉండే అనుభూతిని మేం పొందే కాలం తగ్గిపోతుంది."

"అయితే మీకు నా మీద కన్నా ఇంటిమీదే ఎక్కువ ప్రేమన్నమాట."

"ఇది నాన్నగారు రిటైరైతే [illegible] డబ్బుతో కొన్నాళ్ళ క్రిందట [illegible] కున్న ఇల్లు. నువ్వు [illegible] దూరంగా వెళ్ళి అభివృద్ధిలోకి [illegible] ఈ ఇంటికి మనందరమూ దూరమైతే ఇది కొంతైనా పాడైపోతుంది. ఇల్లు, పిల్లలు రెండింటి క్షేమం ఆలోచించడమే మా ఆలోచన. ఆర్నెల్లకోసారి రండి. నాలుగు రోజులుండి వెళ్ళండి. మా దగ్గరకు రావడానికి మీరు [illegible] మీ కోసం మేం ఎదురుచూడటంలో ఆ అనుభూతి మనకు ఇంతవరకూ కలగలేదు. దాన్నీ ఆస్వాదిద్దాం. అప్పుడప్పుడు మేమూ వస్తాం. మిమ్మల్ని, కొత్త ప్రదేశాల్నీ చూస్తాం. కలసి ఉండే కాదు, దూరంగా ఉన్నా పొందడానికి ఎన్నో అనుభూతులుంటాయి. అనుభూతులే బ్రతుక్కి క్రొత్త ఊపిరినిస్తాయి."

ఎప్పుడూ అమ్మ మాటలు తన వాదాన్ని బలపరచేవిగా ఉంటాయి. నాన్న కూడా అదే అన్నారు. అయినా నా మనస్సంగీకరించలేదు.

అమ్మా నాన్నల్ని విడివి నేనెప్పుడూ ఉండలేదు. చదువంతా వాళ్ళ దగ్గరే గానీ ఎప్పుడూ హాస్టల్లో ఉండలేదు. మరే ఉద్యోగమూ వాళ్ళకు దూరంగా ఉండి చేయలేదు. అందుకే ఆలోచనలను వెతుక్కొని, పరిస్థితుల్ని పడిగట్టి వాళ్ళతో చర్చించేను. అన్నింటికీ అమ్మా నాన్నలు పరిష్కారాల్ని చెప్పేరు.

...ఇంత ఇంట్లో మేమే ఎందుకుంటాం. పై రెండు గదుల్లో మేముంటాం. క్రింద అద్దెకిస్తాం. వచ్చే అద్దెను సరిపెట్టుకుంటాం. నాన్న పీడో ఒకటి చేసి పదీ వరకూ నంపాదించలేరా. అంతగా అవసరమై ఉత్తరం రాస్తే నువ్వు పంపని కొడుకువా. ఆ ఊరెళ్ళాక మారిపోతావా...

...ఇంట్లోకొచ్చిన వాళ్ళు మాకు తోడుండరా. మా కష్ట సుఖాలకు ఇరుగూ పొరుగూ లేరా. అంతగా అయితే వీకు అడ్రస్ ఉండదా. దేశంలో పోస్టల్ సౌకర్యం లేదా. ఫోన్లు లేవా. పరుగెత్తుకు రావడానికి సూపర్‌ఫాస్ట్ రైళ్ళు లేవా...

...మా శరీరాలు ఇంకా ఒడిలిపోలేదుగా. బి.పి, షుగర్లూ లేవు కదా. కళ్ళు, కాళ్ళ పనిచేస్తూనే ఉన్నాయిగా. మా గుండె, ఊపిరితిత్తులు, కాలేయాలకి కిడ్నీలకు ఇంతవరకూ ఏ జబ్బూ రాలేదుగా...

అలా అన్నింటికీ అతికినట్టు సమాధానాలు చెప్పి నన్ను ఒప్పిచేపేరు. అయినా నా మనసు పీకుతూనే ఉంది.

ఎదురున్నా, ఎంత ఉపయోగపడినా తన వాళ్ళు ఒక్కరైనా లేకపోతే మనసు మూల్గకుండా ఉంటుంది! ఆ వెలితిని ఎందరున్నా తీర్చగలరా. తమ రక్తమే ప్రవహిస్తున్న వాళ్ళ సాన్నిహిత్యం ఇచ్చే ఆనందం మరొకరు ఇవ్వగలరా. రక్త మన్నది భౌతికమైనదైనా అది పెనవేసే మానసిక పాశాన్ని ఇతరులెవ్వరూ బొరబడి కూడా ముడివేయలేరు కదా.

నాకు నా బాల్యం గుర్తొచ్చింది.

...అమ్మ కడువు మీద ముఖం పెట్టుకొని పడుకుంటే అమ్మ అరచేయి నా తల మీద ఉండేది. నాన్న నడుము మీద కాలువేసి పడుకుంటే నాన్న రెండు చేతులు నన్ను చుట్టేసేవి. ఉక్కలో చల్లగా, చలిలో వెచ్చగా ఉండే ఆ ప్రేమ మందరిఆల్లోంచి పెరిగి పెద్దవాడినై బయటకు వచ్చేసినా ఆ అనుభూతుల ఆనవాళ్ళు గుండెలో అలాగే ఉండిపోయేయి. మళ్ళీ అవి నాకు దక్కాలంటే మరో జన్మ ఎత్తాల్సిందే...

...కడువులో తలపెట్టుకొన్నప్పటి నా

లేత స్పర్శ, సాధికారంగా వేసిన అప్పటి నా కళ్ళ బరువుని మురిపెంగా ఓర్చుకొనే ఆ అనుభవం... మళ్ళీ అమ్మా నాన్నలకు కావాలన్నా వాళ్ళు మరో జన్మ ఎత్తాల్సిందేనా...?

అక్కర్లేదేమో... అమ్మా నాన్నల రక్తం నా ద్వారా సంక్రమించి ప్రాణం పోసుకున్న...

నరిగ్గా అప్పుడే నాకో ఆలోచన వచ్చింది. కానీ వెంటనే వాళ్ళతో నా ఆలోచనని చెప్పలేకపోయాను. తండ్రి చేతనన్నిస్తే తల్లి రక్తాన్నీ, రూపాన్నీ, పోషణనీ ఇస్తుంది కాబట్టి ముందుగా ఆ రాత్రి నా ఆలోచనని శ్రీమతి ముందుంచేను.

విని తెల్లబోయి చూసింది నావైపు. చాలాసేపటి తర్వాత చాలా మాట్లాడింది. తనవరకూ ఆ మాటలు నమంజసమేనని అన్పించినా నాకు మాత్రం అవి రుచించలేదు. తను మూడంకె వేసి పడుకుందేమో గానీ, నేను మాత్రం ఆ నాలుగు జాములూ నిద్రలోకి జారలేకపోయాను.

...అమ్మ కడుపు మీద నా ముఖం, నాన్న నడుము మీద నా కాళ్ళు. నా తల మీద అమ్మ చేయి. నన్ను చుట్టేస్తూ నాన్న చేతులు...

అదే దృశ్యం. అయితే నా స్థానంలో మార్చి మార్చి నా పిల్లల్లో ఎవరో ఒకరు... ఆ దృశ్యాన్ని చెరిపేస్తూ శ్రీమతి మాటలు!

...పిల్లలు మీకెక్కువైపోయారా. కన్న వాళ్ళల్లో ఏ ఒక్కరు లేకపోయినా నేనుండలేనండీ. అత్తయ్య గార్ని, మావయ్యగార్ని మనతో రమ్మనండి. లేదా ఆ ఊరు మీరొక్కరే వెళ్ళండి. లేకపోతే ప్రమోషనైనా వదులుకోండి. కానీ అలా చేయమని మాత్రం అనకండి...

నాకు ఆపేక్ష లేక కాదు. అమ్మానాన్నల రక్తం హోరు కాకుండా, అనుభూతిని ఆస్వాదిస్తూ మెలమెల్లగా సాగే అవకాశాన్ని అందిద్దామనే నా ఆలోచన. శ్రీమతికి అర్థం కావట్లేదది.

అయినా అంతటితో ఆగలేకపోయాను. మర్నాడు రాత్రి పిల్లలు ముగ్గురూ అమ్మ చుట్టూ చేరి కబుర్లు చెప్తున్నప్పుడు వాళ్ళ దగ్గరకు వెళ్ళేను.

మాకు ముందు ప్రశాంతి పుట్టింది. నాకైతే చాలవించింది. శ్రీమతి మరొక్కసారి చూద్దామంది. లేని మగబిడ్డన్నా, అడపిల్లయినా తల్లిదండ్రులకుండే సహజమైన భ్రాంతి నాకూ లేకపోలేదు. తర్వాత సాగర్ పుట్టేడు. ఆపరేషన్‌కి నన్నద్ధమవుతుంటే అమ్మ అంది.

"మరొకసారికి ఆగితేలే ప్రశాంతికి అడ పిల్లో, వీడికి మగాడో తోడవుతాడు. ఒకసారి ఆలోచించరా."

"ఇంకోసారి కూడా ఆలోచిస్తానమ్మా ఆ మిగిలిపోయిన వాళ్ళక్కూడ తోడు దొరుకుతారేమో" అన్నాను నవ్వుతూ. పుడ్తారేమో అమ్మ మాటకు ఆగకుండా ఉండలేకపోయాను. శ్రీమతి కాస్త కినుక వహించినా చివరికి ఒప్పుకుంది. చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అని తెలియక కాదు, అమ్మ అన్న మాట నా మీద అలా పనిచేసింది.

"నువ్వు మాకొక్కడివి. మరొక బిడ్డని పొందలేకపోయాం. నా చుట్టూ బోలెడు పిల్లలు, అదీ నీ పిల్లలు, గుమిగూడితే చిట్టిచిట్టి కథలు చెప్పాలని నా ఆశ. బోలెడుమంది అక్కరలేదు గానీ ముగ్గురితో మురిపాలు పంచుకోవాలని ఉందిరా."

ఆరోజు న్యూక్లియస్ విషయాలేవో నాన్నమ్మకు చెప్తున్నారు వాళ్ళు. వాళ్ళ మాటలు వింటూ అమ్మ మురిసిపోతుంది. అప్పుడు అమ్మ కళ్ళల్లో వెన్నెలను మరిపించే వెలుగుంది. ఆ వెన్నెలకు కారుమేఘం క్రమ్మినట్టు నా ట్రాన్స్‌ఫర్. ముసురుపట్టినట్టు శ్రీమతి మంకుపట్టు. ఆ మేఘాల్ని, ముసుర్ని తరిమికొట్టే ప్రయత్నంలో ఉన్నాను. అందులో భాగంగానే నేను వాళ్ళతో మాటలు మొదలుపెట్టేను.

"ప్రశాంతీ. నాకు ట్రాన్స్‌ఫరయింది కదా. అక్కడ భాష మనది కాదు. ఇక్కడ ఉన్న మీ స్నేహితులు అక్కడ ఉండరు. న్యూక్లియస్ కొత్త. ఇల్లు కొత్త. మరి నువ్వు వస్తావా. నానమ్మ తాతయ్యల్తో ఉంటావా?"

దానికేం చెప్తాలో తెలియక నావైపు, అమ్మ వైపూ చూసింది.

"చెప్పవమ్మా. డాడీ వాళ్ళతో వెళ్ళిపోతావా. ఇక్కడే నాతో ఉంటావా" అని అడిగింది అమ్మ.

"అమ్మ ఎక్కడుంటుంది" అని అడిగింది ప్రశాంతి నన్ను.

"ఆ ఊళ్ళోనే" నేను చెప్పేను.

"అయితే నేనూ ఆ ఊరే వచ్చేస్తాను" అంది.

"సరేలే. నువ్వు ఆడపిల్లవు కదదా. మాతోనే ఉందువు గాని. అమ్మకి సాయం అవుతావు. ప్రశాంతితో అలా అని సాగర్‌వైపుకి తిరిగి–మరి నువ్వు ఎక్కడ ఉంటావురా" అని అడిగేను.

"నేనూ మీతో వచ్చేస్తాను" అన్నాడు వాడు.

"నానమ్మ దగ్గర ఉండరా. నువ్వంటే నానమ్మకి ఇష్టం కదా."

"ఉహు... నానమ్మకి నేనంటే ఇష్టం ఉండదు. ఏం తెచ్చినా ముందు విజయ్‌కే పెడుతుంది. నేనేం చేసినా తిడుతుంది. అదే విజయ్ చేస్తే తిట్టదు. పైగా నవ్వుతూ ముద్దు పెట్టుకుంటుంది."

"విజయ్ చిన్నవాడు కాబట్టి ముద్దు చేస్తాను. అదే నువ్వు మా దగ్గర ఉన్నావనుకో. నువ్వొక్కడవే వుంటావు కాబట్టి నిన్నింకా ముద్దుగా చూసుకుంటాను. అడిగినవి చేసి పెడతాను. కొని పెడతాను."

"నాకేమీ వద్దు. నేను ఇక్కడ ఉండను. అమ్మ డాడీల్తోనే వెళ్ళిపోతాను!"

సాగర్ ఖచ్చితంగా అనేసేడు. అప్పుడు నెమ్మదిగా అమ్మనివైపు చూసేను. అమ్మ చిన్నగా నవ్వుతుంది. అయితే ఆ నవ్వులో నీడలాంటిదేదో కన్పించింది.

తర్వాత విజయ్‌ని అడిగేను "నువ్వే వరి దగ్గర ఉంటావురా. మా దగ్గరా, నానమ్మ దగ్గరా."

విజయ్ కాసేపు నావైపు, కాసేపు అమ్మనివైపు, మరికాసేపు పైకీ చూసి ఏదో నిర్ణయానికొచ్చిన వాడిలా పెదవి కదిపేడు.

"నేను నానమ్మ దగ్గరే ఉంటాను డాడీ. మీతో రాను" అన్నాడు.

నాకెందుకో విచిత్రంగా చాలా ఆనందమేసింది. వెంటనే అమ్మ వైపు చూసేను. అమ్మ ముఖం చంద్రబింబమే అయిపోయింది. ఇందాక కన్పించిన నీడ ఏమాత్రం లేదివ్వడు.

"నా చిన్నా. నా కన్నా. మీ అమ్మనీ, డాడీని కోరుకొని నిన్ను పొందినందుకు మాట నిలబెట్టేవురా. నువ్వుండిపోతే నిన్ను అపురూపంగా చూసుకోనురా. వెన్నెల చిలికే వెన్నముద్దలు చేసి గోరుముద్దలు తినిపించనురా. బాగా చదివించి నిన్ను మీ నాన్న కంటే గొప్పవాడ్ని చేయనురా...

విజయ్‌ని గుండెల మీద పెట్టుకొని వాడి తల నిమురుతూ, మురిసిపోతూ అమ్మ అలా మాట్లాడుతుంటే నా మనసు ఏదో భావంతో పులకించిపోయింది.

ఆ రాత్రి ఒక్కసారిగా మెలకువ వచ్చేవరకూ ఆ పులకింతలోనే ఉండిపోయాను.

విజయ్ ఏడుస్తున్నాడు నేను లేచి చూసేనరికి. వాడి ఏడుపు విన్నించే నాకు మెలకువ వచ్చింది. అప్పుడే లేచి లైటు వేసింది శ్రీమతి.

"ఏం చిన్నా. ఏమయ్యిందిరా. భయపడ్డవా" భుజం తడుతూ అడుగుతుంది.

"... ... ..." వాడి ఏడుపు తగ్గింది గానీ ఏమీ మాట్లాడడం లేదు.

"చిన్నా. ఏం నాన్నా. ఏదైనా కలొచ్చిందా" అడిగాన్నేను.

అంతవరకూ బరువెక్కి ఉన్న ఊపిరి తేలికైనట్టుంది. నిముషం తర్వాత అడిగాడు విజయ్.

"అమ్మా... మీరు... వెళ్ళి...పోతారా."

కొంచెం ముందుకి వంగి వాడి వైపు చూసేను. వాడు వాళ్ళమ్మ వైపు చూస్తూ అన్నాడు "నానమ్మ దగ్గర నన్నొదిలేసి వెళ్ళిపోతారా."

కనురెప్పలు వేయకుండా చెవులు రిక్కించి వింటున్నాను.

"నేనూ మీతో వచ్చేస్తాను... మీ దగ్గరే ఉంటాను."

నిర్ఘాంతపోయాన్నేను ఆ క్షణంలో. వాడి మెదడులో మొలకెత్తిన ఆలోచనకో, వాడి గొంతులో విన్పించిన భయానికో నేను విచిత్రంగా కదిలిపోయి వాడ్ని ఎత్తుకొని గుండెలకు హత్తుకున్నానను.

"డాడీ... నన్ను వదిలేయకండి. నన్నూ మీతో తీసుకెళ్ళండి."

"... ... ..."

"తీసుకెళ్తారా. వదిలేస్తారా."

శరీరంలో అణువుల్ని విడదీసి కుప్పలా పోసేస్తున్నాయి వాడి ప్రశ్నలు. అది ఏడువు కాదు గానీ అంతకంటే బలమైనదేదో నా గొంతును పూడ్చేస్తుంటే అతి కష్టం మీద పెగుల్చుకుని అన్నాను.

"లేదురా చిన్నా. నిన్ను వదిలెయ్యంరా. మాతోనే తీసుకెళ్ళిపోతాం. సరేనా?" అలా రెండు మూడుసార్లు అంటే గానీ వాడి ముఖంలో వెలుగు రాలేదు. అప్పుడు గానీ శ్రీమతి కళ్ళు తుడుచుకుంది కాదు.

విజయ్‌ని గుండెల మీద నుండి మంచం మీద వేస్తున్నప్పుడు చూసాను. గుమ్మం దగ్గర అమ్మని. రంగులన్నీ కలిస్తే ధవళ వర్ణం అవుతుందంటారు. కానీ అప్పుడు అమ్మ ముఖంలో రంగులన్నీ కలిసిపోయి కారుమబ్బుగా రూపుదాల్చుకున్నాయి.

వేవేద్రో అనబోతుంటే "వాడ్ని గుండెల మీద వేసుకొని పడుకో. భయపడినట్టున్నాడు" అని వెళ్ళిపోయింది తన గదిలోకి.

ఉదయం అమ్మ ముఖం చూడలేకపోయాను. ఆఫీసుకెళ్ళాక కూడా నా కళ్ళలో అమ్మే కదలాడింది. మ్లానమైన ముఖంతో.

ముందుగా విజయ్ అన్న మాటలకి మురిసిపోయిన అమ్మ అంత రాత్రి వేళ అంతగా బెంబేలు పడిపోయిన వాడి ప్రవర్తనకి ఎంత నలిగిపోయి

ఉంటుందో. ఇంటికెళ్ళిన వెంటనే అమ్మతో మాట్లాడాలి. అమ్మ మనసుకి సేదతీర్చాలి. ఏదోలా అమ్మ దగ్గర ఎవరో ఒకర్ని ఉంచి అమ్మ ముఖంలో వెలుగుని నింపాలి.

సాయంత్రం ఆఫీసు నుండి నేరుగా ఇంటికెళ్ళిపోయాను.

అమ్మ ఇంట్లో లేదు. నాన్న నడిగితే మీడ మీద ఉందని చెప్పేరు. పైకెళ్ళేను. మేడ మీద మొక్కలకి నీళ్ళుపోస్తుంది అమ్మ. అమ్మకి మొక్కలంటే ప్రేమ. అవి మారాకు వేసినా, మొగ్గలు తొడిగినా, అవి వికసించి పువ్వులైన అమ్మకెంత ఆనందమో. పసిపిల్లలాంటి మనసు అమ్మది. దానికి రాత్రి గాయం తగిలింది. ఒక విధంగా అందుకు కారణం నేనే. దాన్ని మాన్వాల్సిందీ నేనే.

నెమ్మదిగా అమ్మ దగ్గరకెళ్ళేను. తలత్తి నా వైపు చూసి చూసి మళ్ళీ నీళ్ళు పోయడంలో నిమగ్నమై పోయింది. అయితే ఏదో విషయాన్ని తదేకంగా ఆలోచిస్తున్నట్టుగా భారంగా కన్పించింది నాకు.

"...అమ్మా..."

"ఏం నాన్నా. ఈవాళ తొందరగా వచ్చేసావా."

"అవునమ్మా..." అని క్షణం ఆగి... "ఎల్లుండి ఆ ఊరు వెళ్తున్నాను. మధ్యలో రెండ్రోజులు సెలవు కలిసొస్తుంది. ఇల్లు, పిల్లలకి స్కూలు చూసుకొని వస్తాను."

"మంచిది. వెళ్ళిరా. ఇల్లు స్కూలుకీ, నీ ఆఫీసుకీ కాస్త దగ్గర్లో చూడు."

"అమ్మా. ఇలా కూర్చో."

ఏమిటన్నట్లుగా నావైపు చూస్తూ అక్కడున్న సిమెంటు బెంచీ మీద కూర్చుంది అమ్మ. నేను ప్రక్కనే కూర్చొన్నాను.

"...విజయ్ మాటలు పట్టించుకోకు. చిన్నవాడు కదా."

అమ్మ చిన్నగా నవ్వి అంది... "ఇవాళంతా ఆ విషయమే ఆలోచించేవా?"

"అవునమ్మా. నాకే ఎంతో బాధేసింది. నువ్వెంత విలవిల్లాడి ఉంటావో."

"ఎందుకురా ప్రతీదాన్నీ అంత ఎక్కువగా ఆలోచిస్తావు. ఇప్పడేమయ్యింది. పసివాడు. అన్నమాటని అమ్మ ప్రక్కలో పడుకొని ఆలోచించుకుంటే వాడికి భయమేసింది. అంత చిన్నవాడే ఆలోచించిన విషయాన్ని మనం ఆలోచించలేదు. అంటే."

"అక్కడ స్కూల్లో రెండు సీట్లో మాట్లాడతాను. ప్రశాంతినో, సాగర్‌నో మీతో ఉంచుతాను."

"వద్దురా... నీకు గుర్తుందో లేదో... నీ చిన్నప్పుడోసారి పండక్కని ముందుగా బయల్దేరి మనం మీ తాతగారి ఊరెళ్ళాం. అక్కడ్నుంచి మా ఊరు బయల్దేరుతోంటే మీ తాతగారు నిన్న క్కడ ఉంచమన్నారు. పండగెళ్ళాక మా ఇంటికి తీసుకొస్తానన్నారు. నీ చేతికో అగ్గిపెట్టె ఇస్తే వుల్లల్ని వెలిగించుకుంటూ నువ్వుండిపోయేవు. మేం వెళ్ళాక కూడా మరో నాలుగు అగ్గిపెట్టెలు వెలిగిస్తూ ఆడుకున్నవాడివి అకస్మాత్తుగా ఏడువు మొదలుపెట్టేవట. నిన్ను నముదాయించడం ఎవ్వరి తరమూ కాలేదట. ఏడువు ఆపలేదట. అన్నం తినలేదట...

...ఉండిపోయిన వాడిని మళ్ళీ ఎందుకు అంత ఏడ్చేవు. అగ్గిపుల్లల సరదా తీరిపోయిన వెంటనే మేం గుర్తొచ్చేం. అక్కడెంత మంది ఉన్నా నీక్కావాల్సిన వాళ్ళం మేమే కాబట్టి మేం కన్పించకపోయే సరికి ఏడ్చేవు. ఆ సమయంలో బస్సు లేక ఉదయం బస్సుకి నిన్ను తీసుకొచ్చేరు. ఆ రాత్రంతా ఏడ్చేవేమో, చెంపలు వడిపోయేవేమో, తిండి, నిద్ర కూడా లేదేమో... వది రోజులు జ్వరం వడిన వాడిలా అయిపోయేవు. నన్ను చూసి పరుగెత్తకొచ్చి బల్లిలా కరుచుకుపోయేవు. ఎంత సేవటికో కానీ మామూలు కాలేకపోయేవు...

...ముందుగా అత వడింది, వాడి ఏడువు చూసి బాధ వడిందీ నిజమే. కానీ రాత్రి నాకు నీ చిన్నవటి ఆ సంఘటన గుర్తొచ్చి ఆ బాధని తీసేసింది. ఇవ్వడు నేనేమీ బాధవడ్డం లేదు.

...మన అతలు పిల్లలకి శాపాలు కాకూడదు. అవ్వడు నువ్వు నా ఒడిలోనే అన్నీ మరచిపోయి వడుకొనే వాడివి. వాడూ వాళ్ళమ్మ ఒడిలోనే అలా ఉండగలడు. నా దగ్గరా అలా ఉండాలనుకోవడం అవివేకం అవుతుంది. చిన్నపిల్లలకు ముందుగా తల్లిదండ్రులే తనవాళ్ళు. ఎవరైనా వాళ్ళ తర్వాతే. బామ్మలూ, తాతయ్యలూ కూడా తర్వాత వాళ్ళే. మీరు కళ్ళ ముందుంటేనే వాళ్ళు మా ఒడిలో ఆడుకుంటారు. మా ఒడి వాళ్ళకు అనుభూతుల్నిస్తుంది. మీ ఉనికే వాళ్ళ మనసుకి ఆ అనుభూతుల్ని ఆహ్వానించాలన్న అభిరుచిని కలుగజేస్తుంది...

అమ్మ ఆగింది.

"పోనీ మీరు మాతో వచ్చేయగూడదా అమ్మా."

"మళ్ళీ మొదటికే వచ్చేవా. నిర్ణయాలు నిముష నిముషానికీ మార్చుకొనే వాళ్ళు ముందడుగు వేయలేరు. మీరు వెళ్ళండి. మీరు ఉండలేకపోయినా, మేం ఉండలేకపోయినా నువ్వు చెప్పినట్టే చేద్దాం." అని అమ్మ లేచింది. అమ్మ వెనుకే నేను క్రిందికి దిగేస్తు.

23 సంవత్సరాలు కొలరాడో స్ప్రింగ్స్‌లో

1972లో విశాఖకి వీడ్కోలు పలికి వర్జీనియాకి స్వాగతం పలికాం,
1974లో కొలరాడో స్ప్రింగ్స్‌లో ఒకే తెలుగువారమై అజ్ఞాతవాసం మొదలు పెట్టాం,
యవ్వనపు ఊహలతో, భావిజీవితంపై కలలు కంటూ సంసార బాధ్యతోబాటు,
కొత్త ప్రదేశానికి, కొత్త సంస్కృతికి ఉత్సాహంతో అలవాటు పడ్డాం.
బీచి రోడ్డు వదలి, కొండదార్లు పట్టాం,
నీటిగాలి ఈతల్లో తేలి, ఎడారిగాలి దుమారంలో ఎగిరేం,
యారాడ కొండ దిగి, పైక్స్ పీక్ (రాకీ) కొండలు ఎక్కేం,
బంధువులను, స్వంత ఊరును వదలి, ఉన్న ఊరిని స్వంతం చేసుకుని, స్నేహితులని సంపాదించేం,
ఒక గది, రెండు గదుల అపార్ట్‌మెంట్‌లు మార్చి
మెదటి సంతానంతోబాటు, మొదటి ఇంటివాళ్ళం అయ్యాం,
ఆటోలు, స్కూటర్లు మర్చిపోయి, ఒకటి, రెండు కార్లు నడపడం నేర్చుకున్నాం,
ఉద్యోగంలో మరో మెట్టు ఎక్కి, మరో సంతానంతోబాటు పెద్ద ఇంటికి మారాం.
హోటల్లో ఇడ్లీలు, దోసెలు రుచులు మర్చిపోయి, 'పీజాహట్' వారి పీజాల రుచుల్ని ఇంటికి తెప్పించుకున్నాం,
శనివారం ఉపవాసాలకి ఉద్వాసన చెప్పి, శనివారం విందులు జీర్ణించుకున్నాం,
కేష్ బార్డెన్‌లు మానేసి, ప్లాస్టిక్ కార్డు ట్రేన్స్‌ఏక్షన్స్‌కి మరిగాం,
ఇటు చీరల అందాలు ఆనందిస్తూ, అటు ఉద్యోగరీత్యా డ్రెస్సులు, జీన్స్ అలంకారాలు అలవాటు చేసుకున్నాం.
ట్రాన్సిస్టర్లు మార్చి, టేప్‌రికార్డరు రీళ్ళు తిప్పి, క్యాసెట్ సంగీతం విన్నాం,
ఆపరేటర్లకి పని తగ్గించి, డైరెక్ట్ ఫోనుతో ఇండియాలో బంధువులకి దగ్గిర అయ్యాం,
జ్యోతి, భారతి మాసపత్రికల వెలుగుల ఆర్పేసి, తెలుగు జ్యోతి వెలిగించేం,
తెలుగు పండగలని జ్ఞాపకాల్లో పెట్టి, తెలుగు ప్రోగ్రాంతో పండగలు జరుపుకున్నాం.


కాని, గత కొద్ది సంవత్సరాల్లో...
తానా పత్రికల ద్వారా, తానా, ఆటా సభల ద్వారా తెలుగు తనాన్ని నెమరు వేసుకుంటున్నాం,
పాత సినీమాలు విడియోల్లో చూస్తూ, కొత్త తారల్ని థియేటర్లలో చూస్తూ ఆనందిస్తున్నాం,
దోసెలు, ఇడ్లీలు ఇంట్లో తింటూ, పకోడీలు, నాన్‌లు కొత్తగా వచ్చిన దేశీహోటల్లో మరిగాం,
కేసెట్‌లు మార్చి, సిడీలు, సిడిరామ్‌ల్లో మ్యూజిక్ వింటున్నాం,
ఫేక్స్ మెషిన్లు, ఇ-మెయిల్ ద్వారా బంధువులకి, స్నేహితులకి మరింత దగ్గిర అయ్యాం
ఇండియా ఎబ్రాడ్‌తో బాటు, వెబ్ పేజీలలో డెక్కన్ క్రానికల్, ఆంధ్రభూమితో బాటు క్రికెట్ వార్తలు చదువుతున్నాం,
'ఇల్లు కట్టి చూడు...' అన్న సామెత యధార్థం గ్రహిద్దామని స్వంతిల్లుకున్నాం,
మనం పెద్దవాళ్ళం అయ్యాం, మన తరం అయిపోతున్నది అనుకుని,
పిల్లల ఉద్దేశాలకి, ఆశయాలకి ప్రాముఖ్యత ఇస్తున్నాం,
మనం నేర్చిన, ఇంగితాన్ని, జ్ఞానాన్ని పిల్లలు ఆచరణలో పెట్టడం చూసిందిస్తున్నాం,
అజ్ఞాతవాసం మర్చిపోయి, పాత స్నేహితులతో బాటు కొత్తగా వచ్చిన యువతీ, యువకులను, కొత్త జంటలను చూస్తూ పాత రోజులను జ్ఞాపకాలు చేసుకుంటున్నాం,
రిటైర్‌మెంట్ జీవితం గురించి కలలు కంటున్నాం.

-శైలజ సోమయాజుల, **Colorado Springs, CO**

WORLD CLASS TRAVEL

A Full Service Travel Agency

IATA ARC CLIA



Domestic & International Air Tickets

Amtrak Tickets & Vacations

Hotel & Car Reservations




Golf Vacations

Vacation Packages Domestic & World Wide

Dream Cruises To Fit Every Budget

Ski Packages



Visa Services & Passport Photographs On Premises

Special Group Rates

Incredible Spring Break Packages

For Your Convenience We Are Open

Monday Through Friday 9AM – 6PM	Thursday 9AM-- 8PM Saturday 10AM – 5PM

1329 Prince Rodgers Avenue
(across Bridgewater Commons)
Bridgewater
New Jersey 08807

Phone: (908) 722 8300 Fax: (908) 722 1990

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

THE FIRST TELUGU LITERARY SYMPOSIUM OF AMERICA

Vanguri Foundation of America is pleased to announce that the First Telugu Literary Symposium of America held in Atlanta on May 23-24, 1998 was a remarkable success. It is attended by several Telugu writers and literary enthusiasts from all parts of USA and distinguished guests of honor from India. This historic symposium is hosted by Telugu Association of Metro Atlanta (TAMA). The proceedings began at 9 AM on Saturday, May 23, 1998 and concluded at about 1 PM on Sunday, May 24, 1998.

Rallapalli Ramakanth, President of TAMA welcomed the attendees and Y.V. Syam Sundar, Chairperson of the symposium committee introduced the organizers. After a very brief opening remarks by Dr. Vanguri Chitten Raju, President of Vanguri Foundation of America, Inc. Dr. Pemmaraju Venugopala Rao conducted the complex proceedings for the two day symposium.

The keynote address by Dr. Velcheru Narayana Rao was very thought-provoking about the need for preserving the Telugu as a language and the contribution immigrants can make in a developing Telugu further. The Chief Guest, Sri Indraganti Srikantha Sarma, Editor, Andhra Prabha (Hyderabad) spoke on current literary trends in Telugu and emphasized that we are now enjoying a golden age of short story writing. Sri Akella Venkata Suryanarayana, well known Telugu movie writer delivered a very effective analysis of what is involved in writing for the movies. The detailed presentation of classical poetry by Dr./ Kovela Sampathkumaracharya was scholarly and original. Dr. Akkiraju Ramapathi Rao, a well known novelist under the pseudonym, "Manjusri", shoed his vas historical knowledge and personal acquaintance with authors when he spoke in depth about the Telugu novel. Dr. Tenneti Sudha Devi, within minutes of her arrival direct from India, explained the usage of Telugu idioms in various forms of Telugu literature. "Kalaprapoorna" Dr. Avasarala Anasuya Devi, the legendary singer of Telugu folk songs received a standing ovation for her presentation on humor in Telugu folk songs. Several outstanding original Telugu short stories, poetry and literary reviews are presented by Telugu writers based in North America.

Four publications of Vanguri Foundation, American Telugu Kadhanika, Volume 5, America Kavitha, Volume 1, Metamorphosis, a collection of the writings by Dr. Veluri Venkateswara Rao adn Tiruppavai were released.. Two books authored by Dr. Sonti Saradapurna and collection of English poetry by Vijay Palaparthy, an youngster of the second generation were also released.

In a creative exercise competition open to all participants in the symposium the following prizes were awarded: Vasantha Putcha for writing a sequel to a published short story, Akkaraju Rakesh Sarma and Syam Sundar Yellamraju for writing short poems.

Awards are presented to the winners in the literary competitions conducted by the Vanguri Foundation this year: K.V.S. Rama Rao, Shyam Somayajula, Sudheshna, Srinivas Phanikumar Dokka, Prabhakar Vissavajjhala adn Bhaskar Kompella are the winners. Gold medal in the name of **"Ramaraju Venkata Subba Rao"** was announced the first prize winners of the short story competion by his sons, Vamsee Ramaraju and Ramaraju Parthasarathy.

In addition to bringing many Telugu writers and literary personalities of North America to a common forum, the following major events are accomplished at the symposium. These are likely to have a significant impact on Telugu language and literature in the next century.

1. Dr. Gavarasana Satyanarayana, who conducted a detailed opinion survey on the future of Telugu language, presented a proposal to establish a Telugu chair to propagate, teach, conduct research and to modernize Telugu language. An overwhelming majority approved the proposal. An initial committee which was expanded later was formed to further promote the idea of an Endowed Telugu Chair in North America. The committee members are: Dr. Velcheru Narayana Rao (CO-Chairperson), Dr. Gavarasana Satyanarayana (CO-Chairperson), Dr. Jampala Chowdary, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Kidambi Raghunath, Dr. Vemuri Venkateswara Rao, Dr. Pemmaraju Venugopala Rao and Dr. Vanguri Chitten Raju.

2. Dr. Vemuri Venkateswara Rao organized a spirited presentation on Telugu at the human computerinterface. Technical presentations are made appropriate to a generally non-technical audience by Dr. Chodavarapu Prasad, Vadlamani Viswanath (Telugu key board character usage), Dr. K.V. Bapa Rao and Indraganti Padma (Optical character recognition) and Palana (Development of Telugu database and indexing). It is concluded that cooperative technical efforts to develop Telugu key board standardization and other computer related improvements would be continued.

3. Satyam Mandapati proposed 'Intinta Telugu Grandhalayam'. The objective is to make Telugu books available for purchase and share Telugu literature from the convenience of one's own home. this proposal was received very enthusiastically.

Proceedings of the symposium will be published at the earliest and will include the articles presented in the symposium. Fro copies of the proceedings another publications released at this First America Telugu Literary Symposium, plea contact, Vanguri Chitten Raju, Telephone: (281) 277-0445, E-mail: rvanguri@wt.net.

Tiruppavai, the story of Andaal with 32 excellent full color pictures by the legendary Bapu is a special publication and is the first of its kind to be published in North America. . It is a Telugu translation by the late Sri Lakshmana Yateendrulavaru and English adaptation by Dr. Pemmaraju Venugopala Rao. Limited number of copies of this collector's edition are available for $35 from Vanguri Foundation

ఆంధ్రుల దాతృత్వం సముద్రసమానం

గవరపాన సత్యనారాయణ

ఆనాడు గుహల్లో నివసించిన ఆదిమానవుడు ఈరోజు నాగరికుడు అయ్యాడు. అడవి జంతువులను వేటాడి ఆహారాన్ని సమకూర్చుకున్నాడు. పరస్పరం సంప్రదించుకొనుటకు ధ్వనులను, సంజ్ఞలను వాడుకొన్నాడు. నిరంతరశ్రమ (వేట) చేయకుండా, పండిన పంటను దాచుకుని, సంవత్సరం పొడుగునా అనుభవించాడు. విశ్రాంతి లభించింది. పగలు శ్రమించిన జీవులకు రాత్రి పూట వినోదం అవసరమయింది. పాటలు పాడాడు. నాట్యం చేసాడు. కుడ్యాలపై చిత్రాలను చెక్కాడు. భోజనంతో పాటు భాష అవసరమయింది. మాటలకు సంకేతాలను, లిపిని ఏర్పరచుకొన్నాడు.

కుల ప్రాతిపదికపై నడచిన ఆనాటి హిందూ సమాజంలో తల్లిదండ్రులే తమతో పాటు పనిలోనికి తీసుకుని పోయి వృత్తుల లోని రహస్యాలను పిల్లలకు నేర్పేవారు. తల్లిదండ్రులే పిల్లలకు ప్రధమ ఉపాధ్యాయులు. పాఠశాలలు, వృత్తివిద్యాలయాలు (పోలిటెక్నిక్‌లు) వెలసిన ఈ రోజుల్లో తల్లిదండ్రులు పిల్లలకు చదువు చెప్పవలసిన వలసిన అవసరం లేదు. ఆరోజుల్లో పొలంలో పనిచెయ్యాలా లేక గురువుగారి ఆశ్రమానికి పోయి చదువుకోవాలా అనే ప్రశ్న ఉత్పన్నం కాలేదు. చదువుకి పనికి పోటీ లేదు. కాని కాలం మారిపోయింది.

భాషప్రకటనకు భాష అవసరం. అది ఏ భాష అయినా కావచ్చును. అంతరాష్ట్రీయ వ్యాపారానికి ఆంగ్లభాష, ఐక్య రాజ్యసమితి కార్యనిర్వహణకు అయిదు భాషలు అవసరం. వలససామ్రాజ్య విస్తరణలో పాశ్చాత్యదేశాల భాషలను పరాధీన ప్రజలు నేర్చుకోక తప్పలేదు. అయితే దాసీజనాల భాషలను రాజులు నేర్చుకోవలసిన అవసరం లేదు. రాజులు (పరిపాలించే వారు) మాట్లాడే భాషయే రాజభాష అవుతుంది కాని, అధిక సంఖ్యాకులైన నేటివ్‌ల భాష రాజభాష కాజాలదు. ముస్లిం చక్రవర్తుల పాలనలో ఉర్దూ, పాశ్చాత్యులు పాలకులు గా వచ్చిన తరువాత, పోర్చుగీసు, ఇంగ్లీషు, ఫ్రెంచి ఆయా ప్రాంతాలలో రాజభాషలుగా వెలిగాయి. ప్రజల (దాసుల) భాషకు గౌరవంగాని హోదాగాని లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చినా విదేశీపాలకుల ఆలోచనా పద్ధతులు మన మనసుల్లో స్థిరనివాసం ఏర్పరచుకున్నాయి. ఆంగ్లభాష మీద మనం పెంచుకున్న వ్యామోహానికి, ఈ రోజు "తెలుగు నేర్చుకుంటే ఏమిటి లాభం" అనే ప్రశ్న ఉత్పన్నం కావటానికి కారణం భావదాస్యమే.

ఆదిమానవుడు ఆహారం కోసం సంకేతాలను వాడితే, ఆధునికి మానవుడు ధనసంపాదన కోసం భాషను వాడుకుంటున్నాడు. మా పల్లెటూరి ఫిలాసఫరు గోనెల సూర్యారావు "ధనం అంటే ఆహారం" అని చేప్పేవారు. ఆదిమానవుడు ఆహారం కోసం శ్రమిస్తే, ఆధునిక మానవుడు ధనం కోసం పరిశ్రమిస్తున్నాడు. సి-ప్లస్, జావా, హెచ్.టి.యమ్.ఎల్. భాషలను నేర్చుకుంటే గంటకు యాభై డాలర్లకు మించి కూలి లభిస్తే, తెలుగు నేర్చుకుంటే గంటకు ఎన్ని డాలర్లు యిస్తారు?

"మేన్ డస్ నాట్ లివ్ బై బ్రెడ్ ఎలోన్" అని కదా నానుడి. శారీరక అవసరాలు తీరిన తరువాత మనసును రంజింప చేయుటకు సాహిత్యం, సంగీతం, నృత్యం కావాలి. భాష వీటికి ఆధారభూతం. తెలుగుభాషలో మంచి సాహిత్యం, చెవికి ఇంపైన సంగీతం, నేత్రానందం కలిగించే కూచిపూడి నృత్యాలు ఉన్నాయి. సి-ప్లస్, జావా, హెచ్.టి.యమ్.ఎల్. భాషలు జేబును నింపుతాయిగాని, మనసును రంజింప చేయగలవా?

ఏడున్నరకోట్ల ఆంధ్రులకు, వేలకొలది ప్రవాసాంధ్రులకు ప్రాణవాయువు తెలుగు భాష. సాహితీ, సంగీత, నృత్య సంపదలతో తులతూగుతున్న భాష తెలుగుభాష. అమెరికాలోని ప్రవాసాంధ్రుల ప్రతిపత్తికి, ఉనికికి, పిల్లల ప్రగతికి తెలుగు అవసరం. అందువల్లన తెలుగు భాషకి పీఠం అవసరం. తెలుగు భాషా పీఠస్థాపనకు మిలియన్ డాలర్లు కావాలి. అమెరికా తెలుగువారి ప్రయారిటీలలో "తెలుగుభాషా పీఠ స్థాపన" అన్నది ముఖ్యాంశం కాదా? "మిలియన్ డాలర్లు అంటే నాలుగు కోట్ల రూపాయలతో తెలుగుభాషాపీఠస్థాపనకు బదులు ఏదైనా మంచి పని ఆంధ్రదేశంలో చేయకూడదా?" అని ప్రశ్న. అమెరికా ఆంధ్రుల ఔదార్యాన్ని, సంపదలను, దాతృత్వ భావాన్ని తక్కువగా అంచనా వేయరాదు. సముద్రం నుండి ఎవరైనా ఎన్ని కావిడలతోనైనా నీళ్లు తీసుకునిపోయినా సముద్రం ఇంకిపోదు. ఆంధ్రుల దాతృత్వం సముద్రసమానం. సంశయాత్ములుగా కాక, ధృడచిత్తులై ముందుకిపోయి ఆంధ్రులను అర్థిస్తే తెలుగు భాషాపీఠస్థాపన సులభం అవుతుంది.

(ఈ వ్యాసం వ్రాయుటకు స్ఫూర్తినిచ్చిన మిత్రులు డాక్టరు పి.రవిశర్మగారికి నా కృతజ్ఞత)

అమెరికాలో తెలుగు విద్యాపీఠం

పి.రవి శర్మ, అట్లాంటా, జార్జియా.

తెలుగు జ్యోతి సంపాదకులు మే, 1998 పత్రికలో డా. గవరసాన సత్యనారాయణ గారు చేసిన ప్రతిపాదనపై తెలుగువారి అభిప్రాయమును తెలియజేయమన్నారు. మే 23-24 వ తేదీలలో అట్లాంటా నగరములో జయప్రదముగా జరిగిన "తెలుగు సాహితీసదస్సు" సమావేశములో ఈ ప్రతిపాదన ఆమోదింపబడింది. ప్రతిపాదన సారాంశమేమిటంటే-అమెరికాలో ఒక తెలుగు విద్యాపీఠము ఏదైనా ఒక విశ్వవిద్యాలయములో ఏర్పరచాలని. డా. సత్యగారు, తెలుగుజ్యోతిలో తాను వ్రాసిన వ్యాసములో, అమెరికాలోని తెలుగువారిని, తెలుగు సంఘాలని (టానా, ఆటా లాంటివి) ఈ ప్రయత్నం సఫలమయేందుకు విరాళాలిమ్మని కోరేరు.

గత ఇరవై ఐదు సంవత్సరాలలో ప్రాంతీయ తెలుగు సమాజాలు ఎన్నో చాల పట్టణాలలో స్థాపించబడ్డాయి. జాతీయ స్థాయిలో ఇప్పుడు రెండు తెలుగు సంఘాలున్నాయి. తెలుగు సభలు కాకుండా, రాజకీయాలు కాకుండా, సంఘ సేవకై, సాహిత్య సేవకై, మానవ సేవకై, కుటుంబ సంక్షేమానికై, గత ఇరవై సంవత్సరాలలో అమెరికాలోని తెలుగు సంస్థలన్నీ కలిసి మిలియను డాలర్లు ఖర్చు పెట్టారా అని నేను ఆలోచిస్తున్నాను. అందుచేత, తెలుగు ఛెయిర్ స్థాపించాలా అని కాకుండా, నేనడిగే ప్రశ్నేమిటంటే-అమెరికాలో ఉన్న తెలుగువారి సంక్షేమానికి అవసరమయిన విషయాలన్నీ తీసుకుని ప్రయారిటీస్ చూసుకుంటే-తెలుగు విద్యాపీఠం ముఖ్యమయిన అంశం అవుతుందా?

తెలుగు వారి కుటుంబాలలో (అందరు భారతీయులలాగా, అందరు మధ్య తరగతి వారిలాగే) కలతలు, కల్లోలాలు ఎక్కువవుతున్నాయి. స్త్రీలు, పిల్లలు నలిగిపోతున్నారు. బతుకు తెరువు వత్తిడి వలన, సాంస్కృతిక ఘర్షణ వలన కుటుంబాలలో మనోవ్యథలు ఎక్కువవుతున్నాయి. అటువంటి వారి సహాయార్థం తెలుగు సంఘాలద్వారా 'కుటుంబ సంక్షేమ నిధి' ని ప్రారంభించవచ్చు.

పాఠశాలల తరువాత కళాశాలలకి, విశ్వవిద్యాలయాలకి పిల్లలను పంపించాలంటే ఆర్థికస్థోమత చాలక సతమతమవుతున్న కుటుంబాలు చాల ఉన్నాయి. పిల్లలకు స్కాలర్‌షిప్పుల కోసం ఒక నిధి ఏర్పాటు చేయవచ్చు. నా ఉద్దేశములో తెలుగు సంస్థలద్వారా మనము కూడబెడుతున్న కొంచెము డబ్బు ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలకు కాకుండా, విశ్వవిద్యాలయాలలో తెలుగుపీఠం స్థాపించటం కోసం వెచ్చిస్తే "మింగడానికి మెతుకులేదు, మీసాలకు సంపెంగనూనె" లా ఉంటుందనిపిస్తోంది.

ఇంకొక మాట- మిలియను డాలర్లకు మనము తెలుగు దేశములో ఏమయినా చేయగలమా? మిలియను డాలర్లంటే-నాలుగు కోట్ల రూపాయలు. కేవలము ఆ పైకముపై వచ్చే వడ్డీ తీసుకున్నా సరే-ఎన్నో గ్రామాలలో వయోజనులకు, చదువుకునే అవకాశములేని చిన్న పిల్లలకు కనీసము ఐదవ తరగతిదాకా (ప్రాథమిక విద్యాభ్యాసము) చదువు చెప్పించవచ్చు. ఇటువంటి కార్యక్రమము ప్రభుత్వముద్వారా కాకుండా సేవాసంస్థలద్వారా నెరవేర్చవచ్చు.

తెలుగు భాషకు ప్రాముఖ్యత పోవడానికి కారణం వేలూరి వేంకటేశ్వర రావు గారు చెప్పినట్లు, తెలుగంటే చదువుకున్న వారికున్న చిన్న చూపువలన. ఇది తెలుగు దేశంలో ఉంది. అటువంటి తెలుగువారే అమెరికాలో ఉన్నవారు కూడ. తెలుగు విద్యాపీఠం ఒకటి అమెరికాలో స్థాపించినా వీరెవరికీ తెలుగు నేర్చుకుందామనే కోరిక కలుగదు. వారికే లేనపుడు పెరుగుతున్న తరువాతి తరపు పిల్లలకెలా ఉంటుంది ఈ భాషపై అభిమానం? సత్య గారు "దేశభాషలందు తెలుగు లెస్" కాకుండా ఉండాలంటే మనము ఈ తెలుగు ఛెయిర్ స్థాపించాలన్నారు. నా ఉద్దేశంలో అది వృథాశ్రమ అని.

అయితే అమెరికాలో తెలుగుపీఠం స్థాపించకూడదా? స్థాపించవచ్చును. కాని మధ్య తరగతి కుటుంబీకుల దగ్గరనుండి, ప్రాంతీయ తెలుగు సంస్థల వద్దనుండి నూరూ-యాభై పోగుచేసి ఏ యూనివర్సిటీకో ఇవ్వవద్దని. అమెరికా అంతా వెదికితే వెయ్యి, రెండువేలమంది డాలరు కోటీశ్వరులు ఉన్నారు. వాళ్ళలో ఎవరయినా తెలుగు ఛెయిర్ ని ఎన్‌డో చేస్తారేమో కనుక్కోండి. టెడ్ టర్నర్ గారు యు.ఎన్.ఒ. కి బిలియన్ డాలర్లు ఇచ్చినట్లుగా ఏ కుబేరరావుగారో ఒక మిలియను పారేస్తే, తప్పకుండా మీకు నచ్చిన ఏ విశ్వవిద్యాలయానికో ఆ డబ్బు ఇచ్చి మేము అమెరికాలో తెలుగుభాష గొప్పతనానికి నాంది ప్రస్థానము పలికించామని గర్వపడండి, ఆనందపడండి. నా డాలరు మటుకు నేను ఏదైనా సంఘ సంక్షేమ కార్యక్రమానికో, తెలుగుదేశంలో చదువులకో ఇస్తాను..... ✤✤

హృదయంలో

హృదయంలో నిదురించే ప్రియతమా
మేలుకో...మేలుకో...మేలుకో....
మేలుకొని ఏలుకో నీ యథేచ్ఛగా .... ||హృదయంలో||

క్షణము నీవు కనుమూస్తే తత్
క్షణమే అదను చూచి
పరులార్వురు నన్నుబట్టి
మోహంలో పడద్రోతురు ... నా... ||హృదయంలో||

వారిని వారించలేను
నమ్మి నినెవరించినాను
కామాదుల బారినుండి
కాపాడగలే వేగమె ... ||హృదయంలో||

నీ పైనే నాధ్యాస
నీపైనే నా ఆశ
నీ కొరకే నా పరువం
నీ కొరకే నా సర్వం ||హృదయంలో||

నీ మీదే నా మనసు
తెలుసు నీకు నా మనసు
మాటలు వేయేటికి?
నా స్వామివి ముమ్మాటికి ||హృదయంలో||

కపటనిద్ర మాని నీ
కౌగిట నను చేర్చుకోర
క్షణమైనా నీ కౌగిలి
కలకాలం సుఖమురా ||హృదయంలో||

మంత్రవాది శ్రీ రామమూర్తి
Edison, NJ

VENKAIAH DAMA MS. CLU. ChFC

INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE (**HINDU TEMPLE BLOCK**) FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



500,000 Level Premium Term Insurance

	10 yr. Level		20 yr. Level	
	Male	**Female**	**Male**	**Female**
20	339	264	374	299
30	349	269	399	319
40	574	499	744	649
50	1064	839	1429	1164

Low Premium Permanent Insurance

200,000 Insurance

	Yrly. Prem.		**Yrs. Payable**				**Cash Value**	
					20 yrs.		**Age 65**	
	Male-Female		**Male-Female**		**Male-Female**		**Male-Female**	
20	1656	1410	13	12	40880	34460	277000	245700
30	2218	1870	12	12	58550	49290	180600	150690
40	3282	2684	10	11	71370	62800	101900	89750
50	4848	3798	10	11	96340	85270	*96340	*85270

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

Northwestern Mutual Life®

The Quiet Company

హైదరాబాదు లేఖ - జూన్ 1998

భారతదేశం అణ్వస్త్రపరీక్షలు నిర్వహించడంతో తన శక్తిని స్పష్టంగా చాటిచెప్పినట్టయింది. దీనివల్ల బిల్ క్లింటన్ భారత పర్యటన ప్రశ్నార్థకమయింది. జన్మభూమి ఆరవ విడత కార్యక్రమం విజయవంతమైంది. రాష్ట్రకాంగ్రెస్‌నేతగా శామ్యూల్ రాజశేఖరరెడ్డిని సోనియాగాంధీ ఎన్నికచేశారు. జి.జె.పి. అధినేతగా సి.హెచ్. విద్యాసాగరరావు నియమింపబడ్డారు.

భక్తులు ఎండవేడినికూడా లెక్కచేయకుండా శంకరజయంతి, బసవేశ్వరజయంతి ఉత్సవాలు పరంపరాగీత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కుంభమేళాలో కోటిమంది హరిద్వార్‌లో పుణ్యస్నానాలు చేశారు. వైశాఖమాసంలో ఎండల తీవ్రత పెరిగింది. కారణం సిమెంటుకట్టడాలు ఒక వైపు, చెట్లు, అడవులు నిర్మూలించడం మరోకవైపు - జనాభా పెరుగుదల అన్నింటి మూలకారణం. మామిడికాపు తగ్గడంవల్ల ఆవకాయలు తెలుగుయింట్లో ఘుమఘుమలాడటం భారీయెత్తునలేదు.

ఒక్క తెలుగు చిత్రంకూడా జాతీయఅవార్డులు గెలుచుకోకపోవడం సిగ్గుచేటైన విషయం. అట్లాంటాలోని తెలుగుకథాసమ్మేళనానికి హైదరాబాదునుండి కోవెల సంపత్కుమారాచార్య, ఇంద్రగంటి శ్రీ కాంతశర్మ, అక్కిరాజు రమాపతిరావు, తెన్నేటి సుధాదేవి, ఆకెళ్ళ సత్యనారాయణ గారలు పాల్గొన్నారు. శివగీత, షోడశసంస్కారములు, సినారె ఛలోక్తులు (వంశీవారి ఆధ్వర్యం), నేతాజీ పద్యకావ్యం (ఉండేలు మాలకొండారెడ్డి రచన), ఇటీవల ఆవిష్కరింపబడ్డాయి. లోగడ సరస్వతి చిత్రాన్ని నగ్నంగా చిత్రించిన హుస్సేన్ అన్న అంతర్జాతీయ చిత్రకారుడు మొన్న సీతచిత్రాన్నికూడా నగ్నంగా చిత్రించి సంచలనం సృష్టించాడు. ఆయనపై శివసైనికులు భజరంగ్‌దళ్ కార్యకర్తలు బొంబాయిలో ప్రతిఘటన సాగించారు.

సుప్రసిద్ధ స్వాతంత్ర్యసమరయోధుడు మాదల వీరభద్రరావు, సహస్రచంద్రోదయ దర్శనకార్యక్రమం సాధనసాహితీ స్రవంతివారు ఘనంగా నిర్వహించారు. యువకళావాహినివారు 'నేతాజీ' నాటకం వారంరోజులు నిర్వహించడం ఆనందదాయకం. వై.కె. నాగేశ్వరరావు నేతాజీపాత్రను పోషించారు. తెలుగుజ్యోతి ఏప్రిల్ సంచికలో రాధికగారు తిరుపతిలడ్డూ పై ఒక లేఖవ్రాశారు. నేటి తిరుపతి పూర్వపు తిరుపతికాదు. అదొక లడ్డూ వ్యాపారకేంద్రం. రాధికగారికి వారిమిత్రులు ఇచ్చిన పుస్తకం 'శ్రీ పదార్చన' రచించిన నేను ఉచితంగా అన్నమాచార్యుల ట్రస్టువారికి ముద్రణహక్కులు యిచ్చాను!

ప్రముఖ హిందీ సంగీతవిద్వాంసుడు తలక్ మహమూద్, గుంటూరు రాజకీయనాయకుడు జూపూడి యజ్ఞనారాయణ, ప్రముఖ గుంటూరు పబ్లిషర్ పద్మనాభుని రామారావు, ప్రముఖ నవలా రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి, తబలా విద్వాంసుడు నారాయణరావుగారలు పోయారు. దాదాపు నాలుగు దశాబ్దాలు తెలుగు చిత్రరంగంలో విలన్ వేషాలు పోషించిన రాజనాల తన డెబ్భైసంవత్సరాల వయస్సులో మద్రాసులో కన్నుమూశారు.

యధావిధిగా ఈసారికూడా బర్మింగ్‌హాంలో శ్రీ రామనవమి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇక్కడినుండి పండితులు, హరికథకులు వెళ్ళారు. అమెరికాలో కూడా ఈ సంప్రదాయం ఏర్పడటం సముచితంగా ఉంటుంది. వివరాలు మళ్ళీ వ్రాస్తాను. అందాకా సెలవు. ప్రేమతో మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ. పి.హెచ్.డి - 2-2-647/132 ,సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు 500 013, ఆంధ్రప్రదేశ్, ఇండియా... ఫోను:. 761 4668.

హైదరాబాదు లేఖ – జూలై 1998

ఆషాఢ(గురు)పూర్ణిమ శుభాకాంక్షలు. వ్యాసపూజలు, చాతుర్మాస్యదీక్షలు మొదలైనాయి. ఈసారి ఎండలు మరీ తీవ్రంగా ఉన్నాయి. 49 డిగ్రీల సెల్షస్ రికార్డు అయింది. వడదెబ్బకు పదిహేనువందలమంది మృతులయ్యారు. గుజరాత్ వరదలలో మరో వెయ్యిమంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణాలో నక్సలైట్లు సాగించే హింసకు పదిమంది పోలీసుబలగంవారు మందుపాతరల ప్రేల్చివేతలో చనిపోయారు. భారత్ అణుబాంబును పేల్చడం ద్వారా సైనికులలోనూ, దేశప్రజలలోనూ ఒక ఆత్మవిశ్వాసాన్ని సృష్టించింది. ఉప ఎన్నికలలో చంద్రబాబు విజయం సాధించడం ద్వారా కాంగ్రెసుపార్టీ మనోబలాన్ని దెబ్బతీశాడు. ప్రముఖరచయిత ఆరుద్ర కన్నుమూశారు. హిందీ మ్యూజిక్‌డైరెక్టరు లక్ష్మీకాంత్, కన్నడనటి నివేదిత, ప్రసిద్ధరాజకీయనాయకుడు పి.బాబుల్‌రెడ్డి పోయారు. రూపాయవిలువ దారుణంగా పడిపోయింది. డాలరు ఖరీదు 42.25! బి.జె.పి. క్రొత్తబడ్జెట్‌లో ఎన్.ఆర్.ఐ.లకు పెట్టుబడులకై చాలా సౌకర్యాలను కల్పించింది. ద్వంద్వసభ్యత్వంకూడా లభించే అవకాశం ఉంది. హైదరాబాదునుండి పుట్టపర్తి, బెంగుళూరులకు స్లీపర్ బస్సులు క్రొత్తగా ప్రవేశపెట్టినారు. చార్జీలు బాగా ఎక్కువే!!

వేదములు ఉపనిషత్తులు, ప్రాచీనసాహిత్యం ముఖ్యంగా సౌందర్యలహరి, లలితాసహస్రనామముల ప్రచారాన్ని ఉద్దేశించి "నిగమసభ ఇంటర్నేషనల్" అనే ఒక సంస్థను నేను సంస్థాపక అధ్యక్షునిగా స్థాపించాను.దాని పక్షాన తిరుమల తిరుపతి దేవస్థానంవారి ప్రోత్సాహంతో "లలితాపరమేశ్వరీ జ్ఞానయజ్ఞం" ఐదురాత్రులు జరిగింది. ఇటీవల హైదరాబాదులోను, ఇతరప్రాంతాలలోను ఎక్కువ షిర్డీ సాయిబాబా దేవాలయాలు వెలుస్తున్నాయి. తిరుపతి గోవిందరాజస్వామి, విజయవాడ కనకదుర్గ, అరసవెల్లి సూర్యదేవాలయాలలో దొంగతనాలు జరగడం దురదృష్టకరం.

ఇటీవల హైదరాబాదు కళారంగంలో జరిగిన పరిణామం ఏమిటంటే హరిశ్చంద్ర, నర్తనశాల, రాయబారంవంటి పౌరాణిక నాటకాలు భువనవిజయంవంటి సారస్వత నాటకాలు, నేతాజీవంటి చారిత్రక నాటకాలు విస్తృతంగా ప్రదర్శింపబడటమేగాక, సప్తాహాలు నిర్వహింపబడటం. జూన్ తెలుగుజ్యోతిలో శ్రీమతి జననీకృష్ణ ద్విరుక్త "ప"కారంతో వ్రాసిన పలుకు అనుప్రాసరూప్యంగా బాగుంది. ఇటీవల పట్టమ్మాళ్ సంగీతకచ్చేరీ జంటనగరవాసులను అలరించింది.

ఆటా డెట్రాయిట్ సభలకు కొన్ని సాంస్కృతిక బృందాలు చెన్నై, హైదరాబాదులనుండి తరలివెళ్ళినాయి. హైదరాబాదులో పాలంకి సత్య రచించిన యుగాది చారిత్రక నవల ఆవిష్కరింపబడింది. భారతావతరణకాలానికి సంబంధించిన కథను ఇందులో రసవత్తరంగా చిత్రించారు. యువకళావాహిని వారు కార్యక్రమం నిర్వహించారు. చారిత్రకనవల శతాబ్ది ఉత్సవాల కానుక యిది.

చార్ సౌ షహర్ హమారా అని గర్వంగా చెప్పుకునే రాజధానిలో మంచినీళ్ళు బిందెలలో కొనుక్కోవలసిన అవసరం ఏర్పడింది. విశ్వనాథసత్యనారాయణగారి వంశస్థులు లండన్‌వాసి అయిన శ్రీకృష్ణదేవరాయలు హైదరాబాదులో కన్నుమూశారు. సువాసన బాసుమతి బియ్యంపై పేటెంటు ప్రకటించడంపై వ్యవసాయశాఖమంత్రి బర్నాలా నిరసన వ్యక్తం చేశారు. మాల మాదిగ రిజర్వేషన్లమధ్య పోరాటం విస్తృతమయింది. ఇవీ ఇప్పటి విశేషాలు. తిరిగి వచ్చేనెల కలుసుకుందాం... మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647-132, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు - 500 013, ఆం.ప్ర. ఫోను ... 040 761 4668.

సూచన – ఆంధ్రప్రదేశ్ రాజధాని నుండి నేను పంపుతున్న లేఖకు అభినందనలు అందుతున్నాయి. తెలుగుజ్యోతిలో క్రమం తప్పకుండా వస్తున్న ఈ హైదరాబాదులేఖలో దేశవార్తలు, మన రాష్ట్రవార్తలు, రాజధానివార్తలు ఇస్తున్నాను. కొన్ని ప్రధానవార్తల పై వ్యాఖ్యలు ఇ స్తే బాగుంటుందంటున్నారు. మీరేమంటారు? ప్రతినెలా 20వతేదీ పోస్టుచేసిన వార్తలు మీకు చేరేసరికి మూడువారాలు ఆలస్యం అవుతుంది. తెలుగుజ్యోతి పై అభిమానంతో ఒక సారస్వతవ్రతంగా, ప్రేమతో, ప్రతిఫలా పేక్షలేకుండా చేస్తున్న సాహిత్య సేవ యిది. అమెరికా తెలుగువారు ఆభిమానిస్తున్నందుకు, సంపాదకులు కి.ర. తోడ్పడుతున్నందుకు కృతజ్ఞుణ్ణి... శివప్రసాద్.

మెఱుపులు : అదపు, మలపు

– వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ.

స్ప్రింగ్‌ఫీల్డు (Springfield) ను వసంతవనంగానో, ఉప్పొంగే పంటపొలంగానో తర్జుమా చేయవచ్చు. కాని ఆ వనం ఈ (1998) మే 21న నెత్తురుమయం అయింది, అదీ చదువుల సరస్వతికి నిలయమైన పాఠశాలలో. ఒక పదిహేను ఏళ్ళ పిల్లవాడు తన తలితండ్రులను ఇంటిలో తుపాకితో పేల్చి చంపి, ఆవేశంతో స్కూలుకు పరుగెత్తి అక్కడ భోజనశాలలో అమాయకంగా అన్నంతింటున్న సహాధ్యాయుల మీద తుపాకి పేల్చి, ఇద్దరిని చంపి 22 మందికి గాయాలు చేకూర్చాడు. కొందఱు బలవంతులైన విద్యార్థులు–తాము గాయాలు పొందినా–అతనిని లొంగదీశారు కాని, ఆ ఉదయం ఇంకా మహా మృత్యుతాండవం జరిగి ఉండేది, ఆరెగన్ రాష్ట్రంలో.

ఇది హఠాత్తుగా ఎక్కడో ఒక చోట జరిగిన ఏకైక సంఘటన కాదు. ఇంతకు ముందు అలాంటి దౌర్జన్యాలు, తుపాకి కాల్పులు జరుగుతూనే వచ్చాయి. మిసిసిపీ లోని పెర్ల్ అన్నచోట–చూడండి–ఆ శబ్దాలంకారం, పెరల్ అనగా ముత్యంగదా – క్రిందటి (1998) అక్టోబరులో ఒక పదహారు ఏళ్ళ బాలుడు తన తల్లిని పొడిచి చంపి, తరువాత తన ప్రేయసిని (గర్ల్‌ఫ్రెండ్), మఱొక పిల్లను స్కూలులో పేల్చి చంపాడు; ఇంకొక ఏడుగురు విద్యార్థులు గాయపడ్డారు.

ఆపైని వెస్టు పడూకా అన్నచోట ఒక పదునాలుగేళ్ళ పిల్లవాడు, భగవంతుని గూర్చి ప్రార్థిస్తున్న ముగ్గురు బాలికలను తుపాకి గుండుతో సరాసరి భగవంతుని దగ్గఱకు చేర్చాడు, ఇంకొక అయిదుగురు గాయాలపాలయినారు.

మఱొక విషాద–ఉదంతం. 1998 మార్చిలో, జోన్సుబరో స్కూలులో ఒక పదకొండు ఏళ్ళ కుఱ్ఱవాడు – గమనించండి, పైకన్న ఎంత తక్కువ వయస్సువాడో – తుపాకితో ఱుడిపించి పిల్లలను బైటకు రప్పించి, తన స్నేహితుడొకడితో కలిసి–వాడికి 13 ఏళ్ళు–నలుగురు బాలికలను, ఒక ఉపాధ్యాయుని చంపాడు; మఱొక తొమ్మిది మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు గాయాలకు గురి అయినారు. స్ప్రింగ్‌ఫీల్డు అనంతరం కూడ అలాంటి కథలు జరుగబోతున్నాయి. డెలవేర్ లోని వయొమింగ్ లో ఇద్దరు 14 ఏళ్ళ పిల్లలు ఒక తుపాకీ పట్టుకొని 30 మంది చిన్న పిల్లలను "మిమ్మందరిని చంపుతాం, మీ తల్లితండ్రులను కూడ" అని రెచ్చారట. న్యూజెర్సి పార్సిపనీలో 13 ఏళ్ళ పిల్లవాడొకడు 20 మంది తోడి విద్యార్థులను, కొందఱు ఉపాధ్యాయులను తాను "చంపే" పట్టికలో ఉన్నట్లు ప్రకటించాడు. అతని యింటిలో రెండు తుపాకులున్నాయి. ఇలాగే ప్రతినిత్యం ఘోరాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

గగుర్పాటు కలిగించే ఈ భయంకర సంఘటనలను ఇంకా ఎన్నింటినో పేర్కొనవచ్చు, కాని వాటి ఆంతర్యం విశ్లేషణాత్మకంగా గమనించుదాం. "గురుబ్రహ్మో, గురుర్విష్ణు:" అన్న సూక్తికి విరుద్ధంగా, బాల భస్మాసురావతారాలుగా ఎగిరి పడుతున్న యీ బాలుల చర్యలకు గల కారణాలను పరిశీలించుదాం. ప్రతి సంఘంలోను కొందఱు దొంగలు, కొందఱు హంతకులు ఉంటూనే ఉంటారు, అన్న మాటతో ఈ సంఘటన క్రమాన్ని కొట్టివేయలేము, తేలిక చేయరాదు. ఎన్నో మిగత దేశాలలో– అభివృద్ధి చెందిన వాటిలోను, అభివృద్ధి చెందుతున్న వాటిలోను– ఇలాంటి ఘాతుక విద్యార్థి చర్యలు మనకు కనపడవే.

మొదటి హేతువు బాల బాలికలలోనే ఉంది. (ఈ వ్యాసంలో బాలుడు, విద్యార్థి వంటి పదాలు వాడినప్పుడు అవి–అసందర్భం అయితే తప్ప–బాలికకు, విద్యార్థినికి కూడ వర్తిస్తాయి.) వారిలో క్రమంగా మితిమీరుతున్న ఎన్నో దుర్గుణాలను గమనించండి. సిగరెట్లు కాల్చటం; కాన్సరుకు హేతువేసే యీ అలవాటు, వారు పెరిగిన కొలది తొలగించుకొనటం కష్టమయినది. ఇది ఎంతగా విపరీతం అవుతున్నదో, నేడు సిగరెట్టు కంపెనీలమీద ప్రభుత్వం కత్తికట్టిన కసివల్లనే విదితమవుతుంది. పిల్లలలో సిగరెట్టు అలవాటు తగ్గకపోతే కంపెనీలకు పెద్ద జులమానా వేస్తాము, అంటున్నారు. ఆ బెదరింపులో గల చట్టసంబంధమైన బాధకాలలాఉంచి, పిల్లలలో ఈ దురలవాటు ఎంత దుర్భరమని సంఘం, ప్రభుత్వం నిర్ణయించాయో మనకు తెలుస్తుంది. ఇక మత్తు పదార్థాల మాట చెప్పనక్కరనే లేదు. పదకొండు ఏళ్లకే–బేబీ సిట్టరు లేక ఒంటరిగా పదలకూడని వయస్సుకే – రతిక్రీడ, పదమూడు ఏళ్ళకే గర్భం మొదలయిన వైపరీత్యాలు వింటూనే ఉన్నాం. ఇటీవల ఒక పెద్ద వాగ్యుద్ధం, కాండోమ్ము స్కూలు పిల్లలకు ఈయాలా కూడదా, అని. ఇస్తే వారిని "సంభోగం చేసుకోండి" అని హెచ్చరించినట్లు అవుతుంది. ఈయకపోతే, వారెలాగో చేయక మానరు కాబట్టి ఎయిడ్సు, గర్భం మొదలయిన ఇబ్బందులు కలుగుతాయి. ముందు గొయ్యి వెనుక నుయ్యి అన్న సామెతకిది ఉత్తమ–ఉదాహరణ. విద్యార్థి దశలో బ్రహ్మచర్యం శుద్ధంగా అవలంబించండి అని యెవరైనా ప్రాతమనిషి సలహాయిస్తే, "అది ఎలాగో అవాస్తవికమండి" అని పిల్లలు ఎగతాళి చేస్తున్న రోజులివి, అమెరికాలో. ఈ అంశం ముగించేముందు ఒక తాత్పర్య వాక్యం. స్కూలు పిల్లల ప్రవర్తన వెనుకటి కన్న ఎంతో భిన్నంగా బాధాకరంగా ఉన్నది; అంతేకాక దానిని మళ్ళించగల ప్రభావాలు చాల బలహీనంగా ఉన్నాయి. అది ముదురు పుండు దశకు వచ్చింది; వట్టి వట్టి మాటలకు లొంగని భూతంలాగా పిల్లలను ఆవరించింది.

రెండు: పిల్లలు పిస్తోలు, తుపాకి వాడి గదాదారుణ హత్యాకాండ చేస్తున్నది, అందువలన ఆ తుపాకీ అందుబాటును గుఱించి ఏమైనా నిబంధనలు చేయవచ్చునేమో అన్న ఊహ చాలమందిలో బయలుదేరింది. పిల్లలు తమంతట తాము తుపాకీలను కొనలేరు; చట్టం అది సమ్మతించదు. మఱి వారికి ఎలా దొరుకుతున్నాయి? ప్రధానంగా వారి తలితండ్రుల నుండి. స్వరక్షణకొఱకన్న ఉద్దేశ్యంతో చాలమంది తుపాకీని ఇంట్లో ఉంచుకుంటారు. అది అజాగ్రత్తగా తమ డ్రాయరు సొరుగులోనో, పుస్తకాల వెనుకనో ఉంచితే, దుర్బుద్ధి కాని, విచిత్రమైన కుతూహలంగాని ఉన్న పిల్లవాడు అది మెల్లగా దొంగిలించి, అది ఉపయోగిస్తే ఎలా ఉంటుందో అన్న ఆసక్తితోనో, లేక తాను హేమాహేమీనని తోడివారిలో అనిపించుకోవాలన్న చెడు తలంపుతోనో, వారు కనిపెట్టేలోపలే తన హత్యాకాండకు దొరకొంటాడు. తుపాకీ వారికి అందకుండా చేయవలసిన బాధ్యత తల్లితండ్రులమీద–లేక ఇంట్లో ఉన్న మిగత తుపాకీ ఖామందుల మీద ఉంది. తమ తుపాకీలను పిల్లలు దొంగిలించి ఉపయోగిస్తే తమకు శిక్షపడుతుంది అన్న చట్టం ఉంటే, కొంతవఱకు ఈ సమస్య అరికట్టబడుతుంది; కొంతవఱకే, ఎందుకంటే వారికి తెలియకుండానో, వారు ఏ రోజో అజాగ్రత్తగా అవి ఎక్కడో పడవేసిన

వేళనో, ఆ చూపు మీద ఉన్న పిల్లవాడు అది సేకరిస్తాడు, తన వీరవిహారానికి పూనుకుంటాడు. ఈ మధ్య జరిగిన సంఘటనలలో, ముందు తలితండ్రులమీదికే

ఉరుకుతాడు, 'ఛారిటీ బిగిన్స్ ఎట్ హోం' అన్న సూక్తికి అసమంజస-ఉదాహరణంగా. (అసలు ఒక మౌలిక ప్రశ్న ఉంది: పెద్దలయినా తుపాకీలను ఇంత విరివిగా తమ యాజమాన్యంలో ఉంచుకొనటం మంచిదా, అవి ఒనగూర్చుతాయి అనుకొన్న ఆత్మరక్షణ నిజంగా తమకు అవసర సమయంలో దక్కుతుందా అన్నది దీర్ఘమైన ప్రశ్న.)

మూడు: తుపాకీ ఉపయోగించి హత్యకు కారణమైన పిల్లలను పెద్దవారిలాగానే విచారణకు లోనచేయాలి, అని ఒక వాదం ఉన్నది. దీని ఆంతర్యం ఏమంటే విచారణ ఎలా జరిపినా, జరిగిన హత్య అలాగే ఉంటుంది, చనిపోయినవారు ఎలాగో తిరిగి రారు; కాని పెద్దవారుగా విచారించబడితే మరణదండన కూడ విధించవచ్చు. ఆవిధంగా నేరభీతి ఎక్కువ అవుతుంది, అని చాలమంది విశ్వసిస్తున్నారు. అయితే, ఇది అసమంజసమని, మరణదండనమే తీసివేయాలని చాలమంది కోవిదులే అభిప్రాయపడుతున్నారు కూడ. ఎన్నో రాష్ట్రాలలో ఈ దండన ఎవరికీ ఎన్నో దశాబ్దాలుగా ఈయలేదు కూడ.

నాలుగు: ఏదో విధమైన దండన ఉంటుందని తుపాకీ పేల్చే బాలుడికి తెలియక పోదు – అందులో స్ప్రింగ్‌ఫీల్డు లోని ఎంతో తెలివిగల సాంకేతికశాస్త్ర-ఔత్సాహికి. అసలు ఈ హింసామనస్తత్వం అతనిలో ఇనుమడించటమే మనం జాగ్రత్తగా పరిశీలించ వలసిన విషయం. దీనికి ఇచ్చట విరివిగా ఉన్న మీడియాకు కొంత బాధ్యతను ఆపాదించక తప్పదు. పత్రికలు, చలనచిత్రాలు, ముఖ్యంగా టి.వి., నిరంతరం దౌర్జన్యం, హింస చేసిన వారిని గుఱించి పాట వల్లించినట్లు "కవర్" చేస్తారు. అది తమధర్మం, వార్తలను ప్రజకు అందించటం, అని ఒక సాకు. వార్త వఱకు నిజమే, కాని అది ఎలా అందిస్తున్నారు, ఎంత పదేపదే అందిస్తున్నారు, అన్నవి ముఖ్యమైన ప్రశ్నలు. మొన్నటి స్ప్రింగ్‌ఫీల్డు దారుణం జరిగినప్పుడు నేను క్యూరసావులో ఉన్నాను. నా హోటలు గదిలో ఉన్న టి.వీ. లో సి.యన్.యన్. వస్తుంది. అది తెఱవగానే, ఈ హత్యాకాండను గూర్చి వినబడింది. రెండు మూడు నిముసాలు, అయిదు, పది, అరగంట అలాగే అదేపాటగా వస్తోంది, ఇక ప్రపంచంలో మఱేమీ వార్తలు ఆరోజున లేనట్లుగా. ఈ విధమైన ప్రాచుర్యంతో – మధ్యమధ్య ఆ హంతకుడి బొమ్మను చూపటంతో, "అతడు నిజానికి చాల మంచివాడు" అంటూ వెల్లడించటంతో, అతడు "ఏదో బ్రహ్మాండమైన పని చేస్తాను" అని అంటూ ఉండేవాడు, అని అదేపనిగా చెప్పుతూ ఉండటంతో– చిన్న వయస్సువారికి పరిపరి విధాల దురాలోచనలు రేకెత్తుతాయి. ఆరోజంతా ఎన్నో ఛానెల్సులో ఇదే పఠనం, సప్తాహంలో తొలిదినంలాగా. విసుగుచెంది మఱొక ఛానెల్‌కు మార్చాను. ఒకరు పిస్తోలు ప్రేల్చ సిద్ధంగా ఉన్న బొమ్మ కన్పడింది–ఇది ఏదో షో, లేక చలనచిత్రంలోది. ఇవీ అలాగే ఉన్నాయిగదా. మీడియా కీర్తికోసం పిల్లల కుతూహలం ఎంత ఘాతుకమవుతున్నదో చూడండి. మొన్న (1998) మే 27న ఒక బాలుడు ప్రకటించాడు "మా వార్త మీడియాలో ప్రకటించకపోతే, బాంబు ప్రేలుతుంది జాగ్రత్త. మేము పేపర్‌లో పడాలి" అంటూ.

ఇలా దౌర్జన్యాలను, హత్యలను, బాంబులు చేయటం ఎందుకంత తీవ్రంగా చూపుతారు, ఏదో వార్తగా చెప్పి ఊరుకోరాదా అన్న ప్రశ్నకు, ఏ.బి.సీ. ఛానెల్ వార్తానాయకుడు సమాధానం చెప్పాడు–ఆనాటి సి.యన్.యన్. చర్చలో: "ఛానెల్సు మధ్య ఉన్న పోటీమూలంగా అలా చేయవలసి వస్తున్నది. మిగతవారు చేసి మేము చేయకపోతే మా "రేటింగ్సు" తగ్గుతాయి."

ఇది నిజమే. దీనికి అంతర్గతమైన విషయం ఏమంటే, ఈ పోటీ (కాంపిటిషన్) అన్నదానికి ఆర్థికశాస్త్రంలో ఉన్న రూఢి-అర్థంకన్న విపరీతమైన వాస్తవిక దుష్ప్రయోజనం ఉన్నది. ఒ.జె.సింప్‌సన్ ఛేజ్ గుర్తున్నవారికి తెలుస్తుంది తమకున్న సిరిసంపదను ఏరీతిగా వీరు వ్యర్థం చేస్తున్నారో. ఈ విధంగా నాబోటివారెవరో–బహుశా మీలో చాలమంది–వ్యాసాలలో వ్రాస్తే యేమవుతుంది, ఇక్కడ జీవితసరణిని మార్పు చేయగల శక్తి ఎవరికి ఉంది? వారికి కూడ లేదేమో–ఈ దశలో!

అయిదవ అంశం: ఇది ఒకవిధంగా పైన పేర్కొన్నదానికి సమీపంలో ఉంటుంది. నేను సుమారు 35 ఏళ్ళ వెనుక పిట్సుబర్గులో ఒక అమెరికన్ సహోచార్యుని అడిగాను "ఇక్కడ ఎందుకింత దౌర్జన్యం, హింసోద్రేకం వ్యక్తమవుతూ ఉంటుంది?" అని. ఆయన ఒక నిముసమాగి, చిన్నగా నవ్వి, "నీకు మాదేశ చరిత్ర సమగ్రంగా అవగాహనమయితే, ఇది తెలుస్తుంది. మేము ఒక జాతిగా, ఒక దేశంగా ఎలా రూపొందామో యోచించు. తూర్పునుండి అమెరికన్ ఇండియన్లను చంపుతూ, తరుముతూ పశ్చిమం దాకా వ్యాపించాము. వెస్టరన్ మూవీస్ చూడు ఎదుర్కొన్నవాడినల్లా తుపాకి పేల్చి చంపుతారు. ఆ తొలివాసన ఎలా పోతుందనుకున్నావు?" అన్నాడు.

ఈ వివరణ నాకొకవిధంగా కనువిప్పు కలిగించింది. ఒక మనుజునికి చిన్ననాటి పరిస్థితులెలా తన భావి ప్రవర్తనపై ప్రభావం చిత్రిస్తాయో, అలాగే ఒక దేశం విషయంలో కూడ. అయితే జ్ఞానం, విజ్ఞానం పెరిగిన కొలది ఆ మనుజునివలెనే, దేశంకూడ–అనగా ఎందఱో మనుజుల సముదాయం–తన భావిని సన్మార్గంలో, సంస్కృతీముఖంగా నడపాలి. అలా చేయగల్గినప్పుడే దాని నిజమైన ఔన్నత్యం వెల్లడి అవుతుంది; ఆర్థిక సంపద వలన కాదు. యంత్ర విజ్ఞానం, బృహత్‌పరిశోధనానైపుణ్యం, అతుల్యమైన భాగ్యసంపద గల యీ దేశం సాంస్కృతికంగా–అనగా సంఘక్షేమపరంగా–వెనుకబడ్డదని అనిపిస్తుంది. ఈ మధ్య టి.వి.చర్చలలో ఈ అంశం బైటపడుతూనే ఉన్నది కాని, అది నిశ్చయంగా తమ లోపమని గ్రహించి, తగు సంస్కరణలను చిత్తశుద్ధితో ప్రవేశపెట్టగల్గితే, ఎంతో ఫలదాయకంగా ఉంటుంది. ఈ రెండూ సమస్యాసమేతమైన విషయాలే. తమ ప్రగతిమార్గంలో ఎన్నో మార్పులు చేసికొంటే కాని సంస్కృతీపునరుజ్జీవనం లభ్యంకాదు. (ఈ బాధ ఒక్క అమెరికాకే కాదు; మఱెన్నో విధాలుగా ఇండియాకు కూడ–నా "మెఱపుల" లోని "అవరోధక శక్తులు" అన్న వ్యాసం చూడండి.) పునరుజ్జీవన ప్రయత్నం ఎంత కష్టమయినదో కొంతగా నా "కుటుంబము విలువలు" అన్న నవంబరు 1996 మెఱపులలో గమనించండి. అందులో వివరించిన ప్రస్తుత-అమెరికా–జీవన పథాలను గుఱించి తిరిగి యిక్కడ వ్రాయనక్కఱలేదు. ప్రధానంగా, చిన్నపిల్లల పెంపకంలోనైనా ఎన్నో మార్పులు చేసి, మీడియాలోని దౌర్జన్య సందేశాలనెలా అయినా అరికట్టగల్గుతే, భావి కొంత సుగమంగా సౌమ్యంగా ఉంటుంది. పిల్లలు చేసే చెడునెలా అరికట్టాలా అన్న ఆలోచనలతో పాటు – ఉదాహరణకు, స్కూళ్ళలో మెటల్ డిటెక్టర్లు ప్రవేశపెట్టటం, ఎయిర్‌పోర్టులో లాగా–పిల్లల పెరుగుదల దేశ శ్రేయస్సుకు, సంఘ సంస్కృతికి అనుగుణంగా సంస్కరించవలసి ఉంటుంది. ఇది తేలిక పని కానేకాదు, ఎందుకంటే, ముఖ్యంగా పెద్దవారు తమ దృక్పథంలోను, తమ స్వంత–ఆనంద సల్లాపవైఖరిలోను ప్రస్తుతం ఉన్న ఎన్నో ఒడుదుడుకులను ధైర్యంగా సమగ్రంగా సరిదిద్దుకోవాలి. ("కుటుంబము విలువలు" అన్న వ్యాసంలో కొన్ని వివరాలు దొరుకుతాయి.) అలా నిశ్చయంగా చేయగల్గితే, భావి అయినా నేటికి భిన్నంగా ఉండవచ్చు. అది ఎంతవఱకు సాధ్యమో చెప్పలేము. ఆ సంస్కృతీపునరుజ్జీవన రథానికి రెండు చక్రాలు: ఒకటి, పిల్లలపైన కొంత అదపు, రెండు, పెద్దల నడతలోనే కొంత మలపు. రెండు సమానాంతరంగా జరగాలి. ఇవిలేక మిగత ప్రయత్నాలన్నీ నిష్ఫలమే అవుతాయి.....

✤

ధర్మం – అధర్మం

– బేతనపల్లి బోస్, Fairlawn, NJ.

పుట్టినప్పుడు పెట్టిన పేరు అనసూయ. ఇప్పటి పేరు "రీటా అనసూయ."

సేల్ అంటే గ్రేట్ డిల్. అమ్మేవాడికి, కొన్న వాడికీ ఉండే లాభసాటి బేరం అది. అదేవిధంగా ఒక మనిషిని మతంలో చేర్చుకొంటే మతస్తుల సంఖ్య పెరగడం అనేది మతానికి లాభం. చెప్పకనే మతం పేరు చెప్పే 'రీటా' అన్న ప్రిఫిక్సు తో "రీటా అనసూయ" గా మారిన అనసూయకు–అమెరికా నుండి వచ్చిన శామ్యూల్‌తో పెళ్ళి జరగడం అనేది స్వలాభం అయింది. "పెద్ద పెద్ద పొలిటీషియన్సు నుండి, ప్రఖ్యాత సినీ ఆర్టిస్టుల దగ్గఱ నుండి, వివిధరంగాల్లో ఉన్న మేధావుల వరకూ, ఇంకా చాలమంది నమ్మేవిధంగా–అదృష్టం, దైవకృప, గ్రహబలం వల్లే తన జీవితచక్రం మారింది" అని నమ్మే మనిషి రీటా.

మతం చెప్పేది ఒకటి. మనిషికి అర్థం అయ్యేది మఱొకటి. ఆలోచనలు ఒక విధంగా ఆచరణలు మరోరకంగా మారిపోతాయి. పేరులో ఏముంది? మతంలో ఏముంది? గొప్పవాళ్ళుగా తయారు కావడమన్నది, జీవితం మనుష్యులతో ఆడుకోవడం గుఱించి, రీటా సినిమాల్లో చూస్తూనే ఉంది. కథల్లో చదువుతూనే ఉంది.

అమెరికా స్వర్గంతో సమానం అని వినడమే గాని, పెద్దగా ఊహించలేదు. ఊహించని ఊహ వాస్తవంలో నమ్మలేని నిజంగా మారడం అనసూయకు ఎంతో నచ్చింది. అమెరికా యోగం అంటే ఇదే కాబోలు అనుకొంది. పసిపాపలా నవ్వుతూ, చిన్న పాపలా గెంతుతూ తన దేవుడైన శామ్యాల్ని వెతుక్కుంటూ సాలూరు నుండి అమెరికా వచ్చింది.

ముందుగానే అన్ని విషయాలు వివరంగా వ్రాసి ఉండటంవల్ల ఏ కష్టం లేకుండానే కష్టమ్సు ముగించుకొని రీటా బయటకు వచ్చేయడం, చిన్నగా నవ్వుతూ ఎదురువచ్చిన శామ్యూల్ని చూడటం జరిగింది. ఇద్దరిమధ్యా కాలం స్తంభించింది. మాటలే కరువయ్యాయి. చూపులు, చిరునవ్వులే వారి భాష అయింది.

చేతులు కట్టుకొని మౌనంగా వీళ్ళనే చూస్తూ నిలబడి ఉన్నాడో వ్యక్తి. తేరుకొన్న శామ్ ' సారీ' అంటూ "రీటా ఈయన రాబర్టు. రాబ్ , ఈవిడ రీటా–నా వైఫ్" అంటూ పరిచయం చేశాడు. తరువాత ముగ్గురూ జె.యఫ్.కె. ఇంటర్నేషనల్ బిల్డింగ్ నుండి బయటకు నడిచారు.

బిల్డింగ్‌ని ఆనుకొని రెండు వీధులు ఉన్నాయి. వాటిని క్రాస్‌చేస్తే పార్కింగ్ లాట్‌ని చేరుకోవచ్చు. మొదటి వీధికి అవతల వైపు 'ఆగు' అన్నట్లు ఎర్రని హస్తం కన్పిస్తున్నందు వల్ల జనం రోడ్డు క్రాస్ చేయకుండా నిలబడివున్నారు. రీటా చూపు ఎర్రని హస్తం పైనే నిలిచిపోయింది. శామ్ వైపు చూస్తూ "అక్షరాల్లో వ్రాసిలేదే?" అంది సందేహంగా. "అమెరికాలో అందరికీ ఇంగ్లీషు రాకపోవడం ఒక కారణం అయితే–రెండో కారణం–ప్రపంచం నలుమూలలనుండి వచ్చే మనుష్యులందరికీ ఇంగ్లీషు రాకపోవడమే ఈ సైను లాంగ్వేజ్" నవ్వుతూ ఆమె చెయ్యి పట్టుకుని రోడ్డు క్రాస్ చేయించాడు. అప్పటికే ఎర్రని హస్తం మాయం కావడం, నడుస్తున్న మనిషి బొమ్మ రావడం జరిగాయి.

"ఏమిటి! అమెరికాలో ప్రజలకు ఇంగ్లీషు రాకపోవడం, వింతే!" అని గట్టిగానే అంది. రీటా మాటలకు శామ్, రాబర్టు నవ్వారు.

పార్కింగ్ లాట్ లో ఒక్కసారిగా అన్ని కార్లని చూడడం రీటాకు ఎంతో వింతగా తోచింది. కనుచూపుమేర కార్లు. మొత్తంగా, ఒక్కచోట అన్ని కార్లని ఎప్పుడూ చూడని రీటా "అబ్బో ఎన్ని కార్లో!" అంది ఆశ్చర్యంగా.

రీటా 'అబ్బో' అన్న మాట తీరుకి, మొఖంలో చూపించిన భావానికి రాబ్ నవ్వితే, రీటా అమాయకత్వానికి శామ్ కు చిన్నతనం అనిపించింది.

" మనం ఇప్పుడు కార్లోనే ఇంటికి వెళ్తున్నాం" అని చిన్నగా రీటాకు మాత్రం వినిపించేలా చెప్పాడు. శామ్ చిన్నగా ఎందుకు చెప్పాడో విన్పించుకునే మూడ్‌లో లేదు రీటా.

భలే! అమెరికాలో కాలు క్రిందకు కారు, చెయ్యి క్రిందికి మిషను అని వినడమే గాని, చిటికెలో అది నిజంకావడం ఎంతో త్రిల్లింగ్ గా ఉంది. విమాన ప్రయాణం, అమెరికాలో కాలుపెట్టడం, వెంటనే కారు ప్రయాణం–రీటా మనసు ఇంకా మేఘాల్లోనే ఉంది. మనిషిలో అలసట లేదు–క్రొత్త ప్రదేశం అన్న బెరుకూ లేదు.

ఫిబ్రవరి మాసం–చలిగాలి రివ్వున వీస్తూంది. అయినా రీటాను చలి బాధించినట్లు లేదు.సాయంత్రం 5:30 గంటలకే చిరుచీకట్లు కమ్ముకున్నాయి. చీకటిని ఛేదించడానికే అన్నట్లు ఎంతో కాంతివంతంగా ఉన్న వీధిలైట్లను, విశాలంగా ఉన్న రోడ్లను పరిసరాలను,మెత్తగా వెళ్తున్న కారులోనుండి హుషారుగా గమనిస్తూనే వుంది.

సహజంగా బిడియపడే శామ్ రీటా చేతిని తనచేతిలో వుంచుకొని మౌనంగా ఉండిపోయాడు. రీటా స్పర్శలో అనిర్వచనీయమైన ఆనందం పొందుతున్నాడు. స్నేహితుడి సమక్షంలో రీటాతో మాట్లాడటానికి మొహమాటపడ్డాడు. కారు వెళ్తూ ఉంది. దగ్గరవుతున్న సుందరదృశ్యాన్ని చూస్తూ నిఠారుగా అయింది రీటా.

పచ్చల్ని పొదిగినట్లుగా దండలు గ్రుచ్చి సుందరంగా ఆకాశం నుండి వ్రేలాడదీసినట్లు బారులు తీరిన లైట్లతో– ఎంతో అందంగా ఉన్న బ్రిడ్జి అది. మెలికలు తిరిగి వయ్యారంగా మరీ అందంగా కన్పిస్తూంది. 'భలేగా ఉందే' అన్న మాటలు అప్రయత్నంగా రీటా నోటినుండి వచ్చాయి.

'త్రాగ్స్ నెక్ బ్రిడ్జి' అంటూ రాబర్టు కంటిన్యూ చేస్తూ "డే లైటులో కూడ ఈ బ్రిడ్జి మీద రైడు బాగుంటుంది. చూట్టూ అట్లాంటిక్ వాటర్సు, అందంగా కన్పించే బోట్సు, నీటి తళతళలు, నీటిమీద ఎగిరే పక్షులు, దూరంగా రివర్ బాంక్స్ మీద చిన్నగా కన్పించే పెద్ద బిల్డింగ్సు, బ్రిడ్జి క్రింద బోట్సు జాయ్‌గా , ఈజీగా వెళ్ళడం–ఇంకా ఎన్నో! చూడాల్సిందే. చూసి ఆనందించాల్సిందే. సమ్మర్ టైమ్ ఈజ్ ద బెస్టు టైమ్ ఫర్ అవుట్ డోర్ లైఫ్." అంటూ ముగించాడు.

టూర్ గైడు లాగ బాగానే చెబుతున్నాడే అనుకొంది రీటా. బ్రిడ్జి పేరు గుర్తు పెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నంతలో– కారు టోల్ మిషన్ దగ్గర ఆగటం–బాస్కెట్‌లో రాబర్టు కాయిన్ వెయ్యడం–థాంక్యూ అని ప్రింట్ చేసివున్న గ్రీన్ లైట్ వెలగడం–అడ్డంగావున్న లీవరు పైకి లేవడం–కారు ముందుకు దూసుకు పోవడం–వింతగా చూస్తూనే వుంది రీటా. ఎన్నో మలుపులు తిరిగి సౌత్‌బ్రాంక్స్, న్యూయార్క్ సిటీలో ఎంటర్ అయి ఒక అపార్టుమెంటు బిల్డింగ్ ముందు ఆగింది.

రీటాను, శామ్యూల్ని డ్రాప్ చేసి "గుడ్ నైట్ అండ్ హేపీ వేలన్‌టైన్స్ నైట్" అంటూ శామ్యూల్ని చూస్తూ, కన్నుకొట్టి వెళ్ళిపోయాడు రాబర్టు.

బిల్డింగ్ ముందు నిల్చున్న రీటా కళ్ళు పెద్దవి చేసుకొని క్రింద నుండి పైకి చూస్తూ 'ఎంత పెద్దబిల్డింగో' అంది చేతులు గుండెలమీద వేసుకుంటూ. శామ్‌అదోలా నవ్వాడు.

లిఫ్టులో ఎక్కి మూడవ అంతస్తులో దిగారు. ఒక చేతిలో వోపెన్ చేసిన తలుపు పట్టుకొని రెండవ చేతితో తాళం బయటకు తీస్తూ 'రీటా మనయిల్లు. హోమ్–స్వీట్ హోమ్.' అంటూ తలుపు ప్రక్కనే ఉన్న లైట్ స్విచ్ వేశాడు. రీటా అపార్టుమెంటునే చూస్తూంది. శామ్ తలుపు దగ్గరనుండి రీటానే చూస్తున్నాడు ఎలా రియాక్టు అవుతుందో అన్నట్లు. రీటా గబగబా లోపలికి నడిచింది. అది ఒక పెద్ద సైజు నాలుగు గోడల గది. ఒక్క నిముషంలోనే అంతా చూసినట్లు గుమ్మం దగ్గరే నిలబడ్డ శామ్

దగ్గరకు వచ్చింది. 'ఇంతేనా' అంది ఆశ్చర్యంగా, సందేహంగా. ఇంత పెద్ద బిల్డింగ్‌లో మన నివాసం ఒక్క గదిలోనా? రీటాకు ఇంకా సందేహంగానే ఉంది.

మరో ఆలోచనకు తావు లేకుండా రీటా చేతిని పట్టుకొని 'రా ఇల్లు చూపిస్తాను' అన్నాడు.

ఈ నాలుగు గోడల గదిని స్టూడియో అంటారు. ఎడంచేతి వైపు మొదటి గోడలో ఫోల్డింగు డోర్సు వోపెన్ చేసి చూపిస్తూ "అది వాకిన్ క్లాజట్ అంటారు. అందులోనే మనం బట్టలు పెట్టుకొనేది. మార్చుకొనేది. ప్లస్ స్టోరేజి." బయటికి వచ్చి తలుపు మూశాడు. అదే గోడలో వాకిన్ క్లాజట్ ని ఆనుకొని 12 అడుగుల వరకూ గోడలో అరలు పెట్టి ఉన్నాయి. అది ఎంటర్‌టైన్‌మెంటు సెంటరు. అరల్లో పుస్తకాలు, పెళ్ళిఫోటో, టి.వి. వగైరా నీట్ గా సర్ది ఉన్నాయి.

ఎంటర్‌టైన్‌మెంటు సెంటర్ చివరనుండి తొంభై డిగ్రీలు మలుపుతో రెండవగోడ మొదలయ్యింది. అది దాదాపు ఇరవై అడుగుల పొడవు ఉంది. దానిని గోడ అనేకంటే అద్దాలగోడ అంటే బాగుంటుంది. అద్దాలగోడ నుండి బయటికి చూసింది రీటా. పైకి చూస్తే ఆకాశంలో నక్షత్రాలు కన్పిస్తున్నాయి. రోడ్డుకి అవతల వైపు సరిగ్గా, ఎదురుగా మరో అపార్టుమెంటు బిల్డింగు వుంది. క్రిందికి చూస్తే పార్కు చేసిన కార్లు కన్పించాయి. అద్దాల గోడ మీద వాల్-టు-వాల్ కర్టెను ఉంది. ఇలా క్లోజ్ చెయ్యాలని అంటూ ఒక మూలనున్న రెండు తాళ్ళలో ఒక దానిని లాగుతూ, కర్టెన్ కొంచెంకొంచెంగా క్లోజు చేశాడు. రెండవ తాడు లాగితే వోపెన్ అవుతుందని అది కూడ చూపించాడు.

అద్దాలగోడనానుకొని ఇంకొక మలుపుతో మూడవ గోడ ప్రారంభం అయింది. కార్నర్‌లో చిన్న టేబుల్ మీద లైట్, క్లాక్ రేడియో ఉన్నాయి. దానిని ఆనుకొని ముగ్గురు కూర్చునేందుకు వీలుగా సోఫావుంది. "ఈ సోఫాను కన్‌వర్టబుల్ అంటారు. కూర్చుంటే సోఫా. పడుకుంటే పడక" అని చెబుతూనే సోఫాకి ముందువున్న హాండిల్ పట్టుకు లాగాడు. ఇద్దరు మనుష్యులు హాయిగా పడుకునేందుకు వీలుగావున్న బెడ్ బయటికి వచ్చింది. సోఫా ఇప్పుడు బెడ్ అయింది. వింతగా చూస్తూంది రీటా.

బెడ్‌ని ఆనుకొని మరో నాలుగు అడుగుల దూరంలోవున్న తలుపు వోపెన్ చేసి చూపించాడు. అది బాత్‌రూమ్. చిన్నది అయినా ఇబ్బంది ఉండదు.

బాత్‌రూమ్‌ని ఆనుకొని నాలుగవ గోడ ప్రారంభం అయింది అది కిచెన్. ఒక కార్నర్‌లో స్టవ్. ప్రక్కనే సింకు ఇంకో కార్నర్‌లో ఫ్రిజ్. మరో కార్నర్‌లో చిన్న రౌండ్ టేబిల్, రెండు కుర్చీలు. సీలింగు వరకు షెల్వ్స్. కిచెన్‌ని ఆనుకొని బయటకు వెళ్ళడానికి తలుపు. "శీతాకాలంలో హీట్, ఎండాకాలంలో ఎ.సి. ఇక్కడి నుండి వస్తాయి." అంటూ గోడల దిగువభాగం అంచులవెంబడి అమర్చిన బేస్‌బోర్డు చూపించాడు. "దీనితో టూర్ ముగిసినట్లే." అన్నాడు.

"భలేగా ఉందే! చిన్న గదిలో ఎంత సౌకర్యం!" అంది చిన్నపిల్లలా.

"చలి దేశాన్ని ఇంత నివాసయోగ్యంగా చేసిన ఇక్కడివారిని మెచ్చుకోవాలి." అన్నాడు శామ్.

సామాన్లు సర్దుకొని భోజనాలకు కూర్చున్నారు. ఇద్దరికీ వడ్డించాడు. కళ్ళు మూసుకొని గ్రేస్ చెప్పుకుందాం అంటూ "పరలోకమందున్న మా తండ్రి, ఏ ఆటంకమూ లేకుండా రీటా ప్రయాణము సుఖప్రదం చేసినందుకు వందనములు. ఎట్టి కష్టము లేకుండా మమ్ము ఇంటికి చేర్చినందుకు ధన్యవాదములు. మేము భుజించు ఆహారమును ఆశీర్వదింపుడి. మా సంసారమును దీవించుడి. అందులకు మా ధన్యవాదములు. దూరముగానున్న మా బంధువులను, స్నేహితులను కృపతో చూడుడి. అందరి మనసులకు శాంతిని, సమాధానమును కలుగజేయుడి" అని ఏసుక్రీస్తు నామమున వేడుకొనుచున్నాము. క్రాస్ చేస్తూ 'ఆమెన్' అన్నాడు శామ్.

మతం, ప్రార్థనలు అంతగా తెలియని రీటా శామ్‌నే చూస్తూవుండిపోయింది.

భోజనాలు ముగించుకొని బెడ్ సర్దుకొంటున్నప్పుడు "మీ ఫ్రెండ్ ఏమిటో అన్నాడు ఇందాక" అంది.

"అదా వేలన్‌టైన్స్ డే గుఱించేనా – తెలుగులో చెప్పాలంటే ఇద్దరు మనుషులు ప్రేమను ఇచ్చిపుచ్చుకునే రోజు" రీటా నమ్మలేనట్లు చూసింది.

"అమెరికాలో మనుష్యులు టైమ్‌తో ఐస్‌మీద స్కేటింగ్ చేసినట్లు పరుగెత్తుతూ ఉంటారు. ఐదు గంటలనుండి రాత్రి 8-9 గంటల వరకూ తీరిక దొరకని బిజీ మనుష్యులు మిలియన్స్ మీద ఉంటారు. సంవత్సరంలో ఒక్కసారి అయినా అందరూ తమ ప్రేమను తమకు ఇష్టమైన వ్యక్తికి తెలియచెప్పాలని ఫిబ్రవరి 14 నాడు వేలెన్‌టైన్స్ డే అని పెట్టుకున్నారు. నువ్వు కరెక్ట్‌గా అదేరోజు రావడంతో ప్రేమను ఇచ్చి పుచ్చుకోవడం జరపాలి. 'యూ ఆర్ మై వేలెన్‌టైన్. ఐ లవ్ యూ.' అంటూ లైట్ తీసేశాడు.

రీటా వచ్చిన సందర్భంగా రెండురోజులు శలవుపెట్టాడు శామ్. వాషింగ్‌టన్, లింకన్ బర్త్‌డే సెలవులు కలిపి ఐదురోజులు ఇంటిదగ్గరే ఉన్నాడు.

శామ్ ఉంటున్న 10, 15 వీధులకు అటూ ఇటూగా సబ్‌వే, బాంక్, గ్రోసరి స్టోరు, ఫార్మసీ, లాండ్రి, పోస్టాఫీసు, చిన్నపార్కు ఉన్నాయి.

ఆదివారం చర్చికి తీసుకుని వెళ్ళాడు.

బాంక్‌కి తీసుకొని వెళ్ళి చెక్కు ఎలా డిపాజిట్ చెయ్యాలో మనీ ఎలా విత్‌డ్రా చెయ్యాలో చూపించాడు. పబ్లిక్ టెలిఫోన్ బూత్ దగ్గర ఆగి ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు తను పనిచేసే ఆఫీసుకు ఎలా ఫోన్ చెయ్యాలో చేసి చూపించాడు. ఏ పని అయినా నాలుగుసార్లు చేస్తే అదే వస్తుందిలే. వర్రీకాకు అని సందేహాలకు ఛాన్సు ఇవ్వలేదు రీటాకు.

హైస్కూలువరకు చదివిన రీటాకు అంతా వింతగా, అయోమయంగా వుంది. సర్లే, తరువాత చూసుకోవచ్చు అనుకుంది.

శామ్యూల్ వారంలో ఆర్రోజులు పనిచేస్తాడు. సాయంత్రం నైట్‌కాలేజీలో కోర్సు చూసుకొని ఇంటికి వచ్చేసరికి రాత్రి 10 గంటలవుతుంది.

"బాగుంది. ఇంట్లో ఫోన్ లేదు. తిరిగేదానికి కారులేదు. ఉండేదానికి పెద్ద యిల్లు లేదు. బాంకులో డబ్బుల్లేవు. మరి, అమెరికా భూతలస్వర్గం అంటారు. మనం ఉండేదాన్ని ఏమంటారు?" అంది రీటా శామ్యూల్ని చూస్తూ.

రీటా నవ్వుతూ అడిగిన ప్రశ్నలో ఎన్నో అర్థాలు ధ్వనించాయి శామ్‌కు. గంభీరంగా "అసలు సంగతి ఏమిటంటే-అమెరికా వచ్చి జీవితం ప్రారంభించినపుడు తెలుస్తుంది ఇది భూతలస్వర్గం కాదని, భూతాలస్వర్గం అని. మొదట ఈ దేశంలో ఉన్న వ్యసనాల భూతాలను జయించే ధైర్యం ప్రదర్శించినపుడు కాస్త వెలుగు కన్పిస్తుంది. చిన్న వెలుగును పెద్దవెలుగుగా చేసుకొనేందుకు మనిషి కృషి, దీక్ష, ఓర్పు అనే ఆయుధాలను ఉపయోగించి, భూతాలస్వర్గంలో ఎంతో దీర్ఘంగా ఉన్న 'తా' దీర్ఘాన్ని అరగదీసినప్పుడు 'భూతాలస్వర్గం-భూతలస్వర్గం' గా మారిపోతుంది ఆ మనిషికి. ఈ అరగదీయడం కొంతమందికి కొన్ని నెలలుపడితే, కొంతమందికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. కొంతమందికి జీవితకాలం సరిపోకపోవచ్చును.

రీటాకు ఇదేదో ఉపన్యాసధోరణిలో అర్థం అయింది. "మరి అమెరికా గొప్పదేశం అంటారుగా. మనం ఇంత బీదగా వుండటం ఏమిటి?" అంది. మనుషులు చెప్పగా విన్నదానికి, వాస్తవంలో చూస్తున్నదానికి లంగరు అందటంలేదు రీటాకు.

శామ్యూల్ నవ్వుతూ "ఇండియా బీదదేశం. కానీ ఇండియాలో ఉన్నవాళ్ళంతా బీదవాళ్ళు కాదు. అమెరికా గొప్పదేశం. నిజమే. అలా అని అమెరికాలో ఉన్నవాళ్ళంతా గొప్పవాళ్ళు కాదు. బీదవాడు ఏదేశంలో ఉన్నా బీదవాడే. మెల్లగా నీకే తెలుస్తుందిలే." అన్నాడు.

శామ్యూల్ నవ్వులో జీవం కన్పించలేదు రీటాకు. మాటల్లో అర్థంకూడా తెలియలేదు. మౌనంగా ఉండిపోయింది-

ఇంకావుంది.

Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

Middlesex Pediatrics
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

(908) 754-6556

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

136-30 Sanford Avenue, Suite B
Flushing, NY 11355

(718) 358-3100

Mala Corals

Corals ◆ Jades ◆ Pearls
(All precious & semi-precious beads & stones)

Vijitha Reddy
Phone: (718) 739-1875
Fax: (718) 206-3922

By Appointment Only in New York, U.S.A.

The Advantages of Professional Money Management

Investment Consulting Services

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's Investment Consulting Services. Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

ViJAY GAVINI
Account Executive, Investments
(800) 347-5018 DEAN WITTER

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

బుద్ధం శరణం గచ్చామి

బుద్ధుడు కరుణా పాశవ
బద్ధుడు! సత్కార్యశీల పావనచరితా
శుద్ధుడు! లోకోద్ధారణ
శ్రద్ధాన్విత మహిమజూపి శాంతినొసర్చెన్.

రౌద్రమ్ములనెడబాపుచు
నిద్రాణమునున్న జగతి నెయ్యము కొరకై
భద్రాకృతి కల్పించెను
నిద్రాణము సేయబూని వేవిధభంగుల్.

కృద్ధత్వమంతరింపగ
విద్ధిత మఖనవుల వ్యాధి విధివంచితులన్
వృద్ధత్వ పీడితుల యెడ
శౌద్ధోదని కరుణజూపి శుద్ధి నొసంగెన్.

నీ మాటలు స్తోత్రమ్ములు
నీ మహిమాన్వితము మంత్రనిష్ఠానిధియై
ఈ మహి తేజము నొందెను
ధీ మాయాదేవి పుత్ర ధిషణాఛ్ఛత్రా!

హింసను గాయము మాన్పుచు
హింసాకృతులెల్లవేళ హేయంబనుచున్
ధ్వంసీయుత భావమ్ముల
ధ్వంసము జేసితివి సిద్ధ తామసమతివై.

ఐక్యత బూన్పగ కరుణా
వాక్యమ్ములు బోధసైసి ప్రాపువహింపన్
శక్యము నీకేయగు నిల
శాక్యమునీ! సకల సుగుణాశాంతరసధునీ!

విశ్వాస బోధనలతో
నశ్వర భావనలు మాన్పి నవ్యత గొలిపే
శాశ్వత్కీర్తిని పొందిన
విశ్వాకృత దివ్యరూప విమలచరిత్రా!

కలడందురు స్మృతులందున
కలడందురు శ్రుతులలోన కలడు యతులలో
కలడందురు ప్రణవంబున
కలడీశుడు నీయెడలను కరుణాసాంద్రా!

కలడిల తలిదండ్రులలో
కలడిల గురుదేవులందు కలడు హితులలో
కలడిల బంధుల, మిత్రుల
కలడీశుడు నీ మహిమల కారుణ్యరూపా!

-శేషం సుప్రసన్నాచార్యులు

Choppadandi, AP

భావయామి

కైలాస గిరివాసం కరుణాలవాలం
భావయామి సదా బాలేందు శేఖరం
గిరిజామనోహరం గంగాధరం
గరళకంఠం గరుడవాహనసఖం
ఫణిభూషణం ఫాలలోచనం
పరమశివం శంకరం భావయామి
త్రియంబకం త్రిపురదానవహంతకం
త్రిగుణాత్మకం త్రైలోక్యపావనం
పినాకపాణిం పింగళేక్షణం
పాపహరం హరం పరమేశ్వరం
నాదలోలం నిత్యం నాగాభరణం
నీలకంఠం నిర్గుణం నందివాహనం
నాట్యవినోదం నటరాజమూర్తిం
నారాయణీప్రియం నమామ్యహం
స్వయంభువం శంభుం సుందరేశ్వరం
సాత్వికం సత్యం సదాశివం
సర్వజ్ఞం సాధుజన సేవితం సనాతనం
స్వయం ప్రకాశం శివం శోకనాశనం
పశుపతిం గిరిపతిం పురుషోత్తమం
ప్రణమామ్యహం ప్రణవనాదస్వరూపం

శ్రీగిరీశం శ్రీకంఠం మల్లికాప్రియం
భ్రమరాంబికా సతీ హృదయేశ్వరం భవం
భక్తజన మందారం మంగళప్రియం
భవబంధ నాశకం భృగుం శుభకరం
కృత్తివాసం మహాకాలం కపాలిం
చిద్విలాసం చంద్రమౌళిం చిన్మయం
దాక్షాయణీపతిం దక్షయజ్ఞ వినాశకం
భద్రం రౌద్రం భయానకం భీమేశ్వరం
అగజార్చితం ఆద్యంత రహితం
అభయప్రదాతం అర్ధనారీశ్వరం
రఘురామ పూజితం రామలింగేశ్వరం
ఈప్సితార్థ ప్రదాయకం ఈశం నమామి
విఘ్నరాజవందితం కార్తికేయ కీర్తితం
వాసుదేవ వినుతం వామదేవం భజామ్యహం
కైవల్యదాయినం కేదారనాథం
కోటిలింగ స్వరూపం కోటీశ్వరం
వారణాసీపతిం విశ్వేశ్వరం వరదం
సర్వలోక రక్షకం సర్వేశ్వరం సుఖదం
జితేంద్రియం జగదీశ్వరం జ్ఞానదం
మృత్యుంజయం మహేశ్వరం మోక్షదం
మనసా స్మరామి దేవదేవం ఉమాధవం

--సుప్రభ

తె.క.స.

పెక్కు తలంపుల కుంకుమలతో
ఎక్కియున్నది తె.క.స. పీఠం
అక్కరమ్ముల కింపు కొల్పే
చక్కనీ చుక్క.

మన పటేల్ సరదారు పోలిక,
పనియె తనువై, పలుకు అరుదై
కనులు గురికే నిర్వచనమా
ఘనుడు కుడిచేయి.

నీరసించనియట్లు భాషకు
నారుపోసే తెలుగుజ్యోతికి
నూరునేబది నెలలు పైగా
కూరిచిన బుధుడు.

వీరు సారస్వత సమూహము
లో ''రజన్ పూవత్తు'' లండీ,
శారదాంబ దయాప్రసార
స్ఫారఫేనధునుల్.

వీరివలె నెందటో నమో
దారులకు బసయైన తె.క.స.
భారతీ నవరత్నమయ శృం
గారమునకు పస.

-వేమూరి వేంకట రామనాధం

Piscataway, NJ

(1998 ఏప్రిల్ 4 ఉగాది ఉత్సవ సభలో చదివిన ముత్యాల సరాలు.)

(ఒక్కొక్కసారి వ్రాతతో కూడిన ప్రతినికంప్యూటర్ అక్షరాలప్రతిగా మార్చవలెనంటే సమయం దొరక్క, స్థలాభావం వల్లప్రచురించటం అలస్యమౌతుంది. పంపినవాటిని తప్పక కొంచెం అటూ, యిటూ ప్రచురిస్తాం. టైపుచేసి ఫార్మాట్‌లో పంపితే, మా పని తక్కువవుతుంది కాబట్టి త్వరగా అచ్చవుతాయి. రచయితలు, తదితరులు సహకరించి క్షమిస్తారని ఆశిస్తున్నాం... కి.ర.)

కథా యజ్ఞం

–దూసి ధర్మారావు, Srikakulam, AP

'తెలుగు కథకి మంచి రోజులొచ్చాయి. కేంద్ర సాహిత్య అకాడమీ వరసగా మూడు సంవత్సరాలు కథా సంకలనాలకి అవార్డు లిచ్చింది. జనవరిలో జరిగిన మూడు రోజుల కథా రచయితల సదస్సుతో 97వ సంవత్సరం ప్రారంభమైంది. ఫిబ్రవరిలో మీ ఊళ్ళో కథా నిలయం ప్రారంభించ బడింది. ఇది కథా సాహిత్య చరిత్రలోనే అపూర్వం. తొలి కథ పుట్టిన 1910 నుండి నిర్వహించిన కథోత్సవంతో 97 ముగిసింది. ఈ మధ్యకాలంలో అనేక సంస్థలు, పత్రికలు పోటీలు నిర్వహించి మంచి కథలు రావడానికి దోహదం చేసాయి.

కథా విమర్శ బాగా వుంటే, ఆరోగ్యవంతమైన విమర్శ జరిగితే మంచి కథలు వస్తాయి. సమకాలీన జీవిత సమస్యల నుండి కథలు పుడతాయి. డెబ్భైవ దశకం నుండి తెలుగు కథ సందేశాత్మకమూ ప్రయోజనాత్మకమూ అయిన మలుపు తీసుకుంది. సమాజం లోంచి పుట్టిన కథ విశ్వజనీనమూ సార్వకాలికమూ అవుతుంది. అయితే మంచి కథలు రావడానికి కథా రచయితల స్థితిగతులు మెరుగు పడాలి. ప్రగతిశీలవాది కాళీపట్నం రామారావు మాష్టారు స్థాపించిన ఈ కథా నిలయం తెలుగు కథకు రిఫరెన్స్ లైబ్రరీ లా మాత్రమే కాకుండా, పీరియాడికల్ గా కథా గోష్ఠులు నిర్వహించి మంచి కథలు రావడానికి దోహదం చేస్తే ఇంకా మంచిది. కథా సంకలనానికి ఈ సంస్థ ద్వారా మార్కెటింగ్ ఫెసిలిటి కూడా కలిగితే మరీ మంచిది. కథానిలయం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొనే అవకాశం కలిగినందుకు చాలా ఆనందంగా ఉంది.' శ్రీకాకుళం కథానిలయం ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన, ప్రఖ్యాత చిత్రకారులు, అనువాదకులు, ఫ్రీవర్స్‌పుంట్ నిర్వాహకులు, కుందుర్తి బాటలో వచన కవిత్వంలో కథా రచనా ప్రయోగం చేపట్టిన సీనియర్ రచయిత శ్రీ శీలా వీర్రాజు తన ప్రసంగం పైవిధంగా కొనసాగించారు.

కథా నిలయం

రాచకొండ విశ్వనాథ శాస్త్రి రచనా సిద్ధాతం అనుసరిస్తూ గ్రామీణ జీవితంలోని అట్టడుగు వర్గాల జీవిత చిత్రణతో కథా రచన చేపట్టి 'యజ్ఞంతో తొమ్మిది' కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం పొందిన కథా రచయిత కాళీపట్నం రామారావు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ అసంఖ్యాకంగా కథలు రాసి, పదవీ విరమణ తర్వాత 'ఆంధ్రభూమి' దినపత్రికలో 'నేటికథ' శీర్షిక ద్వారా అనేకమంది ఈ తరం రచయితలకు ఒనమాలు నేర్పిన కథల మాష్టారు కా.రా.

'రచన' మాసపత్రిక సహకారంతో, అనేకమంది కథాభిమానుల సౌజన్యంతో 'జనపీఠం' పేరుతో సేకరించిన నిధులతో శ్రీకాకుళం లో భవనం నిర్మించి కథానిలయం స్థాపించారు. తెలుగులో కథా రచన చేసినవారూ చేస్తున్నవారూ సుమారు 5 వేలమంది ఉంటారని అంచనా. వారి కథలు లక్షల సంఖ్యలో ఉంటాయి. ఇన్ని కథలనూ సేకరించి భద్రపరచాలనే సంకల్పంతో 97 ఫిబ్రవరిలో కా.రా. మాష్టారు కథానిలయం స్థాపించారు. ఆనాటి సభకు ముఖ్య అతిథిగా వచ్చిన గూటాల కృష్ణమూర్తి మాటాడుతూ '1910 ఫిబ్రవరిలో గురజాడ 'దిద్దుబాటు' తొలి ఆధునిక తెలుగు కథ వెలుగు చూసిందనీ, అందుకే ఫిబ్రవరిలో కథానిలయం స్థాపింప బడిందనీ, తెలుగు కథా ప్రపంచంలో ఇది అపూర్వ ప్రయోగం అనీ అభిప్రాయ పడ్డారు.

సరిగ్గా సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఈ ఫిబ్రవరిలో 'కథానిలయం' ప్రథమ వార్షికోత్సవం జరిగింది.'

రాచకొండ రచనా పురస్కారం

విశాఖ సాహితీ మిత్ర, శ్రీకాకుళ సాహితి, సంస్థల సౌజన్యంతో కథానిలయం తొలివార్షికోత్సవంలో రాచకొండ రచనా పురస్కారం ప్రథమంగా ప్రారంభించ బడింది. ఆరువేల రూపాయల అవార్డు విప్లవ కథా రచయిత భూషణంగారికి ప్రదానం చేయబడింది. ఈయన రావి శాస్త్రిగారి శిష్యుడు. ఆయనలాగానే కష్టజీవికి రెండువైపులా నిలచినవాడు. అడివంటుకుంది, కొండగాలి, సాలెగూడు, ఏది సత్యం–ఏదసత్యం, కొత్త పంతులు, న్యాయం వంటి గ్రంథాలు రచించిన భూషణం సుబ్బారావు పాణిగ్రాహి వంటి కవుల సహచర్యంతో శ్రీకాకుళం ఉద్యమంలో పాల్గొన్నారు. మహాకవి శ్రీశ్రీ చేత 'గిరిజన భారతానికి వ్యాసుడు భూషణం' అనిపించుకునేంత గొప్ప రచయిత భూషణం. ఈయన గిరిజన జీవితాలలో తిరుగు బాటును ప్రబోధించే కథలు రాసి అనేకసార్లు జైలు జీవితం అనుభవించారు.

కథా రచయిత గంటోడ గౌరునాయుడు మాటాడుతూ 'కొండగుండె మా భూషణం, కొండగాలి మా భుషణం, అడవిగుండెలో కలం ముంచి అక్షరాల విత్తులు నాటిన సాహితీ కృషీవలుడు మా భూషణం' అంటూ 'రెండు తేజోవంతమైన పగళ్ళ మధ్య ఆయన ఒక వెన్నెల రాత్రి' అని భూషణం వ్యక్తిత్వాన్ని కవితీకరించారు.

భూషణం కృతజ్ఞతా ప్రసంగం చేస్తూ 'ఆరుసంఖ్య రావి శాస్త్రిగారికి చాలా ఇష్టం ఆరు సారా కథలు, ఆరుసారో కథలు రాసారు. జైలుకు వెళ్ళినప్పుడు కూడా ఆయన నంబరు 6, అనుచరుడిగా నా నంబరు 7. ఆయన పేరుతో ఈ రోజు నాకు అందిన అవార్డు కూడ ఆరు వేలు. రావి శాస్త్రి జీవించిన రోజుల్లో నా కుటుంబానికి ధన సహాయం చేసి నన్ను పోషించారు. చనిపోయిన తర్వాత కూడ అవార్డు రూపంలో నన్ను ఆదుకుంటున్న మాహానుభావుడాయన.' అన్నారు. నువ్వు కొంకోడివి అయితే, నేను రాచకొంకోడిని. మనిద్దరి ఆలోచనలూ ఒకటే అంటూ రావిశాస్త్రి చమత్కరించేవారు అని కళ్ళు చెమరుస్తూండగా భూషణం జ్ఞాపకం చేసుకున్నారు.

'నా కథలలో పాత్రలు గిరి జనులు. వారికి తపాకీ బోయ్‌నెల పోట్లూ, కత్తి గాట్లూ, పిస్తోలు తూటాలు తగిలితే వారి దయవల్ల నాకు ఈ రోజు శాలువాలూ, పూలదండలూ, అవార్డులూ వస్తూన్నా'యని హాస్యధోరణిలో అన్నారు. ఆలిండియా అనౌన్సరు మధు వందన సమర్పణ చేసారు.

నేలమీద నక్షత్రాలు

బొంబాయి ప్రవాసాంధ్ర కథారచయిత 'ఎలక్ట్రాన్' అసలు పేరు పింగళి రమణారావు. ఆయన రాసిన 33 కథల సంపుటి 'నేలమీద నక్షత్రాలు' ఆవిష్కరించబడింది. ప్రఖ్యాత కథా విమర్శకులు కొడూరు శ్రీరామమూర్తి కథలను విశ్లేషించారు. నలుపు–తెలుపు, కుర్చీ, నేను కథలతోపాటు అన్నీ రీడబులుటీ ఉన్న కథలని వివరించారు. తెలుగు వారికి పరిచయం లేని విదేశీ ప్రాంతాలలో తెలుగువారి కథలు ఆసక్తి దాయకంగా ఉన్నాయి.

బొంబాయి కథలు

బొంబాయిలో కార్పరేట్ సెక్టరులో అధికారిగా పనిచేస్తున్న అంబళ్ళ జనార్దనరావు కథా సంకలనం 'బొంబాయి కథలు' పుస్తకాన్ని రామతీర్థ పరిచయం చేసారు. బొంబాయి ఎపార్ట్‌మెంట్స్ జీవితం మీ 'వైశాల్యం' కథ మనోన్వేషణతో కూడినది. మస్కట్ లో కొడుకు సంపాదించి పంపిన ఈజీ మనీ ఒక తెలుగు కుటుంబాన్ని ఎలా సోమరులను చేసిందీ చెప్పే చక్కని కథ నిలువు దోపిడి. అమెరికాలాంటి దేశాలలో తెలుగు వారు తెలుగు నేర్చుకోవడం ఎంత అవసరమో ఎందుకు అవసరమో చక్కగా చెప్పిన కథ 'శ్రీకారం'.

సత్యశోధన

మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా కొవ్వూరు అబ్రహాం గారి వ్యాసాలకు కథానుసరణ సత్యశోధన బి. సాంబశివరావు కలాన ఆవిష్కరించ బడింది. డా. మానేపల్లి పరిచయం చేసారు.

విజ్ఞప్తి

'ఈ కథానిలయం కాళీపట్నం రామారావుది అని అందరూ అంటుంటే నాకు చాలా బాధగా ఉంది. ఇది తెలుగు ప్రజల కథానిలయం. ఇంకా ఎంతో చెయ్యవలసింది వుంది. కథా సంకలనాల సేకరణ వ్యయ ప్రయాసలతో కూడిన పని.

సంపన్నుల వదాన్యులు సహకరిస్తే మరికొన్ని వేల కథా సంకలనాలు సేకరించ వలసి వున్నది. కొత్తగా సంకలనాలు ప్రచురిస్తున్న రచయితలు తొలి కాపీ కథానిలయానికి పంపడం అలవాటుగా పెట్టుకుంటే ఇది చరిత్రలో శాశ్వతమైన రిఫరెన్స్ లైబ్రరీగా తయారవుతుంది' అంటూ అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

రా.వి.శాస్త్రి పేరుతో పురస్కారం పదివేలకు పెంచడానికి శాశ్వత నిధి సేకరణకోసం వదాన్యుల సహకారం అవసరం అని విజ్ఞప్తి చేయబడింది.

కలెక్టరు శ్రద్ధ

సుదీర్ఘమైన కథా రచయితల సదస్సులా సాగిన సభలో ప్రారంభోపన్యాసం చెయ్యడానికి వచ్చిన జిల్లా కలెక్టరు మనోహర ప్రసాద్ కార్యక్రమం అయేంతవరకు ఉండి కథాలయం కృషికి అభినందించారు. కథలు చెప్పడంలో పెద్దలకూ వినడంలో పిల్లలకూ ఆసక్తి తగ్గిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. విదేశాలలో చదవాలనే కుతూహలం అందరికీ పెంచడానికి రీడింగ్ క్లబ్స్ ఉంటాయనీ, కథానిలయం కూడా అలాంటి ప్రయత్నం చేస్తే మంచిదనీ సూచించారు. మధ్యంతర ఎన్నికల నిర్వహణలో కూడా ఇంతసేపు కలెక్టరు కథారచయితల సదస్సులో కూచుని ఆనందించడం విశేషం.

ఈ సభలను కథా రచయిత క.వ.న. శర్మ 'రచన' సాహిత్య మాసపత్రిక సంపాదకులు సాయి శ్రీకాకుళ సాహితి కార్యదర్శి డా।। బి.వి.ఎ.నాయుడు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

ఆంధ్రదేశం అనేక ప్రాంతాలనించి కవులూ రచయితలూ హాజరైన ఈ వార్షికోత్సవానికి శ్రీ ద్వా.నా. శాస్త్రి, చలసాని ప్రసాద్, చాగంటి తులసి, వెల్చేటి సుబ్రహ్మణ్యం వంటి ప్రముఖులతో బరోడా ప్రవాసాంధ్ర రచయిత పోలేపు బుచ్చిరాజు వంటివారు రావడం అందరికీ ఆనందం కలిగించింది. హైదరాబాదు నుండి తొలిసారిగా ఉత్తరాంధ్రకు వచ్చిన సాహితీ మిత్రుడు కాళేశ్వరం శంకరం విజయనగరంలో గురజాడవారి ఇంటినీ, శ్రీకాకుళం లో కథానిలయాన్నీ చూడాలని ప్రత్యేకంగా వచ్చాను అని పత్రికలవారికి చెప్పినప్పుడు కథానిలయం ఎంత ప్రాచుర్యమయిందో అందరికీ తెలిసింది.

ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన శ్రీకాకుళం అపూర్వమైన కథానిలయానికి కూడా ప్రాకారం కట్టి అందరి దృష్టినీ ఆకర్షించింది. కా.రా. మాష్టారు కథాయాగ్నికుడు.

ముక్తాయింపు

ముఖ్య అతిథి శీలా వీర్రాజు కా.రా. మాష్టారి కొడుకుల సహకారాన్ని అభినందిస్తూ ఒక విషయం చెప్పారు. స్వర్గీయ మునిమాణిక్యం నరసింహారావు గొప్ప హాస్య రచయిత. ఆయన రచనలు ఎక్కడా లభించడం లేదు. ఓ సంస్థవారు ప్రచురణకు అనుమతి కోరుతూ మునిమాణిక్యం కుమారులు మురయాను కలుసుకున్నారు. 'మా నాన్న పుస్తకాల్లో ఏముంది? అవే వేస్తారు? నా పుస్తకాలు చాలా ఉన్నాయి. అవి ఇస్తాను వేసుకోండి' అని ఆయన అన్నారట. శీలావి ఈ కథ చెప్పినప్పుడు సభ ఫెళ్ళున నవ్వింది.....

వేమూరి చంద్రావతీ రామనాధం చారిటబుల్ ట్రస్ట్
ద్వితీయ సార్వత సదస్సు - ఒక నివేదిక

వేమూరి చంద్రావతీ రామనాధం చారిటబుల్ ట్రస్టు ద్వితీయ సారస్వత సదస్సును ఫిబవరి 7,8 తేదీలలో పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో నిర్వహించుట జరిగినది. తెలుగు కవిత్వము అను విషయముపై పద్య, గేయ, జానపద, వచన కవిత్వములపై నలుగురు ప్రజ్ఞాశీలురు బృహత్తరపత్రములను రచించి, అందలి విశేషాంశములను గురించి ప్రసావిస్తూ ప్రసంగించిరి. ఆ పత్రములపై అదే విషయములో నిష్ణాతులైనవారు విమర్శనాత్మక ప్రసంగము చేసిరి. చార్చికునకు ఉపన్యాసపత్రము ముందుగనే సమర్పించడమైనది. చార్చికుని ప్రసంగానంతరము సభికులు చర్చ జరిపిరి.

రెండురోజులు చర్చానంతరము ప్రధానముగా తేలిన విషమేమనగా, భారతీయభాషలన్నింటిలోను, ముఖ్యముగా సంస్కృతాంధ్రభాషలలో, పదముల కూర్పు, అలంకార ప్రయోగములు, సమాసములు, భాష కవితాసౌందర్యము నినుమడింపజేయగల్గినను వాటికతీతమైనది కవితాత్మ అని పలువురభిప్రాయపడిరి. కవితావస్తువు, ఛందస్సుకన్న కవి హృదయము ప్రధానమని కూడా భావించిరి. కొన్ని కవిత్వరీతులు, ముఖ్యముగా గేయ, వచన కవిత్వములు ప్రజలకు చేరువగా నుండుటచేత బహుళ ప్రజాదరణకు నోచుకున్నవి.

చర్చలలో పాల్గొన్నవారు పద్యకవిత్వములోని అంతర్గతసౌందర్యమును గురించి ప్రస్తావించిరి. వచనకవిత్వములో కూడ ఒకవిధమైన ఛందస్సు కలదని నిరూపించుటకు కొందరు ప్రయత్నించిరి. అయితే వచనకవిత్వములో ప్రధానమైనది కవితాత్మ, కవిహృదయమనే పలువురు పదేపదే నొక్కిచెప్పిరి.

గేయకవిత్వమును, పద్య, వచన కవిత్వములకు నడుమ ఉండి లయబద్ధమైన దానిగా నిర్వచించిరి. గేయ కవిత్వము నిర్మాణ ప్రక్రియలో కవికి ఎక్కువ స్వేచ్ఛ కలదు. ఈ లక్షణము బలహీనపడినపుడు గేయం వచనమవుతుంది. జానపదకవిత్వమందు వ్యావహారికభాష నుపయోగించుటవల్ల కవికి విశేషమైన స్వేచ్ఛ ఉన్నది. సామాజిక, రాజకీయ విషయములను కవితావస్తువుగా గ్రహించి వ్రాసిన కవిత్వం ప్రజలనెక్కువగా ఆకట్టుకొనుచున్నవి. వచన కవిత్వములో కూడా పలురీతులున్నవని చర్చలలో ప్రస్ఫుటముగా తెలియవచ్చినది.


చర్చలలో తేలిన మరోవిషయం: కొన్ని గేయకవితలు సీసపద్య ఛందస్సులో యిమిడియుండినవి సాదోహరణముగా విశదపరచిరి. ఈ సందర్భములో మనకున్న గేయకవితలను నిశితముగా పరిశీలించి, సంప్రదాయముగా వాడుకలోనున్న ఛందోరీతులు గాక, నూతన ఛందోరీతులకు అవి యెంతవరకు అనువుగా నుండునో శోధించవలసిన ఆవశ్యకతను కొందరు సూచించిరి.

ఈ రెండురోజులు సదస్సునకు పొట్టిశ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయపు ఉపాధ్యక్షురాలు ఆచార్య శ్రీ మతి నాయని కృష్ణకుమారిగారు అధ్యక్షత వహించిరి. ట్రస్టు అధ్యక్షులు ఆచార్య వేమూరి వేంకట రామనాధముగారు సహాధ్యక్షులుగా వ్యవహరించిరి.

పద్యకవిత్వముపై ఆచార్య నండూరి రామకృష్ణమాచార్యగారు గేయకవిత్వముపై కళాప్రపూర్ణ బాలాంత్రపు రజనీకాంతరావుగారు, జానపదకవిత్వముపై ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డిగారు, వచనకవిత్వముపై ఆచార్య రేకూరి రామారావుగారు పత్రములు సమర్పించి ఉపన్యాసములు చేసిరి. ఆచార్య రామనాధంగారు, ఆచార్య శ్రీ మతి వసుంధరగారు, ఆచార్య శ్రీ రామరాజుగారు, నగ్నమునిగారు ప్రధాన చార్చికులుగా వ్యవహరించిరి. సాహిత్యాభిమానులనేకులు చర్చలలో పాల్గొని సదస్సు విజయవంతమగుటకు తోడ్పడిరి.

ఈ సదస్సు ముఖ్యోద్దేశ్ తెలుగు సారస్వతం లోని వివిధాంశాలను కూలంకషంగా, పరిశోధనాత్మకంగా చర్చించటం. సాధారణంగా జరుగుతున్న సభలకన్న ఇది ఎంతో విశిష్టంగా నిర్వహించబడుతున్నదని ఆచార్య రవ్వా శ్రీహరిగారు సభాముఖంగా ఎన్నోమార్లు అభినందన వాక్యం పలికారు.1999లో సదస్సు శీర్షిక *తెలుగు రచనలో ఇటీవలి పరిణామములు*, అది హైదరాబాదులో ఫిబవరి నెలలో జరుగుతుంది.

నివేదికులు:*ఖరిడేహాల్ వేంకటరావు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్*



NU DESIGNS

"where creativity blooms"

Parsippany, NJ

(973) 884-0885



Professional Decorating Service for Weddings, Parties & Special Events

■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches
■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces
■ Hall decorations ■ Wedding garlands
■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations

❑ ***Banquet Hall Facilities, Catering*** *with Unbeatable Wedding Mandap & Reception Package* ❑


❖❖❖❖❖❖❖❖❖❖❖

*****Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries*****

"Unique Parties, Plus..." Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

Experienced Designer & Decorator to guide you In making your special event, really Special!
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.

03980499



- 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

విందు

--పి.వి. రమణి, **Falls Church, VA**

ఆరోజే బామ్మ వూరు నుండి వచ్చింది. అందరం భోజనాలు చేసి టి.వి. చూస్తున్నాం. ఇంతలో కాలింగ్ బెల్ చప్పుడు వినిపించింది. ఇప్పుడెవరు వచ్చారా అనుకుంటూ లేచి తలుపు తీశాను. నా చిన్ననాటి స్నేహితురాలు విమల, పట్టుచీరెలో చేతిలో శుభలేఖతో ప్రత్యక్షమయింది. వెనకాలే దాని భర్తకూడా వచ్చి కూర్చున్నారు. 'ఏమిటి విశేషం!' అన్నాను నవ్వుతూ. 'మేము ఇల్లు కట్టుకున్నామే, రేపు రాత్రి గృహప్రవేశం, ఎల్లుండి సత్యన్నారాయణ వ్రతం. మీరు తప్పకుండా వచ్చి మా ఆతిథ్యం స్వీకరించి మమ్మల్ని ఆశీర్వదించాలి' అంది నవ్వుతూ. ఇంతలో దాని దృష్టి బామ్మపై పడింది. 'ఓ బామ్మగారా ఎప్పుడొచ్చారు చెప్పనే లేదేమి ఇంత సేపటినుంచి' అంటూ బామ్మ దగ్గరికి వెళ్ళింది.

'ఇవ్వాళే వచ్చానే విమలా ఇంకా నేను పలుకరిద్దాం అనుకుంటున్నాను. నువ్వే నా దగ్గరికి వచ్చావు, అప్పుడే ఈ రెండేళ్ళలో ఎంత మారిపోయావు! మా వూర్లో వున్నప్పుడు ఇంత సన్నంగా వుండేదానివి' వంటూ బామ్మ కుశల ప్రశ్నలు కురిపించింది. అన్నింటికీ సమాధానం చెపుతూ బామ్మని మరీ మరీ రమ్మని చెప్పి వెళ్ళడానికి లేచింది విమల. 'నేనెందుకమ్మా, మీ ఫ్రెండు వస్తుందిలే' అంది బామ్మ. 'అలా కాదు మీరు కూడా వచ్చి మమ్మల్ని ఆశీర్వదించాలి' అంటూ బలవంతం చేసి శెలవు తీసుకుని వెళ్ళిపోయారు.

విమల ఇచ్చిన అడ్రస్ ప్రకారం ఆటోమీద బయలుదేరి వెతుక్కుంటూ వెళ్ళే సరికి సత్యన్నారాయణ వ్రతం అయిపోయింది. బామ్మ మాత్రం వ్రతం చూడలేక పోయినందుకు చాలా బాధపడింది. అక్కడ విమలా వాళ్ళమ్మగారూ బామ్మా కబుర్లు చెప్పుకుంటూ ఇల్లంతా చూస్తున్నారు. నేను కూడా వాళ్ళ వెనకాలే వెళ్ళాను. వంట ఇంట్లోకి వచ్చిన బామ్మ అక్కడ వంట చేస్తున్న సూచనలు ఏమి కనిపించక పోవడంతో, వుండబట్టలేక అడిగేసింది, 'వంట లెక్కడ చేస్తూన్నారూ?' అంటూ.

ఇంతలో అటు వచ్చిన విమల 'కేటరింగు వాళ్ళు అక్కడే వండి తీసుకొస్తారు బామ్మగారూ' అంది.

'అదేమిటీ ఇంత ఇల్లు వాకిలి పెట్టుకుని ఎక్కడో వండి తీసుకురావడమేమిటే' అంది.

'ఇల్లు పాడవుతుందని మావారు ఈ ఏర్పాటు చేశారు. పాలరాయి వేయించాము కదా వంట, భోజనాలు బయటే ఏర్పాటు చేయించాము' అంది.

'ఏమిటీ భోజనాలు కూడా బయటే పెడతారా? ఇంట్లో అయితేనే ఇంటికి మంచిది. గృహప్రవేశం అయితే అన్నశాంతి ఇంట్లో చెయ్యాలి గాని ఎక్కడో బయట పెట్టడం ఏమిటీ?' అంటూ ఇంకా ఏదో అనబోతూంటే నేను కలుగజేసుకుని 'సరేలే బామ్మా ఇప్పుడందరూ అలాగే చేస్తున్నారు' అంటూ మాట మార్చాను. పాపం విమల బామ్మను విడిపించుకుని పక్క గదిలోకి వెళ్ళిపోయింది.

ఇంతలో ఒక వాన్ ఇంటిముందు ఆగింది. అందులో ఎక్కడో వండిన పదార్థాలు తీసుకొచ్చి దింపుతున్నారు. అన్నీ టేబుల్ మీద సర్దుతున్నారు. ఆ టేబుల్ మీదే చిన్న చిన్న స్టాలు పెట్టి వండిన పదార్థాలు వేడి చేస్తున్నారు. ఇవన్నీ బామ్మ వింతగా చూస్తోంది. ఇంతలో కేటరింగ్ వారే వచ్చి 'వంటలు రెడి అయ్యాయి భోజనానికి రావచ్చు' అంటూ పిలిచారు. ఒక్కొక్కరే వెళ్ళి ప్లేట్లు తీసుకుని వారే వడ్డించుకుని అక్కడే నిలబడి భోజనం చేస్తున్నారు. ఒక పక్క ప్లేటు జారిపోతుందేమో అని భయం, ఇంకో పక్క ఐదువేల రూపాయల పట్టుచీర మీద పడుతుందేమో అని భయంతో భోజనం చేస్తున్నవారికి గొంతుక్కి అడ్డు పడితే తాగడానికి మంచినీళ్ళు దగ్గర్లో లేవు. అలాగే మళ్ళీ వెళ్ళి కావలసినవి వడ్డించుకుని వెడుతున్నారు.

ఇదంతా చూస్తున్న బామ్మ 'ఇదేం సోద్యమే తల్లీ ఓ పడ్డనా లేదు పాడూ లేదు, ముష్టాళ్ళలా ఆ పళ్ళాలు పట్టుకుని వెళ్ళడం, ఆ ఎంగిలి చేత్తోటే వడ్డించుకోవడం బావుందమ్మా చాలా బావుంది. నేను మాత్రం ఛస్తే ఆ ఎంగిలి కూడు తినను' అంటూ వేరే గదిలోకి పోయి కూర్చుంది.

ఇంతలో విమల వచ్చి 'రండి బామ్మగారూ మీరు భోంచేద్దురుగాని' అంది. వెంటనే బామ్మ 'నేనలా నుంచుని తినలేనమ్మా ఏమీ అనుకోకు' అంది.

'మీకు వేరే గదిలో పెడతాను మీరు కూర్చుని తినవచ్చు' అంది. 'పద్దులే విమలా మీ ఫ్రెండు తింటుంది. అందరు ఎంగిలి చేత్తో వడ్డించుకున్నది నాకొద్దు. నాకు కొంచె ప్రసాదం ఇవ్వు చాలు' అంది బామ్మ కోపం కనిపించకుండా జాగ్రత్త పడుతూ.

పాపం విమల కొన్ని పళ్ళూ, ప్రసాదం తీసుకొచ్చి బామ్మకి ఇచ్చి నన్ను తీసికెళ్ళింది భోజనం పెట్టడానికి.

భోజనం చేస్తున్నప్పుడు నాకు కూడా బామ్మ చెప్పింది నిజమే ననిపించింది. అన్నీ ఒక్కసారే వడ్డించుకుంటే అన్నీ కలిసిపోయి ఏ రుచీ తెలియదు. ఒక్కొక్కటే వేసుకోవాలంటే పదిసార్లు తిరగాలి. ఈ బఫే సిస్టమ్ ఎందుకు పెట్టారో గాని చక్కగా టేబుల్స్ వేసి పెడితే ఎంత బావుండేది ఇలా ఆలోచిస్తూ భోజనం అయిందనిపించి చెయ్యి కడుక్కున్నాను.

విమలతో చెప్పి బయలు దేరాము. దారిలో బామ్మ వాళ్ళకాలంలో భోజనాలు ఎలా పెట్టేవారో, ఎలా కొసరి కొసరి వడ్డించేవారో, ఏ శుభకార్యాలు వచ్చినా ఎంత శ్రమ పడేవారో చెపుతూ, 'ఈ రోజుల్లో ఏముంది పొద్దున్న పెళ్ళయితే సాయంత్రానికి షామియానా వుండదు. వాళ్ళని చూసి వీళ్ళూ, వీళ్ళను చూసి వాళ్ళూ రెండు, మూడు రకాలు వంటలు ఎక్కువ చేయించి గొప్పలు చాటుకుంటున్నారు తప్ప, వచ్చిన అతిథులు ఎంత సంతృప్తిగా భోంచేశారు అనేది చూడ్డం లేదు.' అంటూ ఇంకా ఏదో అంటూండగా ఇల్లు వచ్చేసింది.

ఇంట్లోకి వస్తూనే బామ్మ కాళ్ళూ చేతులూ కడుక్కుని వంట ఇంట్లోకి వెళ్ళి పొద్దున్నే పిల్లలకోసం వండిన అన్నం, బంగాళాదుంపల వేపుడు కంచంలో పెట్టుకుని తీసుకు వచ్చి, 'నువ్వుకూడా రావే అమ్మాయ్ రెండు ముద్దలు తిందువుగాని' అంటూ పిల్చింది.

'నాకొద్దు నేను అక్కడ తిన్నాను కదా నువ్వు తిను' అన్నాను.

'ఆ! ఏం తిండి, నీకు ముద్ద నోట్లో పెట్టుకోగానే మంచి నీళ్ళు కావాలి అవి లేవు. నాకు తెలీదా , చూస్తూనే వున్నాను నువ్వెలా తిన్నావో, రా రా' అంది బలవంతం చేస్తూ.

నిజం చెప్పాలంటే నాకూ కడుపు నిండలేదు. ఇంక బామ్మ దగ్గిర బెట్టు చెయ్యడం ఎందుకులే అని బామ్మ పక్కన కూర్చున్నాను.

నిజం చెప్పాలంటే ఆ విందు భోజనం కంటే బామ్మ ప్రేమతో పెట్టిన రెండు ముద్దలూ ఎంతో రుచిగా వున్నాయి. ఎంతయినా ఆరోజులకూ ఈ రోజులకూ ఎంత తేడా అనుకుంటూ మంచం మీద వాలాను..... ✤

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

(732) ~~(908)~~ 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

The Telugu Fine Arts Society,Inc.
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

MEMBERSHIP APPLICATION FORM

From_____(Month/Year) To_____(Month/Year) (New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) _____ Last Name _____ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) _____ Last Name _____ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) _____ Maiden Last Name _____ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH _____ _____

_____ _____

_____ _____

ADDRESS: _____
Number Street Apartment No.

_____
City State/Zipcode

PHONE: _____ Home (Member) _____ Office (Member)

_____ E-Mail _____ Office Phone (Spouse)

OCCUPATION: _____ Member _____ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:_____DATE: _____

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Rao P. Potharlanka, 30 Conduit Street, Succusaunna, NJ 07876.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:_____

Name:_____

New Adress: Street:_____

City, State, Zip:_____

Phone & E -Mail:_____

Old Address: Street:_____

City, State, Zip:_____

Mail to: **TFAS, C/O Murali Kolli, 23 Sagamore Av. Suffern, NY 10901. Your cooperation is well appreciated.**

ప్రస్తుతం వస్తున్న

సినిమాల్లో స్త్రీ పాత్రలు

— కొమర్రాజు రామలక్ష్మి హన్మకొండ

వినోదంతోపాటు విలువైన సందేశాన్నందించడానికి అవకాశమున్న ఒకానొక దృశ్య శ్రవణ సాధనం సినిమా. ఒక కథాంశాన్ని ఎన్నుకొని వివిధ పాత్రల చేత తగిన విధంగా నటింప చేసి ప్రేక్షకుల హృదయాలను స్పందింప చేయడం అనేది ఒక్క సినిమా వల్లనే సాధ్యమవుతుంది. జీవితం సినిమా కాదు. కానీ సినిమాల ప్రభావం జీవితంపై వుంటుంది.

స్త్రీ పాత్రలు లేని సినిమాలే లేవు. కథాంశాన్ని బట్టి స్త్రీ పాత్రలకు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ నాటి నుంచి నేటి వరకు సినిమాలన్నీ వురుషాధిక్యతను బలపరచేవిగా వుండడాన్ని గమనించవచ్చు. త్యాగం, సహనం, అబలత్వం, సెంటిమెంటు జోడించి మహిళా లోకం మెచ్చిన చిత్రమంటూ వ్యాపార దృక్పథంతో ప్రచారం చేసి సొమ్ము చేసుకోవడం నేడు పరిపాటి అయింది. ఒక హీరో ఇరువురు హీరోయిన్లు (ఒక్కొక్కసారి ముగ్గురు), ఇద్దరు హీరోలు ఒక హీరోయిన్, హాస్యం పేరుతో జుగుప్సాకరమైన వినోదం, డాన్సుల పేరుతో అంగాంగ ప్రదర్శనలు, అర్ధనగ్న దృశ్యాలు, స్పీడ్‌తో పోటీపడుతూ అర్థరహితమైన, అసహ్యకరమైన పదజాలంతో కూడిన పాటలు, ప్రేమ కథాంశాలతో కూడుకున్న నేటి సినిమాలలో స్త్రీ పాత్రలు చెప్పుకోదగిన స్థాయిలో లేదనే చెప్పవచ్చు. స్త్రీని సెక్స్ సింబల్‌గా చూపించడమే నేటి సినిమాల ధ్యేయం. భర్త ఎలాంటి వాడయినా భరించాలనీ, కష్టాలు కన్నీళ్ళకోర్చి కుటుంబ క్షేమం కోసం వుణ్యవ్రతాలను ఆచరిస్తూ క్లయిమాక్స్‌లో క్షమాపణ చెప్పించుకొనే స్త్రీ పాత్రలే అధికం. వరకట్నం, అత్యాచారాలు, మూఢాచారాలు వంటి సమస్యలకిచ్చిన ప్రాధాన్యత వాటి పరిష్కారమార్గాలకు ఇవ్వడం లేదు.

అయితే ఈ మధ్య వస్తున్న సినిమాలలో తల్లి, అత్త పాత్రలలో కొంత అనుకూలమైన మార్పును గమనించవచ్చు. ఉదా: 'ఆమె' సినిమాలో అత్త పాత్ర. కోడలిపై అత్యాచారం చేయబోయిన భర్తను చంపడం అనేది అనూహ్యమైనవి. సహనానికి కూడా హద్దు వుంటుంది అని ఇలాంటి పాత్రల ద్వారా నిరూపించడం అభినందనీయం.

అన్యాయం, అణచివేత వున్న చోట ప్రతిఘటన తప్పదని నిరూపించే కొన్ని పాత్రలను కూడా ప్రస్తుతం వస్తున్న సినిమాలలో చూడవచ్చు. ఉదా: 'ఒసేయ్ రాములమ్మ' సినిమాలో రాములమ్మ పాత్ర. దీనిలో ఒక అమాయక దళిత యువతి దొరతనాన్ని, దోపిడీ తత్వాన్ని ప్రశ్నించి, ప్రతిఘటించే తీరు ప్రశంసనీయం. అదే విధంగా 'ఆహ్వానం' సినిమాలో రాజేశ్వరి పాత్ర. వివాహానికి, విడాకులకు సంబంధించి నిర్ణయం తీసుకొనే విభిన్నమైన పాత్ర ఇది. తన తప్పు లేకుండా విడాకులెందుకివ్వాలి అని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే పాత్ర ఇది. డబ్బుపై ఆశతో మరొక వివాహం చేసుకోవాలనుకునే మగవారికి ఈ చిత్రమొక సవాల్. అయితే ఇలా ఆలోచింప చేసే చిత్రాల సంఖ్య చాలా తక్కువ.

మరొక విషయం. ఒకవైపు కథానాయిక పాత్రద్వారా స్త్రీల ఔన్నత్యాన్ని తెలియచేస్తూనే మరొక వైపు ఇతర స్త్రీ పాత్రల ద్వారా, అశ్లీల సంభోధనల ద్వారా మహిళాలోకాన్ని కించపరచడం నిజంగా శోచనీయం. ఉదా: వేశ్యపాత్రలు, చుట్టూ ఆడవాళ్ళు మధ్యలో మగవాడు, పనులు జరగడం కోసం ఆడవారిని ఉపయోగించడం మొదలైనవి. అంతేకాదు ఆడది అనే సంబోధన కూడా స్త్రీని అవమాన పరచేదే.

మానవ వనరులలో 50% వుండి అన్ని రంగాలలో వురుషులను అధిగమిస్తూ తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటున్న నేటి రోజుల్లో ఆత్మస్థయిర్యం, ప్రశ్నించే తత్వం, నిర్ణయీకరణ స్వభావాలు కలిగిన స్త్రీ పాత్రలతో కూడిన సమస్యాత్మకమైన, ఆచరణాత్మకమైన, పరిష్కార మార్గాలను సముచితంగా సూచించే, ఆలోచనా స్థాయిని పెంచే అంశాలన్నింటినీ దృష్టిలో వుంచుకొని స్త్రీ పాత్రలను నిర్ణయించడం ద్వారా సినిమా పరిశ్రమ మహిళా లోకానికి మేలుచేస్తుందని ఆశిద్దాం.

ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో స్త్రీ పాత్రల స్థాయి రోజురోజుకీ దిగజారుతోందని చెప్పక తప్పదు. ఎందుకంటే క్రమేణా స్త్రీ పాత్రలకు ప్రాముఖ్యతనిచ్చే తపనలో స్త్రీ సహజమైన ప్రేమానురాగాలు, కరుణ రసం, లాలిత్యాలకు తిలోదకాలిచ్చి స్త్రీలను కాళికలుగా తిర్చిదిద్దుతున్నారు. అంచువలన ఆ పాత్రలకు వుండవలసిన ప్రాముఖ్యత, వైభవం తగ్గుతున్నాయి.

సుమారు పాతిక, ముప్పై సంవత్సరాల క్రితం వరకూ సినిమాల్లో తల్లి పాత్ర వేసిన నటీమణులను చూడగానే గౌరవభావం కలిగి 'అమ్మ' అంటే ఇలా వుండాలి అనిపించేది. కాని నేటి సినిమాలలో తల్లి హీరో చిన్నప్పటి నుంచి అష్టకష్టాలు పడి, హీరోని బాగా చదివించి, అతడు యుక్త వయస్కుడయ్యాక అతడిని 'ఫ్లాష్‌బ్యాక్' చెప్పి ఆ వరహంతకుడిని (విలన్‌ని) చిత్రవధ చేసి నేను నీతండ్రికిచ్చిన మాట నిలబెట్టమని హీరోకి ఓ తుపాకీనో, కరవాలాన్నో 'అందిస్తుంది. అట్లాగే హీరో హీరోయిన్లకే మాత్రం తీసిపోకుండా లామా ఓ నాలుగు ద్వందార్థ సంభాషణలు చేబుతుంది. కొడుకుతో కూడా వరాచికాలాడుతుంది.

ఇక హీరోయిన్ల విషయానికొస్తే, ఆలయాన వెలసిన ఆదేవుని రీతి అనే పాటలోలా వుండాల్సిన హీరోయిన్లు షోకేస్‌లో బొమ్మల్లా అర్ధనగ్నంగానూ, ఒక్కోసారి ముప్పాతిక భాగం శరీరాన్ని కనబరుస్తూ సాగర సంగమం సినిమాలో కమల్‌హాసన్ అన్నట్టు కామక్రీడలూ, పోలీసు కవాతులూ ప్రదర్శిస్తూ కథా పోషణ చేస్తున్నామనుకుంటున్నారు. మనుమటి సినిమాలలో హీరోయిన్ పాత్ర ఫ్యామిలీ డ్రామాతో ముడిపడివుంటే, నేటి హీరోయిన్ అన్యాయాన్ని, అధర్మాన్ని ఎదిరించడానికి కంకణం కట్టుకుని, విలన్‌తో తలపడి, పోలీసులకు అప్పగించడం లేదా కొండొకచో అతడిని హతమార్చడం చేస్తుంది. సున్నిత మనస్కులై సుకుమారులన స్త్రీలను ఇంత అమానుషమైన పాత్రలలో మలచనవసరం లేదు. నాడు 'చలిచలిగా గిలివేస్తుంటే' అనిపాడుతూ కథానాయిక తెరపై కథానాయకుడికీ, సినిమా హాల్లో ప్రేక్షకులకూ గిలిగింతలు పెట్టి రసానుభూతిని కల్గిస్తే, నేటి కథానాయిక, 'ఓయబ్బ, నీదెబ్బ' అంటూ పాడుతూ స్టేప్స్ వేస్తుంటే, ఆమె వేసుకున్న జాకెట్టెందు స్కర్టు ఎన్నడు, ఎందుకు లెన్తుందో, అందువలన ప్రేక్షకులకు ఏ ఆనందం కలుగుతుందో సినీ బ్రహ్మలే చెప్పాలి. ఇకకొన్ని డ్యూయెట్లలో, అయితే హీరో హీరోయిన్లు పాటపాడుతూ నటిస్తుంటే, ఏవో జంతువుల బురదలో పొర్లాడుతున్నట్టు, వరస్వరం కొట్లాడుకుంటున్నట్టుందే! దేగాని వారి మధ్య ప్రేమానురాగాలు ఏ కోశానా కనిపించవు.

తరువాత స్థానం పట్ట సినిమాల్లో అత్తగారి పాత్ర. ఏ మహానుభావుడి బుర్రలో వుట్టిన వురుగో కాని ఈ రోజు 'అత్త' అంటే బూతుమాట్టై, అత్తగారి పాత్ర ఓ బూతుపాత్రయి కూర్చుంది. తల్లి తరువాత తల్లివంటి అత్త అనబడే పాత్రలో వికారపు చేష్టలు చేయించి బూతు డైలాగులు పలికించే స్థితికి ఆంధ్రదేశం ఎదిగిపోయింది.

మన దృష్టి వానివరనలుండవనే అంగ్లేయులు కూడా మదరిన్లా (చట్టప్రకారం తల్లి) అంటారే! మరి గొప్ప సంస్కృతికి చెందిన మనకు ఈ (అ)నాగరికత ఎట్లా అబ్బిందబ్బా! ఈ అత్త పాత్రలు వేసే నటీమణులు 'మేమీ నాటి హీరోయిన్లకు ఏమీ తీసిపోం' అన్నట్టుగా లోనెక్‌లతో, అతి పలుచని వలువలతో, పీకానంత వరకు శరీర సౌష్టవాన్ని ప్రదర్శిస్తూ తమ 'గత వైభవాన్ని' గుర్తు చేసుకుంటూ కొడుకులాంటి అల్లుడితో డ్యూయెట్లు పాడటం ఓ ఫ్యాషనై పోయింది.

ఒకనాటి సినిమాలలో 'వ్యాంప్' అని ఒక పాత్ర (నాటి ఎల్.విజయలక్ష్మి నుంచి మొన్నటి సిల్క్‌స్మిత వరకూ) వుండేది. ఆ స్త్రీ పాత్రకు కూడ సినిమా కథలో హీరోయిన్ల వుణ్యమా అని విడిగా ఓ 'వ్యాంప్' అవసరం లేకుండా ఆమే నటన కూడా వాళ్ళే చేస్తున్నారు. ఇంకా కొందరు దర్శక నిర్మాతలైతే కథతో ఏమాత్రం సంబంధం లేని జోకర్ లాంటి పాత్రలను సృష్టించి ఆయా పాత్రల ద్వారా ద్వందార్థ సంభాషణలు, అంగాంగ ప్రదర్శనలు చేయించి ప్రేక్షకులను వినోద పరుస్తున్నారు.

అప్పటిలో 'అన్నయ్య కలలే పండెనా' అని పాడిన చెల్లి పాత్రలో ఎంతో ఔచిత్యం కనిపించేది. అయితే నేటి సినిమాల్లో నటన, సంభాషణ, పాటలు చూసి హీరోకి చెల్లి ఎవరో, చెలి ఎవరో చెప్పడం కష్టం అంటే అతిశయోక్తి కాదు. ఇది వరకు కథానాయిక పాత్రల ద్వారా కుటుంబ ఐక్యత, దేశ సమగ్రతకు భాష్యం చెప్పించేవారు సినీ రచయితలు. మరి నేడు కథానాయిక పాత్రల ద్వారా 'కలిసి వుంటే లేదు సుఖం' అనిపిస్తున్నారు. ఒక కుటుంబంలో ఐక్యత లేకపోతే, ఇక రాష్ట్రంలో, దేశంలో సమైక్యత ఎట్లా వీలవుతుంది? ప్రస్తుత పరిస్థితులలో స్త్రీ పాత్రల ద్వారా దర్శక నిర్మాతలు చెప్పదలచుకునేది ఏమిటి?

పి. శ్రుతి భిలాయి

F98021026: Alliance invited for Telugu Brahmin girl, MA, age 32, 5'3", fair, beautiful with a pleasant nature from people settled in USA or India. Please send photo, biodata and horoscope if available to the address given below.

F98041034: Kamma parents are inviting suitable match for their USA raised, medican graduate daughter, 26 yrs old, 5'6", tall and fair complexion. Please call (732) 297-1960 or reply to the address below.

F90601042: Telugu Brahmin parents invite correspondence for their 25 year old US raised daughter currently in her third year medical school (US).She is fair, pretty, intelligent, funny and a vegetarian. Correspondence invited from attractive US raised professionals between 25-29 years with good sense of humor and a modern outlook on life. Non-smokers only. Please send photo with biodata to the address given below.

F98071051: Inquiries invited from educated grooms for America-raised pretty working bride, age 31, about 5' tall with enginering masters. Parents brahmins. Please call evenings (508 881-3968)

M98020836: Sister invites correspondence for a good looking brother - 29 yrs, 5'8", M.S. Comp(U.S.), Kapu, H-1, owns a consulting firm- from engineer/MCA/ or any professional brides, below 28 yrs. Pl. call (732) 605- 0377.

M98040844: Parents seek alliance for a US raised MD/MBA handsome son, 25, 5'11" fromUS raised South Indian professional girls only. Please respond with a photo and biodata to the address given below.

M9804853: Correspondence is invited for a South Indian Vysyadental surgeon working in Madras. 23 yrs, 5'7" from girls with H1 Visa/US citizens/Green card holders getting citizenship shortly. Please contact: (732) 264-7422.

M9805863: Marriage proposals solicited from educated girls for Aryavysya, fair, 32/5'9", permanent resident, working for a computer software company. Please send biodate and returnable photo to 2218 Ayreshire Dr. Lansdale, PA 19446.

M98060872: Sister invites correspondence for her cousin brother age 22, MSc in Maths, currently in Hyderabad acquiring computer-training skills. Bride shold be from Telugu Brahmin family, vegetarian, non-smoker, non-alcoholic, college degree or pursuing one, sect no bar, must be a US permanent resident or citizen. Pl call 973-778-1231.

M98070881: Alliance invited for a telugu brahmin, electronics engg. graduate girl with H1, working as a programmer, 28 yrs. 5' 1/2" , from parents of prospective groom in similar field, preferably telugu brahmins. Pl. send the details to the address given below.

M98070891: Inquiries invited from educated brides for America-raised MBA, well settled groom, age 31, 5'3" tall. Parents brahmins. Pl. call evenings: (508) 881-3968.

Address for correspondence when the advertisers request to send to an address: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month.

Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: Serial number; Next digit: Number of times it appeared.

పిచ్చాసుపత్రిని దర్శిస్తున్న మంత్రి గారు ఓ గది ముందు ఆగారు. ఈ పేషెంట్‌ని చూసి నీ పేరేమిటోయ్! అన్నారు.

అందుకా పేషెంట్ గుర్రుగా చూసి మర్యాదగా మాట్లాడు. నేను అల్లూరి సీతా రామరాజుని జాగ్రత్త అన్నాడు.

అందుకు మంత్రిగారు నవ్వుతూ అలాగే అయితే మీరు అల్లూరి సీతారామరాజు అని ఎవరు చెప్పారు? అన్నాడు సరదాగా.

ఎవరో చెబితే నేనెందుకు నమ్ముతాను. నాకు స్వయంగా మహాత్మగాంధీ ఏ చెప్పారు! అన్నాడు పేషెంట్.

అంతలో ప్రక్క గదిలో నుంచి ఓ పేషెంట్ అరిచాడు. నేను వాడికి అలా అని చెప్పలేదు.

ఆ వూరి చివరనున్న బూత్ బంగళాలో దెయ్యాలు, భూతాలు తిరుగుతూ వుంటాయని ప్రజల నమ్మకం. తీరా చూస్తే ఓ రోజున ఆ ఇంటి వరండాలో ఒక వ్యక్తి కుర్చీ వేసుక్కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు.

ఆ దారిలోనే పోతున్న ఓ వ్యక్తి అక్కడ కూర్చున్న వ్యక్తి దగ్గరకు వెళ్ళి సార్ ఈ ఇంట్లో భూతాలు, దయ్యాలువున్నాయని పుకారు మరి. అవి మిమ్మల్ని ఎప్పుడూ ఏడిపించలేదా? అంటూ సందేహాన్ని వెలిబుచ్చాడు.

వెంటనే ఆ వ్యక్తి నేను చావక ముందు నుంచి ఈ ఇంట్లో వుంటున్నాను. చనిపోయి ఏడాదయినా నాకు ఏ సమస్యా రాలేదు అన్నాడు.

ద్విగుణీకృత సంస్కృతాంధ్ర


అష్టావధానం - నాట్యావధానం

సహస్రఫణి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ గారిచే

On Saturday , August 29, 1998

at Matawan Regional High School, Matawan, NJ

contact: TFAS for details





Sekhar Vemparala MBA, CFP

American Express Finanical Advisors Inc.

Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

Financial advice for changing times.

Sekhar Vemparala MBA, CFP

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

(800) 437-8526

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

0198/1298



Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

Phone: (973) 423-4444
Fax: (973) 423-4459

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
Satyam Srikonda CTC
Shanthi Srikonda CTC

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency
Representative

Member
ASTA
American Society of Travel Agents